సూర్య
www.suryaa.com
18వ వసంతంలోకి ...
visit us @ http://epaper.suryaa.com
నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
సంపుటి 18 | సంచిక 251
బుధవారం | 2 జూలై 2025 | హైదరాబాద్ | పేజీలు 8+8 | వెల: రూ. 6.50
Published from Hyderabad, Visakhapatnam, Rajahmundry, Vijayawada, Guntur, Nellore, Tirupati, Kadapa, Kurnool, Anantapuram, Warangal, Karimnagar, Nalgonda, Chennai, Bangalore, Mumbai, New Delhi

విద్యార్థులకు దిశా నిర్దేశం..నిరుద్యోగులకు మార్గనిర్దేశకం...

☞ APPSC,TSPSC పోటీపరీక్షల గైడెన్స్
☞ నిపుణులైన అధ్యాపకులతో నాణ్యమైన మెటీరియల్
☞ కరెంట్ అఫైర్స్
☞ నమూనా ప్రశ్నాపత్రాలు
☞ విద్యా ఉద్యోగ సమాచారం
'సూర్య' ఆన్‌లైన్‌ఎడిషన్ www.suryaepaper.com చూడండి.

అనుగ్రహం
శ్రీ విశ్వావసు నామ సంవత్సరం - ఉత్తరాయణం - గ్రీష్మ ఋతువు - ఆషాడమాసం - శుక్ల పక్షం - శుద్ధ సప్తమి ఉ. 11.58 - ఉత్తర ఉ. 11.07 వరకు
వర్జ్యం రా.8.28 నుంచి 10.15 వరకు రాహుకాలం మ.12.00 నుంచి 1.30 వరకు దుర్ముహూర్తం ఉ.11.54 నుంచి మ 12.47 వరకు

## క్రీడా రంగం
# మరింత బలోపేతం



2

- నేషనల్ స్పోర్ట్స్ పాలసీకి గ్రీన్‌సిగ్నల్
- రెండు వాయిదాలలో ఈపీఎఫ్ చెల్లింపులు
- పాధి లింక్డ్ ప్రోత్సాహక పథకానికి ఆమోదం
- పరిశోధన- అభివృద్ధి- ఆవిష్కరణ పథకానికి లక్ష కోట్ల కేటాయింపు

కేంద్ర కేబినెట్ భేటీ పలు కీలక నిర్ణయాలు

పధాని నరేంద్ర మోదీ అధ్యక్షతన జరిగిన కేంద్ర కేబినెట్ భేటీ పలు కీలక నిర్ణయాలు తీసుకుంది. జాతీయ క్రీడా విధానానికి కేంద్ర మంత్రి వర్గం పచ్చజెండా ఊపింది. దేశంలోని క్రీడా రంగాన్ని బలోపేతం చేయడంపై దృష్టి సారించిన కేంద్రం.. కొత్త క్రీడా విధానానికి ఆమోదం తెలిపింది. ఉపాధి లింక్డ్ ప్రోత్సాహక పథకానికి కేబినెట్ ఆమోదం తెలిపింది.

## పింఛన్ల పంపిణీతో
# గ్రామాల్లో పండగ సందడి



2

- గత ప్రభుత్వంలో దివ్యాంగుల పేరుతో పింఛన్లు దోచేశారు
- అమ్మఒడిలోనూ మోసం చేశారు
- మన ప్రభుత్వంలో ఎందరు పిల్లలున్నా తల్లికి వందనం ఇస్తున్నాం
- మెగా డీఎస్సీకి అడ్డంకులు సృష్టించారు
- ఎవరైనా డ్రగ్స్, గంజాయి అమ్మితే తాట తీస్తా..గంజాయి బ్యాచ్‌ను పరామర్శించే వారిని ఏమనాలి?
- ప్రజల కోసం రాజకీయ నేరస్తులపై పోరాటం చేయాల్సి వస్తోంది
- ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు

ప్రతినెలా ఒకటో తేదీనే పింఛన్లు పంపిణీ చేయడంతో పల్లెలన్నీ కళకళలాడుతున్నాయని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. గత ప్రభుత్వంలో దివ్యాంగుల పేరుతో పింఛన్లు దోచేశారని అన్నారు. అమ్మఒడి పేరుతో మోసం చేస్తే... ప్రజా ప్రభుత్వం వచ్చాక ఇంట్లో ఎందరు పిల్లలున్నా తల్లికి వందనం అందిస్తోందని చెప్పారు.

## వైద్యుల సేవలు
# అమూల్యమైనవి



2

**ఉప ముఖ్యమంత్రి పవన్**

ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : వైద్యుల సేవలు అమూల్యమైనవని ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పేర్కొన్నారు. తమ ముందుకు ఆరోగ్యపరమైన సమస్యలతో వచ్చేవారికి మెరుగైన వైద్యం అందించి, స్వస్థత కలిగించేందుకు ప్రతి వైద్యుడు ఎంతో తపిస్తారన్నారు..

## మృతుల కుటుంబాలకు
# రూ. కోటి పరిహారం

- పాశమైలారం బాధితులకు సర్కార్ తక్షణ సాయం
- గాయపడిన వారికి రూ.50వేల చొప్పున సాయం
- ఇది నష్టపరిహారం కాదన్న ముఖ్యమంత్రి
- వైద్యం ఖర్చును భరించేందుకు ప్రభుత్వం సిద్ధం
- ఘటన దురదృష్టకరం... ఇలా జరగడం ఇదే మొదటిసారి
- ప్రమాదానికి కారకులపై చర్యలు
- కెమికల్ ఫ్యాక్టరీని పరిశీలించిన సీఎం రేవంత్ రెడ్డి



2

పటాన్‌చెరు పాశమైలారం పారిశ్రామిక వాడలో ప్రమాదస్థలిని సీఎం రేవంత్ రెడ్డి పరిశీలించారు. అక్కడ కొనసాగుతున్న సహాయక చర్యలను పర్యవేక్షించారు. ప్రమాద ఘటనపై అధికారులతో

## వైద్యులపై దాడులు
# జులుం సరికాదు

- ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణంలో డాక్టర్ల పాత్ర అద్వితీయం
- ప్రజారోగ్య పరిరక్షణకు కృషి చేసే వైద్యులు ప్రజల మన్ననలు పొందుతారు
- చిత్తశుద్ధితో, సేవాభావంతో పనిచేసే డాక్టర్లకు అభినందనలు
- బాధ్యతారాహిత్యంగా నడుచుకునేవారిని ఉపేక్షించం
- ఉత్తమ సేవలందించిన వైద్యులకు సత్కారం
- వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్

రాష్ట్ర ఆర్థిక ప్రగతికి, ప్రజల ఆరోగ్యానికి నడుమ అవినాభావ సంబంధం ఉందని, ప్రజల ఆరోగ్య పరిరక్షణకు శ్రమించే వైద్యులను సమాజంలోని అన్ని వర్గాల వారు గౌరవించాలని వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ కోరారు.




2

సూర్య వెబ్‌సైట్

సూర్య ఈ - పేపర్

# బిజెపిని అధికారంలోకి తెస్తాం

- పాత కొత్త వారిని కలుపుకొని ముందుకు వెళతాం
- మా దృష్టిలో బిజెపికి ప్రత్యామ్నాయ కాంగ్రెస్సే
- స్థానిక సంస్థల ఎన్నికలకు కార్యచరణ రూపొందిస్తాం
- బిజెపిపై వ్యతిరేకంగా ట్రోల్ చేస్తే న్యాయపరంగా చర్యలు తీసుకుంటాం
- బిజెపి రాష్ట్ర నూతన అధ్యక్షుడు ఎన్. రామచందర్ రావు



3

# బాధ్యతలు స్వీకరించిన మాధవ్



3

**ధృవీకరణ పత్రంను అందజేసిన ఎంపీ పాకా -పార్టీ బాధ్యతలను అప్పగించిన పురంధేశ్వరి**

ఏపీ బీజేపీ అధ్యక్షుడిగా మాజీ ఎమ్మెల్సీ పీవీఎన్ మాధవ్ ఎన్నికయ్యారు. మాధవ్‌ను ఏపీ బీజేపీ నూతన అధ్యక్షుడిగా ఎన్నికల అబ్జర్వర్, కర్నాటక ఎంపీ పీసీ మోహన్ ప్రకటించారు. ఏపీ బీజేపీ అధ్యక్షునిగా మాధవ్‌కు ధృవీకరణ పత్రంను ఎంపీ పాకా సత్యనారాయణ, పీసీ మోహన్ అందజేశారు. బీజేపీ జెండాను మాధవ్‌కు ఇచ్చి పార్టీ బాధ్యతలను దగ్గుబాటి పురంధేశ్వరి అప్పగించారు.

## అంతా ఇంతే!




ఒంటరిగానా? బిఆర్ఎస్ పొత్తు తోనా? సార్

## బనకచర్లపై
# మా వాదన కరెక్టే

**కేంద్రం ఏకీభవించిందన్న డిప్యూటీ సిఎం ఉత్తమ్**



2

తెలంగాణ బ్యూరో ప్రతినిధి: ఏపీ ప్రభుత్వం నిర్మించ తలపెట్టిన పోలవరం - బనకచర్ల లింక్ ప్రాజెక్ట్‌పై ప్రతిపక్షాలు బాధ్యతారాహిత్యంగా మాట్లాడుతున్నాయని తెలంగాణ నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి విమర్శించారు.

## ప్రతి దరఖాస్తుపై
# సమగ్ర పరిశీలన



3

- అర్హమైన అన్నింటికి సానుకూల పరిష్కారం
- భూభారతి పోర్టల్ లో దరఖాస్తుల నమోదు ప్రక్రియ పూర్తి
- రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి

# బీజేపీ బీసీలను అవమానించింది

**బీసీ ఇంటలెక్చువల్స్ ఫోరం చైర్మన్ రిటైర్డ్ ఐఏఎస్ అధికారి టి. చిరంజీవులు**

3

## బీవీ పట్టాభిరామ్ కన్నుమూత



3

సూర్య
హైదరాబాద్
బుధవారం
2 జూలై 2025


# పింఛను ఇవ్వడం....నాకెంతో సంతృప్తి

## రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు

**ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి**

శ్రీకాకుళం జిల్లా టెక్కలి నియోజకవర్గం సంతబోమ్మాళి మండలం ఉమిలాడ గ్రామంలో రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజారు అచ్చెన్నాయుడు మంగళవారం ఉదయాన్నే పింఛన్లు పంపిణీ కార్యక్రమంలో ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. లబ్ధిదారుల ఇళ్లకు మంత్రి స్వయంగా వెళ్లి పింఛన్లు పంపిణీ చేశారు. లబ్ధిదారులతో మాట్లాడి వారి కష్టసుఖాలను తెలుసుకున్నారు. ప్రభుత్వం అందిస్తోన్న సంక్షేమ ఫథకాలు సంతృప్తినిస్తున్నాయని, ప్రతినెల ఉదయాన్నే ఇంటికి తెచ్చి ఇవ్వడం పట్ల లబ్ధిదారులు సంతోషం వ్యక్తం చేశారు. పేదల పింఛన్ల పంపిణీకి ఏడాదికి రూ.33 వేల కోట్లు కూటమి ప్రభుత్వం అందచేస్తుంది. నియోజకవర్గంలో పేదల సేవలో పేరిట నిర్వహిస్తున్న ఎన్టీఆర్ భరోసా సామాజిక పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొనటం చాలా ఆనందంగా ఉందని మంత్రి అచ్చెన్నాయుడు తెలిపారు. పేదల పింఛన్ల పంపిణీకి ఏడాదికి రూ.33, వేల కోట్లు కూటమి ప్రభుత్వం ఖర్చు చేస్తుందన్నారు. ప్రతి నెలా 63 లక్షల మందికి 28 రకాల పింఛన్లు ఇస్తున్నామని అన్నారు. పొరుగు రాష్ట్రాలలో ఇంత మెంత్తంలో పింఛన్లు ఇవ్వడం లేదని, మన రాష్ట్రంలో పింఛన్ల పంపిణీ దేశంలోనే అతి పెద్ద సంక్షేమ కార్యక్రమంగా నిలుస్తోందని చెప్పారు. పేదలకు భరోసా ఇచ్చే కార్యక్రమంలో స్వయంగా పాల్గొని పింఛను ఇవ్వడం నాకు ఎంతో సంతృప్తిని ఇస్తోందని, అందుకే ప్రతి నెలా పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొంటున్నానని తెలిపారు. ప్రజల స్థితిగతులు, సాధకబాధలు తెలుసుకోవడంతో పాటు, నా చేతులతో పింఛను ఇవ్వడం....నాకెంతో సంతృప్తినిస్తోందని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ పీఏసీఎస్ అధ్యక్షుడు కింజరాపు హరివర ప్రసాద్ ,ఆర్డీవో కృష్ణమూర్తి, అధికారులు, తెలుగు దేశం ముఖ్య నాయకులు, పాల్గొన్నారు.





# క్రీడా రంగం మరింత బలోపేతం

**నేషనల్ స్పోర్ట్స్ పాలసీకి గ్రీన్‌సిగ్నల్ - రెండు వాయిదాలలో ఈపీఎఫ్ చెల్లింపులు - ఉపాధి లింక్డ్ ప్రోత్సాహక పథకానికి ఆమోదం పరిశోధన- అభివృద్ధి- ఆవిష్కరణ పథకానికి లక్ష కోట్ల కేటాయింపు - కేంద్ర కేబినెట్ భేటీ పలు కీలక నిర్ణయాలు**

ఢిల్లీ: ప్రధాని నరేంద్ర మోదీ అధ్యక్షతన జరిగిన కేంద్ర కేబినెట్ భేటీ పలు కీలక నిర్ణయాలు తీసుకుంది. జాతీయ క్రీడా విధానానికి కేంద్ర మంత్రి వర్గం పచ్చజెండా ఊపింది. దేశంలోని క్రీడా రంగాన్ని బలోపేతం చేయడంపై దృష్టి సారించిన కేంద్రం.. కొత్త క్రీడా విధానానికి ఆమోదం తెలిపింది. ఉపాధి లింక్డ్ ప్రోత్సాహక పథకానికి కేబినెట్ ఆమోదం తెలిపింది.

పరిశోధనాభివృద్ధి, ఆవిష్కరణల రంగంలో ప్రైవేటు రంగాన్ని ప్రోత్సహించడమే లక్ష్యంగా పరిశోధన- అభివృద్ధి- ఆవిష్కరణ పథకానికి ఆమోదం తెలిపింది. ఈ స్కీమ్‌కు రూ.లక్ష కోట్లు కేటాయింపునకు పచ్చజెండా ఊపింది. ఆర్‌డీఐలో ప్రైవేటు రంగ పెట్టుబడులను ప్రోత్సహించేందుకు తక్కువ వడ్డీ రేటు లేదా వడ్డీరహిత దీర్ఘకాలిక ఫైనాన్సింగ్ లేదా రీఫైనాన్సింగ్ అందించడమే ఈ పథకం లక్ష్యమని కేంద్రం పేర్కొంది.

ఉత్పాదక రంగంలో ఉద్యోగకల్పన ప్రోత్సహించేందుకు కొత్త పథకం తీసుకొచ్చింది. ఈ పథకం ద్వారా రాబోయే రెండేళ్లలో 3.5 కోట్ల ఉద్యోగాల సృష్టికి ప్రోత్సాహకం ఇవ్వనుంది. ఈ పథకం కోసం కేంద్ర ప్రభుత్వం రూ. 99,446 కోట్ల రూపాయలు ఖర్చు చేయనుంది. ఆగస్టు 1, 2025 నుంచి జూలై 31, 2027 వరకు సృష్టించే కొత్త ఉద్యోగాలకు ఈ పథకం వర్తిస్తుంది. కొత్తగా ఉద్యోగం కల్పిస్తే 15 వేల రూపాయల ప్రోత్సాహం ఇవ్వనుంది.

ఈపీఎఫ్ రెండు వాయిదాలలో కేంద్ర ప్రభుత్వం చెల్లించనుంది. లక్ష రూపాయల లోపు జీతం వచ్చే ఉద్యోగులకు వర్తించనుంది. కొత్తగా ఉద్యోగం ఇచ్చిన కంపెనీలకు ప్రతినెల 3 వేల రూపాయల చొప్పున రెండు సంవత్సరాల పాటు ప్రభుత్వం చెల్లించనుంది.

పరిశోధనాభివృద్ధి, ఆవిష్కరణ పథకానికి కేంద్ర కేబినెట్ ఆమోద ముద్ర వేసింది. ఈ పథకం కోసం లక్ష కోట్ల రూపాయలు కేంద్రం ఖర్చు చేయనుంది. ఆర్అండ్‌డి రంగంలో ప్రైవేట్ రంగం పెట్టుబడులను ప్రోత్సహించడానికి తక్కువ లేదంటే.. 0 వడ్డీరేట్లతో దీర్ఘకాలిక ఫైనాన్సన ప్రభుత్వం ఇవ్వనుంది. తమిళనాడు పారమాకుడి-రామంతపురం సెక్షన్ మధ్య నాలుగు లైన్ల జాతీయ రహదారి నిర్మాణానికి కేబినెట్ ఆమోదం తెలిపింది. 1,853 కోట్ల రూపాయలు కేంద్రం ఖర్చు చేయనుంది.

# వైద్యుల సేవలు అమూల్యమైనవి

## ఉప ముఖ్యమంత్రి పవన్

ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి



వైద్యుల సేవలు అమూల్యమైనవని ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాన్ పేర్కొన్నారు. తమ ముందుకు ఆరోగ్యపరమైన సమస్యలతో వచ్చేవారికి మెరుగైన వైద్యం అందించి, స్వస్థత కలిగించేందుకు ప్రతి వైద్యుడు ఎంతో తపిస్తారన్నారు.. క్లిష్టమైన అనారోగ్య సమస్యలతో ఉన్న రోగులకు సైతం పునర్జన్మ ఇచ్చేందుకు ఆసుపత్రి బల్లపై చిన్నపాటి యుద్ధమే చేస్తారని అభివర్ణించారు. వైద్యులు అందిస్తున్న సేవలు అమూల్యమైనవని జాతీయ వైద్యుల దినోత్సవం సందర్భంగా పేర్కొంటే వైద్యులకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. ప్రజలకు వైద్యులంటే ఎనలేని గౌరవమర్యాదలుంటాయన్నారు. మన సంస్కృతి... వైద్యుడిని మరో భగవంతుడిగా చూడటం నేర్పించిందని చెప్పారు.. వైద్యులు వృత్తిపరంగా పట్టణాలు, నగరాలు, ఇతర ప్రధాన ప్రాంతాల్లో ఉన్నా- సామాజిక సేవా దృక్పథంతో మూరుమూల గ్రామాలు, గిరిజన ప్రాంతాలనూ సందర్శిస్తూ వైద్య సేవలు అందించాలని కోరారు.

# పింఛన్ల పంపిణీతో గ్రామాల్లో పండగ సందడి

**గత ప్రభుత్వంలో దివ్యాంగుల పేరుతో పింఛన్లు దోచేశారు - అమ్మఒడిలోనూ మోసం చేశారు..మన ప్రభుత్వంలో ఎందరు పిల్లలున్నా తల్లికి వందనం ఇస్తున్నాం - మెగా డీఎస్సీకీ అడ్డంకులు సృష్టించారు - ఎవరైనా డ్రగ్స్, గంజాయి అమ్మితే తాట తీస్తా..గంజాయి బ్యాచ్‌ను పరామర్శించే వారిని ఏమనాలి? - ప్రజల కోసం రాజకీయ నేరస్తులపై పోరాటం చేయాల్సి వస్తోంది -**

**-ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు**

**ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి**

ప్రతినెలా ఒకటో తేదీనే పింఛన్లు పంపిణీ చేయడంతో పల్లెలన్నీ కళకళలాడుతున్నాయని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. గత ప్రభుత్వంలో దివ్యాంగుల పేరుతో పింఛన్లు దోచేశారని అన్నారు. అమ్మఒడి పేరుతో మోసం చేస్తే... ప్రజా ప్రభుత్వం వచ్చాక ఇంట్లో ఎందరు పిల్లలున్నా తల్లికి వందనం అందిస్తోందని చెప్పారు. కొవ్వూరు నియోజకవర్గం మలకపల్లిలో పేదల సేవలో కార్యక్రమంలో ముఖ్యమంత్రి పాల్గొన్నారు. సానమాండ్ర పోశిబాబు ఇంటికి వెళ్లి చర్మకార పింఛను అందజేశారు. అనంతరం పోశిబాబు కుటుంబసభ్యులతో మాట్లాడి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. మరో లబ్ధిదారు గెడ్డం కృష్ణదుర్గ నివాసానికి వెళ్లి వితంతు పెన్షన్ అందజేశారు. అనంతరం ప్రజావేదిక సభలో ప్రజలను ఉద్దేశించి సీఎం చంద్రబాబు ప్రసంగించారు.

**మన ప్రభుత్వమే అధిక పింఛన్లు ఇస్తోంది :**'గత ప్రభుత్వంలో ఉద్యోగులకు జీతాలు కూడా సరిగా వచ్చేవికావు. రిటైర్డ్ ఉద్యోగులకు పింఛన్లు వచ్చేవి కావు. కానీ మన ప్రభుత్వం వచ్చాక ఒకటవ తేదీనే ఇస్తున్నాం. రూ.200 పింఛన్‌ను రూ.2 వేలకు పెంచాను. ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు రూ.4,000 వేలు చేశాను. డయాలసిస్ రోగులకు రూ.10 వేలు, మంచానికే పరిమితమ్మైన వారికి రూ.15 వేలు ఇస్తూ మానవత్వాన్ని నిరూపించుకున్నాం. ప్రతి నెలా ఒకటో తేదీన ఉద్యోగులకు జీతాలు ఇచ్చినట్టే పింఛన్లూ అందిస్తున్నాము. గత ప్రభుత్వం పింఛను పెంచుతామని ఏం చేసిందో చూశారుగా. పెద్ద పెద్ద రాష్ట్రాలు పెన్షన్ పంపిణీలో మన దరిదాపుల్లో లేవు. ఏ రాష్ట్రంలోనూ ఇంతపెద్ద మొత్తంలో పింఛన్లు ఇవ్వడం లేదు. పింఛన్ల కోసం నెలకు రూ.2,750 కోట్లు వెచ్చిస్తున్నాము.. తెలంగాణలో కేవలం రూ. 8 వేల కోట్లు, కేరళలో రూ.7,200 కోట్లు పింఛను కోసం ఖర్చు చేస్తున్నారు.' అని సీఎం వివరించారు.

రాజకీయ ముసుగులో ప్రభుత్వ సొమ్ము దుర్వినియోగం కుదరదు

'గత ప్రభుత్వంలో వైకల్యం లేకున్నా పింఛన్లు ఇచ్చారు. ఐదేళ్లలో అరాచకాలు చేశారు. రాజకీయ ముసుగు వేసుకుని ప్రజా ధనాన్ని దుర్వినియోగం చేసే వారి విషయంలో కఠినంగా ఉంటాను. ప్రజా ధనం దుర్వినియోగం కానివ్వను. ప్రజా ప్రభుత్వంలో మోసాలకు తావులేదు. ఏడాదిగా పోటీ పడి పింఛన్లు అందిస్తున్న ప్రభుత్వ యంత్రాంగాన్ని నేను అభినందిస్తున్నాను. పింఛను ఇచ్చేప్పుడు నవ్వుతూ, సేవాభావంతో ఇవ్వాలని సూచించాను. మనం పవిత్రమైన బాధ్యతను నిర్వర్తిస్తున్నాం. మీరు పెన్షన్ తీసుకున్న వెంటనే ఎంత డబ్బు తీసుకున్నారో యాప్ లో ఒక మెసేజ్ వస్తుంది. ఒకప్పుడు భర్త చనిపోతే వితంతువుకు పింఛను ఇచ్చేవారు కాదు. కానీ నేడు భర్త చనిపోతే వెంటనే ఆటోమేటిక్ గా భార్యకు పింఛను ఇచ్చేలా చర్యలు తీసుకున్నాం. మూడు నెలల పింఛను ఒకేసారి తీసుకునేలా ఏర్పాట్లు చేశాం. రాష్ట్రంలో రెండు నెలలు పింఛను తీసుకోని వారు లక్షా 20 వేల 461 మంది ఉన్నారు. వీరికి పింఛను ఇవ్వకపోతే రూ. 98 కోట్ల 19 లక్షలు ప్రభుత్వానికి మిగులుతుంది. కానీ ఆ ఉద్దేశం ప్రభుత్వానికి ఎప్పుడూ లేదు.' అని అన్నారు.

**కనీవిని ఎరుగని రీతిలో పుష్కరాలు**

'వైసీపీ నేతలు మెగా డీఎస్సీకి అడ్డంకులు సృష్టించారు. అయినప్పటికీ నెలలోగా ఉపాధ్యాయుల ఉద్యోగాలు భర్తీ చేస్తాం. ఎవరైనా డగ్స్, గంజాయి అమ్మితే తాట తీస్తా. గంజాయి బ్యాచ్‌ను పరామర్శించే వారిని ఏమనాలి? ప్రజలను కాపాడుకోడానికి నేరస్థులతో రాజకీయం చేయాల్సి వస్తోంది. సమైక్యాంధ్రలో, నవ్యాంధ్రలో ముఖ్యమంత్రిగా నా ఆధ్వర్యంలో గోదావరి పుష్కరాలు నిర్వహించాను. ఈసారి కనీవినీ ఎరుగని రీతిలో గోదావరి పుష్కరాలు నిర్వహిస్తాం. నేను, నా మిత్రుడు పవన్ కల్యాణ్ చెప్పినట్టే మాట నిలబెట్టుకుంటున్నాం. రాష్ట్రాన్ని పునర్నిర్మాణం చేస్తున్నాం. విధ్వంసం నుంచి వికాసం వైపు తీసుకెళ్తున్నాం. ఏడాది పాలన పూర్తి చేసి సుపరిపాలనలో తొలి అడుగు వేశాం. సీఎం పదవి నాకు కొత్త కాదు. సమైక్యాంధ్రలో 9 ఏళ్లు ముఖ్యమంత్రి గా ఉన్నాను. 10 ఏళ్లు ప్రతిపక్ష నేతగా పనిచేశాను. కానీ గత ఐదేళ్లు జరిగిన విధ్వంసం నా జీవితంలో చూడలేదు. వ్యవస్థలు పడకేశాయి. ఆర్థిక వ్యవస్థ విధ్వంసమైంది. ప్రభుత్వ విభాగాలు పనిచేయలేదు. వాటన్నింటినీ అధ్యయనం చేయడానికి నాకే ఏడాది పట్టింది. 204 అన్నా క్యాంటీన్ల ద్వారా పేదలకు నాణ్యమైన భోజనం అందిస్తున్నాం. దీపం పథకం ద్వారా మూడు గ్యాస్ సిలిండర్లు ఉచితంగా ఇస్తున్నాం. ఒక్క తల్లికి వందనం పథకం ద్వారా రూ. 10 వేల కోట్లు తల్లుల అకౌంట్ లో వేశాం. 1, 11వ తరగతి విద్యార్థులకు అడ్మిషన్లు అవగానే వారికీ వేస్తాం.' అని ముఖ్యమంత్రి అన్నారు.

**రైతులకు అండగా నిలబడ్డాం :** 'రైతులకు ఇబ్బందులు లేకుండా సకాలంలో సాగునీరు ఇస్తున్నాం. విత్తనాలు, ఎరువులు సరఫరా చేస్తున్నాం. గత ప్రభుత్వంలా కాకుండా రైతులకు దగ్గరలో ఉన్న రైసు మిల్లులో ధాన్యం అమ్ముకునే వెసులుబాటు కల్పించాం. ఇన్ పుట్ సబ్సిడీ కూడా రైతుల అకౌంట్‌లో వేశాం. ఈ నెలలో కేంద్రం అన్నదాత సుఖీభవ కింద డబ్బు వేసిన వెంటనే రాష్ట్ర ప్రభుత్వం కూడా జమ చేసేస్తుంది. ఆగస్టు 15 నుంచి ఆడబిడ్డలకు ఉచిత బస్సు సౌకర్యం కల్పిస్తాం. యోగాంధ్ర ద్వారా రెండు గిన్నిస్ రికార్డులు, 21 వరల్డ్ బుక్ రికార్డులు సాధించాం. యోగాంధ్ర నిర్వహణను ప్రధాని ప్రశంసించారు. ఆడబిడ్డపై చేయి వేస్తే వారికి అదే చివరి రోజు. రాష్ట్రమంతటా సీసీ టీవీ కెమెరాలు పెడతాం. ఎవర్నీ వదిలిపెట్టను. రౌడీయిజాన్ని సహించం. నేను అభివృద్ధి చేస్తుంటే రాక్షసుల మాదిరి భగ్నం చేయాలని చూస్తున్నారు.




**త్వరలోనే నిరుద్యోగ భృతికి శ్రీకారం :** 'రాష్ట్రాభివృద్ధికి కేంద్రం ఎంతో సహకరిస్తోంది. అమరావతికి కేంద్రం రూ.15 వేల కోట్లు సాయం చేసింది. విశాఖ స్టీల్ ప్లాంట్‌కు రూ.11,400 కోట్లు కేటాయించింది. 9.5 లక్షల కోట్ల మేర పెట్టుబడులకు ఒప్పందం చేసుకున్నాం. వీటి ద్వారా 8 లక్షల 50 వేల మందికి ఉద్యోగాలు వస్తాయి. ఇప్పటికే రూ. 5 లక్షల కోట్ల పనులు ప్రారంభమయ్యాయి. వాటి ద్వారా 4 లక్షల 50 వేల మందికి ఉద్యోగాలు వస్తాయి. పదేళ్లలో ఎంత పెట్టుబడులు వచ్చాయో ఒక్క ఏడాదిలో అంతకంటే ఎక్కువ పెట్టుబడులు తెచ్చాం. వీలైనంత త్వరలో నిరుధ్యోగ భృతికి శ్రీకారం చుడతాం. పోలవరాన్ని గత ప్రభుత్వం ఏ విధంగా భ్రష్టు పట్టించిందో మీరే చూశారు. డయాఫ్రం వాల్ మేము పూర్తిచేస్తే కాఫర్ డ్యామ్ పూర్తి చేయలేదు. ఆ భగవంతుడు పోలవరం పూర్తిచేసే బాధ్యత నాకే ఇచ్చారు. 2027కి పోలవరం పూర్తిచేసి జాతికి అంకితం చేసే బాధ్యత తీసుకుంటాం. దేశంలో ఎక్కడా రాని విధంగా 50 లక్షల క్యూసెక్కుల వరద వచ్చే ప్రాజెక్టు పోలవరం. అది ప్రమాదంలో పడకూడదు. డిసెంబర్ కు డయాఫ్రం వాల్ పూర్తిచేస్తాం. గత ఐదేళ్లలో 4 శాతం పనులు పూర్తిచేస్తే నేను ఒక్క ఏడాదిలో 6 శాతం పూర్తిచేశాం' అని వివరించారు.

# బనకచర్లపై మా వాదన కరెక్టే

## కేంద్రం ఏకీభవించిందన్న డిప్యూటీ సిఎం ఉత్తమ్



తెలంగాణ బ్యూరో ప్రతినిధి: ఏపీ ప్రభుత్వం నిర్మించ తలపెట్టిన పోలవరం - బనకచర్ల లింక్ ప్రాజెక్ట్‌పై ప్రతిపక్షాలు బాధ్యతారాహిత్యంగా మాట్లాడుతున్నాయని తెలంగాణ నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి విమర్శించారు. మంగళవారం ప్రజా భవన్‌లో బనకచర్లపై మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు. ఈ పవర్ పాయింట్ ప్రజెంటేషన్‌కు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, పలువురు మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, వివిధ కార్పొరేషన్ల చైర్మన్లతోపాటు ఉన్నతాధికారులు హాజరయ్యారు. అనంతరం మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ.. కృష్ణా నదిలో ఏపీకి ఎక్కువ నీళ్లు ఇచ్చేందుకు గత ప్రభుత్వం ఒప్పుకొని తెలంగాణ రాష్ట్రానికి బీఆర్ఎస్ తీరని ద్రోహం చేసిందని మండిపడ్డారు. గోదావరి జలాలను రాయలసీమకు తరలించేందుకు బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ప్రయత్నాలు మొదలయ్యాయిని ఆయన గుర్తు చేశారు. అంతేకాకుండా తమ ప్రభుత్వంపై దుష్ప్రచారం చేస్తున్నారంటూ బీఆర్ఎస్ పార్టీ నేతలపై మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మండిపడ్డారు. అయితే బనకచర్ల ప్రాజెక్ట్ నిర్మాణాన్ని అడ్డుకునేందుకు తాము చేసిన ప్రయత్నం ఫలించిందన్నారు. తమ వాదనతో కేంద్రం ఏకీభవించిందని స్పష్టం చేశారు. ఏపీ ప్రభుత్వం పంపిన బనకచర్ల లింక్ ప్రాజెక్ట్ ప్రతిపాదనను కేంద్రం వెనక్కి పంపిందని ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి వివరించారు.



# మృతుల కుటుంబాలకు రూ. కోటి పరిహారం

**పాశమైలారం బాధితులకు సర్కార్ తక్షణ సాయం - గాయపడిన వారికి రూ.50వేల చొప్పున సాయం - ఇది నష్టపరిహారం కాదన్న ముఖ్యమంత్రి - వైద్యం ఖర్చును భరించేందుకు ప్రభుత్వం సిద్ధం - ఘటన దురదృష్టకరం...ఇలా జరగడం ఇదే మొదటిసారి - ప్రమాదానికి కారకులపై చర్యలు - కెమికల్ ఫ్యాక్టరీని పరిశీలించిన సీఎం రేవంత్ రెడ్డి**

తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: పటాన్‌చెరు పాశమైలారం పారిశ్రామిక వాడలో ప్రమాదస్థలిని సీఎం రేవంత్ రెడ్డి పరిశీలించారు. అక్కడ కొనసాగుతున్న సహాయక చర్యలను పర్యవేక్షించారు. ప్రమాద ఘటనపై అధికారులతో మాట్లాడి తెలుసుకున్నారు. ఆస్పత్రికి వెళ్లి క్షతగాత్రులను పరామర్శించారు. అనంతరం రేవంత్ రెడ్డి మీడియాతో మాట్లాడారు. పాశమైలారం బాధితులకు తెలంగాణ సర్కార్ తక్షణ సాయం అందజేస్తుందని తెలిపారు. మృతుల కుటుంబాలకు రూ.లక్ష చొప్పున, గాయపడిన వారికి రూ.50వేల చొప్పున అందిస్తామని అన్నారు.ఇది నష్టపరిహారం కాదని అధికారులకు రేవంత్ సూచించారు. గాయపడిన వారికి మెరుగైన వైద్యం అందించాలని, ఖర్చును భరించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని అన్నారు. మృతుల కుటుంబాలకు రూ. కోటి పరిహారం ఇప్పిస్తామని సీఎం రేవంత్ రెడ్డి హామీ ఇచ్చారు. కంపెనీ యాజమాన్యంతో మాట్లాడి పరిహారం ఇప్పించాలని అధికారులను ఆదేశించినట్లు చెప్పారు. ఈ ప్రమాదానికి బాధ్యులైన అందరిపై చర్యలు తీసుకుంటామని, మృతులు, క్షతగాత్రుల కుటుంబాలకు ప్రభుత్వం అండగా ఉంటుందని చెప్పారు.ఈ ఘటన దురదృష్టకరం. తెలంగాణలో ఇలా జరగడం ఇదే మొదటిసారి. మృతుల్లో బీహార్, మధ్యప్రదేశ్, ఒడిశా, తెలంగాణ రాష్ట్రాల వారు ఉన్నారు. 143 మంది ఘటన జరిగిన సమయంలో ఫ్యాక్టరీ వద్ద ఉన్నారు. 53 మంది బయటే ఉన్నారు. ఇప్పటి వరకు అధికారికంగా 36 మంది చనిపోయారు. మృతుల కుటుంబాలకు ప్రభుత్వం, పరిశ్రమ తరుపున కోటి రూపాయలు ఎక్స్ గ్రేషియా ఇవ్వాలని నిర్ణయించాం. తీవ్రంగా గాయాలపాలైన వారికి 10లక్షల రూపాయలు, కొంతకాలం పని చేయలేని వారికి 5లక్షల రూపాయలు ఇవ్వాలని నిర్ణయించామని సీఎం రేవంత్ రెడ్డి చెప్పారు.ఎవరిది నిర్లక్ష్యం అనేది కమిటీ నివేదికలో తెలుస్తుంది. బాధ్యులపై చర్యలు తీసుకుంటాం. మరోసారి ఇలాంటి ప్రమాదాలు పునరావృతం కాకుండా చర్యలు చేపడుతున్నాం. గాయపడ్డ ప్రతిఒక్కరికి ప్రభుత్వం అండగా ఉంటుంది. గాయపడ్డ కుటుంబాల పిల్లలకు ప్రభుత్వం తరపున విద్యను అందించేలా చూసుకుంటామని రేవంత్ రెడ్డి అన్నారు. బాధిత కుటుంబాలను కూడా కలిశాను. మృతదేహాలను వారివారి స్వగ్రామాలకు పంపించాలని అధికారులకు ఆదేశాలు ఇచ్చినట్లు చెప్పారు.

# ట్రంప్ మాటలు ఉత్తివే..

- **భారత్-పాక్ మధ్య యుద్ధాన్ని ఆపడంలో అమెరికా పాత్రలేదు**
- **ఆ దేశ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మాటలు సరికాదు**
- **ఫోన్ సంభాషణ వేళ నేను అక్కడే ఉన్నా**
- **ఐరాసలో భారత విదేశాంగ మంత్రి జైశంకర్**



ఢిల్లీ: వాణిజ్య ఒప్పందాన్ని చూపి.. భారత్-పాక్ మధ్య యుద్ధాన్ని ఆపానని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ చేసుకుంటున్న ప్రచారాన్ని భారత విదేశాంగ మంత్రి జైశంకర్ కొట్టి పడేశారు. ఐరాసలో జరిగిన ఓ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ.. ట్రంప్ చెప్తున్న మాటలన్నీ ఉత్తివే అని అమెరికా ఉపాధ్యక్షుడు వాన్స్, ప్రధాని మోదీతో చర్చలు జరిపేటప్పుడు తాను మోదీ పక్కనే ఉన్నానని తెలిపారు. కాల్‌లో వాన్స్ పాక్..భారత్‌పై పెద్ద ఎత్తున దాడి చేసే అవకాశం ఉందని చెప్పారని.. కానీ మోదీ ఆయన మాటలను పట్టించుకోలేదని పేర్కొన్నారు. పాక్..భారత్‌పై దాడి చేస్తే.. దానికి దీటుగా ఎదురు దాడులు చేస్తామని వాన్స్‌తో మోదీ చెప్పారని అన్నారు. అనంతరం పాక్ చేసిన దాడులను భారత సైన్యం ఎంతో అవలీలగా తిప్పికొట్టిందని తెలిపారు. అమెరికా-భారత్ మధ్య జరుగుతున్న వాణిజ్య చర్చలపై పాక్‌తో నెలకొన్న ఉద్రిక్తతల ప్రభావం ఏమాత్రం లేదని స్పష్టం చేశారు. భారత్ ఎప్పటికీ అణ్వస్త్ర బెదిరింపులకు లొంగదని జైశంకర్ పేర్కొన్నారు. పాక్ అణ్వాయుధ బ్లాక్‌మెయిల్స్‌కు లొంగకుండా భారత సైన్యం ఆపరేషన్ సిందూర్ తో ఉగ్రవాదులకు తగిన బుద్ధి చెప్పిందని అన్నారు. పాక్ కారణంగా దేశం ఇటీవల వరుసగా ఉగ్రదాడులను ఎదుర్కోవాల్సి వచ్చిందని విమర్శించారు. పహల్గాం ఉగ్రదాడిని ఆర్థిక యుద్ధ చర్యగా అభివర్ణించారు. జమ్మూకశ్మీర్ అభివృద్ధి చెందడాన్ని చూడలేకే అక్కడ పర్యాటకాన్ని దెబ్బతీయాలనే కుట్రతో ఉగ్రవాదులు పహల్గాం దాడికి పాల్పడ్డారని అన్నారు. అటువంటి ఉగ్రవాదులను పాక్ పోషిస్తూ.. వారికి ఆర్థిక సహాయం అందిస్తోందని మండిపడ్డారు. ఐక్యరాజ్య సమితి ఆంక్షల జాబితాలోని కరడుగట్టిన ఉగ్రవాదులంతా పాకిస్థాన్‌లోనే ఉన్నారని.. పట్టపగలే ఆ దేశంలోని పెద్దపెద్ద నగరాల నుంచే కార్యకలాపాలు నిర్వహిస్తున్నారని జైశంకర్ అన్నారు. ఉగ్రవాదులు ఎక్కడ ఉంటారో.. ఏ చర్యలకు ఒడిగడుతున్నారో తెలుసని పేర్కొన్నారు. పాక్ ఆర్మీ సరిహద్దు ఉగ్రవాదంలో పీకల్లోతు కూరుకుపోయిందని తెలిపారు. ఉగ్రవాదులు, వారికి సహకరించే ప్రభుత్వాలకు భారత్ తగిన శిక్ష విధిస్తుందని అన్నారు. భారత్- పాక్ మధ్య ఉద్రిక్తతల విషయంలో ప్రపంచ దేశాలు ఆందోళన వ్యక్తంచేసినప్పటికీ దాయాది దేశం భారత్‌కు వ్యతిరేకంగా చర్యలు తీసుకుంటుంటే చూస్తూ ఊరుకోమని హెచ్చరించారు. దేశ ప్రజలను రక్షించుకోవడానికి మోదీ ప్రభుత్వం ఎంత దూరమైనా వెళ్లేందుకు సిద్ధంగా ఉందన్నారు

# వైద్యులపై దాడులు, జులుం సరికాదు

**ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణంలో డాక్టర్ల పాత్ర అద్వితీయం - ప్రజారోగ్య పరిరక్షణకు కృషి చేసే వైద్యులు ప్రజల మన్ననలు పొందుతారు - చిత్తశుద్ధితో, సేవాభావంతో పనిచేసే డాక్టర్లకు అభినంధనలు - బాధ్యతారాహిత్యంగా నడుచుకునేవారిని ఉపేక్షించం - ఉత్తమ సేవలు అందించిన వైద్యులకు సత్కారం - - వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్,**

ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి ః రాష్ట్ర ఆర్థిక ప్రగతికి, ప్రజల ఆరోగ్యానికి నడుమ అవినాభావ సంబంధం ఉందని, ప్రజల ఆరోగ్య పరిరక్షణకు శ్రమించే వైద్యులను సమాజంలోని అన్ని వర్గాల వారు గౌరవించాలని వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ కోరారు. జాతీయ డాక్టర్స్ దినోత్సవం సందర్భంగా విజయవాడలో డా.యన్.టి.ఆర్.వైద్య విజ్ఞాన విశ్వ విద్యాలయంలో మంగళవారం ఏర్పాటు చేసిన కార్యక్రమాన్ని జ్యోతి ప్రజ్వలనతో మంత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి సత్యకుమార్ యాదవ్ మాట్లాడుతూ ఆరోగ్యకర సమాజ నిర్మాణంలో వైద్యుల పాత్ర కీలకమని, ఈ దిశగా నిరంతరం ప్రజా సేవ పట్ల చిత్త శుద్ధి, అంకితభావంతో పనిచేసే వైద్యులకు మంత్రి అభినందనలు తెలిపారు. ఎంతో ప్రయాస పడి ఉన్నత వైద్య విద్యను అభ్యసించి వ్యక్తి గత, కుటుంబపరమైన పలు ఇబ్బందులను ఎదుర్కొంటూ ప్రజల ఆరోగ్య ప్రమాణాలను పెంచటానికి కృషి చేసే వైద్యుల పట్ల ప్రజలు, నాయకుల ధోరణిలో మార్పు రావాలని అన్నారు. ఆఖరి క్షణం వరకు రోగుల ప్రాణాలు కాపాడేందుకు శ్రమించే వైద్యులపై దాడులు, జులుం చేయటం ప్రజాస్వామ్యంలో సరికాదన్నారు. అకారణంగా అనుమానిస్తూ డాక్టర్ల పట్ల దురుసుగా వ్యవహరించవద్దన్నారు. చికిత్సలో వైద్యులు నిర్లక్ష్యం చేసినట్లు భావిస్తే వాటిని ప్రభుత్వం, అయా యాజమాన్యాల దృష్టికి తీసుకువెళ్ళటం మంచిదన్నారు. పవిత్రమైన వైద్య వృత్తిని చేపట్టిన వైద్యుల్లో అధిక భాగం రోగుల పట్ల సానుభూతి, అంకిత భావంతో పనిచేస్తారంటూ...దీనికి భిన్నంగా క్రమ శిక్షణా రాహిత్యం, బాధ్యతా రాహిత్యంతో పనిచేసే వైద్యులుకు తమ వైఖరి మార్చుకోవాలంటూ మంత్రి హెచ్చరించారు. ప్రజారోగ్యం పట్ల నిర్లక్ష్య వైఖరిని కూటమి ప్రభుత్వం సహించదని, అట్టివారి పట్ల కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో వైద్య సిబ్బంది పనితీరు పట్ల నిఘా పెంచామని, తప్పు చేసేవారిపై చర్యలు ఉంటాయన్నారు.

గత ఐదేళ్ళ ప్రభుత్వ నిర్వాకాలు, నిర్లక్ష్యంతో ప్రజారోగ్య రంగం గాడి తప్పిందని, అస్తవ్యస్తమైన వైద్య రంగాన్ని కూటమి ప్రభుత్వం మొదటి ఏడాది పాలనలో తిరిగి పట్టాలెక్కించిదన్నారు. కొత్త ప్రభుత్వ వైద్య కళాశాలల నిర్మాణం, మౌలిక వసతుల కల్పన విషయాల్లో గత ప్రభుత్వ నిర్లక్ష్యాన్ని మంత్రి వివరాలతో సహా వెల్లడించారు. ఆ ఐదేళ్ళ కాలంలో ప్రజారోగ్య రంగంలో జవాబుదారీతనం లేకపోవడం , క్రమ శిక్షణారాహిత్యం, అవినీతి, రాజకీయ జోక్యం వలన వైద్య వ్యవస్థ దెబ్బతిందని, కూటమి ప్రభుత్వం ఈ పరిస్థితిని చక్కదిద్ది మార్పు తేగలిగిందన్నారు. దానివల్ల ప్రభుత్వ ఆసుపత్రుల్లో ఓపీ సేవలు ఎంతో పెరిగాయన్నారు. స్వర్ణాంధ్రప్రదేశ్ సాధనకు అవసరమైన మేరకు ప్రజారోగ్యాన్ని ప్రక్షాళించటంలో చేయవల్సినది చాలా ఉందని, ఆ మేరకు చర్యలు చేపట్టడానికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు.




వేదకాలంలోనే మన మహిళలు ఎంతో ముందున్నారని పురాణాల్లో మహిళలకు గుర్తింపు ఉందని అందుకే చదువు విషయంలో సరస్వతిని, ఐశ్వర్యం విషయంలో లక్ష్మీ దేవి పూజలు అందుకోవడం దీనికి నిదర్శనం అన్నారు. కరోనా సమయంలో అందరూ ఇంటికే పరిమితం అయితే డాక్టర్లు తమ ప్రాణాలను సైతం లెక్కజేయకుండా ఆసుపత్రుల్లో సేవలు అందించారని, ఎంతో మంది తమ ప్రాణాలను సైతం పోగొట్టుకున్నారన్నారు. సమాజానికి డాక్టర్స్ అవసరం ఎంతైనా ఉందని ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణంలో వారి పాత్ర నిర్మాణాత్మకమైనదన్నారు. గత ప్రభుత్వ పాలనలో ఆసుపత్రుల నిర్వహణ అధ్వాన్నంగా ఉండటంతో పాటు సరిగా తమ విధులను కూడా నిర్వర్తించని పరిస్థితులు నెలకొన్నాయన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు మార్గదర్శకత్వంలో సమీక్షలు చేసి వాటిని సరిదిద్దామన్నారు.

# బాధ్యతలు స్వీకరించిన మాధవ్

**ధృవీకరణ పత్రంను అందజేసిన ఎంపీ పాకా -పార్టీ బాధ్యతలను అప్పగించిన పురంధేశ్వరి**

ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి :ఏపీ బీజేపీ అధ్యక్షుడిగా మాజీ ఎమ్మెల్సీ పీవీఎన్ మాధవ్ ఎన్నికయ్యారు. మాధవ్‌ను ఏపీ బీజేపీ నూతన అధ్యక్షుడిగా ఎన్నికల అబ్జర్వర్, కర్నాటక ఎంపీ పీసీ మోహన్ ప్రకటించారు. ఏపీ బీజేపీ అధ్యక్షునిగా మాధవ్‌కు ధృవీకరణ పత్రంను ఎంపీ పాకా సత్యనారాయణ, పీసీ మోహన్ అందజేశారు. బీజేపీ జెండాను మాధవ్‌కు ఇచ్చి పార్టీ బాధ్యతలను దగ్గుబాటి పురంధేశ్వరి అప్పగించారు. విజయవాడలోని బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో నేడు జరిగిన ఈ కార్యక్రమంలో నూతన అధ్యక్షుడు మాధవ్‌కు పార్టీ నేతలు అందరూ శుభాకాంక్షలు తెలిపారు. కాగా, సోమవారం మధ్యాహ్నం ఏపీ బీజేపీ అధ్యక్ష పదవి నామినేషన్ల గడవు ముగిసింది. పీవీఎన్ మాధవ్ ఒక్కరే నామినేషన్ దాఖలు చేశారు. ఒకే నామినేషన్ వేయడంతో.. ఏపీ బీజేపీ చీఫ్ పేరు నిన్ననే ఖరారు అయింది. ఈరోజు అధికారికంగా ప్రకటించారు. పీవీఎన్ మాధవ్‌కు బీజేపీ, దాని అనుబంధ సంస్థల్లో పనిచేసిన అనుభవం ఉంది. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా ఉన్న మాధవ్.. గతంలో శాసన మండలిలో బీజేపీ ఫ్లోర్ లీడర్‌గా పనిచేశారు. ఆర్ఎస్ఎస్, బీజేవైఎంలో ఆయన బాధ్యతలు నిర్వర్తించారు. పీవీఎన్ మాధవ్ పూర్తి పేరు పోకల వంశీ నాగేంద్ర మాధవ్. 1973 ఆగస్టు 10న విశాఖపట్నంలోని మద్దిలపాలెంలో జన్మించారు. బీజేపీ సీనియర్ నేత, దివంగత చలపతిరావు కుమారుడే మాధవ్. చలపతిరావు రెండుసార్లు ఎమ్మెల్సీగా పనిచేశారు. నిన్నటివరకు ఏపీ బీజేపీ అధ్యక్షురాలిగా దగ్గుబాటి పురంధేశ్వరి ఉన్న విషయం తెలిసిందే.



# బిజెపిని అధికారంలోకి తెస్తాం

■ పాత కొత్త వారిని కలుపుకొని ముందుకు వెళతాం ■ మా దృష్టిలో బిజెపికి ప్రత్యామ్నాయ కాంగ్రెస్సే
■ స్థానిక సంస్థల ఎన్నికలకు కార్యచరణ రూపొందిస్తాం ■ బిజెపిపై వ్యతిరేకంగా ట్రోల్ చేస్తే న్యాయపరంగా చర్యలు తీసుకుంటాం
■ బిజెపి రాష్ట్ర నూతన అధ్యక్షుడు ఎన్. రామచందర్ రావు

**తెలంగాణ బ్యూరో ప్రతినిధి:**
భారతీయ జనతా పార్టీ తెలంగాణ రాష్ట్ర శాఖ నూతన అధ్యక్షుడిగా బాధ్యతలు చేపట్టిన అనంతరం ఎన్.రాంచందర్ రావు మీడియా సమావేశంలో మాట్లాడారు. జనసంఘ్ నుంచి భారతీయ జనతా పార్టీ వరకు... అనేక దశల్లో కార్యకర్తల త్యాగాలు, నిరంతర శ్రమ ఫలితంగా బిజెపి దేశంలో అతిపెద్ద, బలమైన పార్టీగా ఎదిగింది. క్రమశిక్షణ, సిద్ధాంతం పట్ల నిబద్ధతతో ఈ స్థాయికి వచ్చాం. ఇప్పుడు మనందరి లక్ష్యం %-% బిజెపిని తెలంగాణలో అధికారంలోకి తీసుకురావడం తన ముఖ్య ఉద్దేశం అన్నారు. ఈ సందర్భంగా ఒక సంఘటన గుర్తు చేసుకోవాలి.. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో కర్నూలులో బిజెపి ఏర్పడే ముందు, జనసంఘ్ తరఫున ఓ అభ్యర్థి పోటీ చేశారు. ఆయనకు దాదాపు వెయ్యి ఓట్లు వచ్చాయి. ఆ ఎన్నికలో కమ్యూనిస్టు పార్టీ గెలిచింది. అయినప్పటికీ, జనసంఘ్ అభ్యర్థి తరఫున కార్యకర్తలు పార్టీ కార్యాలయం ముందు బాణసంచా కాల్చి సంబరాలు జరిపారు. అప్పట్లో జనసంఘ్ నాయకులని ఆ సంబరాలపై ప్రశ్నించగా "గత ఎన్నికల్లో 300 ఓట్లు వచ్చాయి, ఈసారి వెయ్యి వచ్చాయి. పార్టీ ఎదుగుతోంది. బలోపేతమవుతోంది. అందుకే ఈ ఆనందం అని సమాధానమిచ్చారు. అలాంటి స్థితి నుంచి ఈరోజు బిజెపి తెలంగాణలో 8 మంది లోక్‌సభ సభ్యులు, 8 మంది ఎమ్మెల్యేలు, ఒక రాజ్యసభ సభ్యుడు, ముగ్గురు ఎమ్మెల్సీలు ఉన్న స్థాయికి ఎదగడం గర్వకారణం. అప్పట్లో బిజెపి అంటే చాలామందికి తెలియని పరిస్థితి. నేను యువమోర్చా కార్యకర్తగా ఉన్నప్పుడు నల్గొండ జిల్లాలో సభ్యత్వ నమోదు కోసం సైకిల్‌పై డబుల్స్ జర్నీ చేసి పార్టీ కోసం పనిచేశానని తెలిపారు. విద్యార్థి పరిషత్‌లో ఉన్నప్పుడు హైదరాబాద్ నుంచి బస్సుల్లో కరీంనగర్, మెట్‌పల్లికి వెళ్లి సభ్యత్వ సేకరణ కోసం ప్రయాణించేవాళ్లం. బిజెపి ఈ స్థాయికి వచ్చిందంటే, దానికి కార్యకర్తల త్యాగాలు, నాయకుల కృషి, శ్రమ కారణం అని అన్నారు. డీవీస్పీ రెడ్డి, చలపతి రావు, వి. రామారావు, బండారు దత్తాత్రేయ, విద్యాసాగర్ రావు, డాక్టర్ కె. లక్ష్మణ్, కిషన్ రెడ్డి, బండి సంజయ్ రాష్ట్ర అధ్యక్షులుగా పని చేశారు. బిజెపి పార్టీ ఎదుగుదలలో ఇంతమంది రాష్ట్ర అధ్యక్షుల, నాయకుల కృషి, శ్రమ ఉందన్నారు. గత 11 సంవత్సరాలుగా నరేంద్ర మోదీ నాయకత్వంలో కేంద్ర ప్రభుత్వం పరిపాలిస్తోంది. ఆయనతోపాటు అమిత్ షా, జేపీ నడ్డా గారు, బీఎల్ సంతోష్ ఆశీర్వాదం కూడా మనకు లభిస్తోంది. జాతీయ నాయకులతో పాటు, రాష్ట్రస్థాయిలో కిషన్ రెడ్డి , డా. కె. లక్ష్మణ్, బండి సంజయ్ వంటి నేతల సహకారంతో నాకు ఈ బాధ్యత లభించిందన్నారు .14 కోట్ల సభ్యులతో ప్రపంచంలోనే అతిపెద్ద రాజకీయ పార్టీ అయిన బిజెపిలో తెలంగాణ రాష్ట్ర శాఖకు నేను అధ్యక్షుడిగా ఎన్నికవడాన్ని తాను గర్వంగా భావిస్తున్నాను.



అయినప్పటికీ, నేను నా మనసులో పార్టీ కార్యకర్తగానే పనిచేస్తాను. బిజెపిలో కలెక్టివ్ లీడర్‌షిప్ ఉంటుందన్నారు. మనమంతా క్రమశిక్షణతో బిజెపిని ముందుకు తీసుకెళ్లాలి. బిజెపి సిద్ధాంతాన్ని ప్రజలలోకి తీసుకెళ్లాలి. కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న ప్రజావ్యతిరేక విధానాలపై పోరాటం కొనసాగించాలి. జాతీయ, రాష్ట్ర నేతల మార్గదర్శనంలో భారతీయ జనతా పార్టీని మరింత బలోపేతం చేయడానికి కృషి చేస్తామని తెలిపారు.

### జగన్ హయాంలో అన్యాయం జరిగినప్పుడు

# ఓవైసీ ఏమైపోయాడు?

■ చంద్రబాబుపై అసదుద్దీన్ ఓవైసీ వ్యాఖ్యలను ఖండిస్తున్నాం
■ ముస్లింల సమస్యలపై కాకుండా రాజకీయాలు చేసేందుకు ఓవైసీ ఏపీకి వస్తున్నారు
■ నిన్న కర్నూలులో జరిగింది వక్ఫ్ బిల్లు సభ కాదు... వైసీపీ సభ
■ జగన్ ఐదేళ్ల పాలనలో ముస్లింలు తీవ్రంగా నష్టపోయారు... వాటిని ఓవైసీపీ ప్రశ్నించరు
■ టీడీపీ ప్రభుత్వంలో రాష్ట్రం అభివృద్ధి దిశగా పయనిస్తోంది.
■ పొలిట్ బ్యూరో సభ్యులు, ప్రభుత్వ సలహాదారు ఎం.ఎ. షరీఫ్

**ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి:** ముస్లిం సమస్యలపై పార్టీలకు అతీతంగా ఓవైసీ మాట్లాడే ప్రయత్నం చేయరా..? అని పొలిట్ బ్యూరో సభ్యులు, ప్రభుత్వ సలహాదారు ఎం.ఎ. షరీఫ్ ప్రశ్నించారు. కర్నూలు సభ వక్ఫ్ చట్టవ్యతిరేకమైన సభ అయినప్పుడు వక్ఫ్ కు సంబంధించిన అంశాల మీద మాట్లాడకుండా రాజకీయ అంశం మీద ఎందుకు మాట్లాడారన్నారు. తెలుగుదేశం పార్టీకి ఓటు వేయొద్దని.. జగన్ రెడ్డికి గెలిపించాలని, స్థానిక సంస్థల ఎన్నికల్లో కూడా తెలుగుదేశం పార్టీకి గుణపాఠం చెప్పాలని అంటే.. ఇది వక్ఫ్ కోసం పెట్టిన సభలా కాకుండా రాజకీయ సభగా మీరు మార్చారుని విమర్శించారు. అందులో వైసీపీ సభగా మీరు మార్చినట్లు ప్రజల్లో భావన వ్యక్తం అవుతుందన్నారు. అసదుద్దీన్ ఓవైసీ వైసీపీని బహటంగా సమర్థించడం ఏంటి? మీరు కేవలం 7 శాసనసభ స్థానాలు, 1 ఎంపీ స్థానాలకు అది కూడా పాతబస్తీలో మాత్రమే మీరు పోటీ చేస్తుంటారు. ఎప్పుడు ఏపీలో, తెలంగాణలో పాతబస్తీ కాకుండా వేరే ప్రాంతాల్లో పోటీ చేసే పరిస్థితి లేదు. మీకు అనుకూలంగా ఉన్న పార్టీలకు సంబంధించిన ముస్లిం ఓట్లను చీల్చకుండా ఉంచేందుకు వారికి లాభం చేకూర్చాలనే ఉద్దేశ్యంతో ఏపీ, తెలంగాణలలో పోటీ చేయటం లేదనే విషయం అందరికీ తెలుసు. అదే ఉత్తర భారతదేశంలో ముస్లింల ఓట్లు చీల్చేందుకు మీకు బలం లేకపోయిన.. ఎమ్మెల్యేగా గెలిచే అవకాశం లేకపోయినా.. అక్కడ ఎమ్మెల్యేగా పోటీలో నిలబెట్టి.. అక్కడ ముస్లింల ఓట్లు అర్జించే అవకాశం ఉందో.. అ పార్టీలను ఓడించేందుకు మీరు ఎందుకు అంత చొరవ చూపెడుతున్నారో ముస్లిం ప్రజలందరికీ తెలుసు.. పైకి మీరు మాట్లాడే మాటలకు.. లోపయికారీగా మీరు చేసే వ్యవహారాలకు.. మరి ముఖ్యంగా ఉత్తరభారతదేశంలో జరిగే ఎన్నికల్లో మీరు పోషిస్తున్న పాత్ర ముస్లిం సమాజానికి మేలు చేసేదా..? కీడు చేసేదా..? అని ముస్లిం ప్రజలు అర్థం చేసుకుంటున్నారు. ఈ రోజు సమస్యలపై పోరాడేటప్పుడు పార్లమెంట్ లో బ్రహ్మాండంగా మాట్లాడుతున్నారు. కానీ, మీకు ప్రతికూలమైన పరిస్థితుల్లో అనుకూలంగా మార్చుకునేందుకు మీకు ఎవరైతే స్నేహితులుగా భావిస్తున్నారో.. అటువంటి వారికి మీరు సహకరం అందిస్తున్నారని స్పష్టంగా తెలుస్తుంది. ముస్లింలను తెలుగుదేశం పార్టీ నుంచి బయటకు రమ్మంటారు.. ఎందుకు రావాలి.. 30 %-% 40 ఏళ్లుగా తెలుగుదేశం పార్టీలో ఉన్నాం. ఈనాడు ముస్లింల హక్కుల కోసం.. ముస్లింల సమస్యలను పరిష్కరించడం కోసం ముస్లిం నాయకులు తెలుగుదేశం పార్టీలో ప్రయత్నం చేస్తున్నారు.. మీరు ఎన్ని మాటలు మాట్లాడినప్పటికి కూడా 35-40 శాతం ముస్లిం ఓట్ల సహకారం ఈ రోజు తెలుగుదేశం పార్టీకి ఉంది. అందుకనే ముస్లిం నాయకులు వక్ఫ్ సవరణ చట్టాన్ని కేంద్ర ప్రభుత్వం తీసుకోస్తే దానిపై వ్యతిరేకతను వ్యక్తం చేశాం.. నిరసనలు చేశాం.. ఈ చట్టం సరైనది కాదు.. ఇది ముస్లిం మనోభవాలను దెబ్బ తీసే చట్టం.. అని అదినాయకత్వానికి తెలియజేశాం. ముస్లిం మత పెద్దలు, మేధావులతో రెండు, మూడు సార్లు ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారు సమాలోచన చేసి వారి అభిప్రాయాలను తెలుసుకుని వక్ఫ్ సవరణ చట్టంలో కేంద్ర నాయకత్వంతో మాట్లాడి వాటిని తొలగించేందుకు ప్రయత్నం చేసిన విషయాన్ని కూడా గమనించాలి. ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారు వక్ఫ్ చట్టాల్లో ఉన్న అంశాల్లో రెండు, మూడు అంశాలు సాధించగలిగారు. ఈనాడు ఏపీలో వక్ఫ్ అస్తులను పరిరక్షించేందుకు తెలుగుదేశం ప్రభుత్వం ఎప్పుడు ముందే ఉంటుంది. ఆంధ్రప్రదేశ్ లో ఉన్న వక్ఫ్ ఆస్తులు, మసీదుల ఆస్తులు, ఈద్గా స్థలాల పరిరక్షణకి కూటమి ప్రభుత్వం బాధ్యత తీసుకుంటుంది. గతంలో ఉన్న వక్ఫ్ అస్తులను పరిరక్షించడమే కాకుండా.. కొత్త చట్టంలో ఉన్న ఇబ్బందులను కూడా ప్రభుత్వ పరంగా దూరం చేసి యధాతథంగా ముస్లిం సంస్థలకు ఉండే విధంగా ప్రభుత్వం గట్టిగా కృషి చేస్తుంది. రాష్ట్రాన్ని అభివృద్ధి దిశగా పరుగులు పెట్టించాలనే ధ్యేయంతో టీడీపీ ప్రభుత్వం పనిచేస్తుంది. తెలుగుదేశం పార్టీని రాజకీయంగా దెబ్బతీసేలా ఎంపీ అసదుద్దీన్ ఓవైసీ మాట్లాడిన తీరును తీవ్రంగా ఖండిస్తున్నాను.

# రెవెన్యూ సదస్సుల్లో వచ్చిన ప్రతి దరఖాస్తుపై సమగ్ర పరిశీలన

■ అర్హమైన అన్నింటికి సానుకూల పరిష్కారం ■ భూభారతి పోర్టల్ లో దరఖాస్తుల నమోదు ప్రక్రియ పూర్తి
■ రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి



**తెలంగాణ బ్యూరో ప్రతినిధి:** రెవెన్యూ సదస్సుల్లో వచ్చిన ప్రతి దరఖాస్తును సమగ్రంగా పరిశీలించి అర్హమైన అన్నింటినీ సానుకూలంగా పరిష్కరించాలని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అధికారులను ఆదేశించారు. ప్రతి దరఖాస్తుపై సరైన విచారణ జరపాలని, సంబంధిత వ్యక్తులకు నోటీసులు జారీ చేయాలని అవసరమైన డాక్యుమెంట్లు, రికార్డులను క్షుణ్ణంగా పరిశీలించి ఆధారాలన్నింటినీ ఒకే డాక్యుమెంట్ గా భూభారతి పోర్టల్‌లో అప్‌లోడ్ చేయాలని అధికారులకు సూచించారు. తిరస్కరణకు గురైన దరఖాస్తులను ఎందుకు తిరస్కరించవలసి వచ్చిందో అనే వివరాలను లిఖిత పూర్వకంగా దరఖాస్తుదారులకు అందించాలని ఆదేశించారు. రెవెన్యూ సదస్సుల్లో వచ్చిన దరఖాస్తులపై మంగళవారం జరిగిన సమీక్షా సమావేశంలో మంత్రి మాట్లాడుతూ 594 మండలాల్లో 10,226 రెవెన్యూ సదస్సులు నిర్వహించామని ఇందులో 8,27,230 దరఖాస్తులు వచ్చాయని ఇప్పటి వరకు 7,98,528 దరఖాస్తులను డేటా ఫార్మేట్ లో భూభారతి పోర్టల్ లో నమోదు చేయడం జరిగిందన్నారు. మిగిలినవాటిని కూడా ఒకటి రెండు రోజుల్లో పూర్తిచేస్తామన్నారు. రాష్ట్రంలో భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపాలన్న సంకల్పంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోభూ భారతి చట్టాన్ని తీసుకురావడం జరిగిందన్నారు. ఈ చట్టం ద్వారా దశాబ్దకాలంగా పెండింగ్‌లో ఉన్న భూ సమస్యలను పరిష్కరించాలనే లక్ష్యంతో ఏప్రిల్ 17వ తేదీ నుంచి జూన్ 20వ తేదీ వరకు దశల వారీగా రెవెన్యూ సదస్సులను నిర్వహించడం జరిగిందన్నారు. సర్వే నెంబర్లలో లోపాలు పిపిబి, ఆర్వోఆర్, నాలా, ఆర్ .ఎస్ .ఆర్ సవరణ, అప్పీల్స్, కోర్టుకేసులు, పోడుభూములు తదితర 30 రకాల భూ సమస్యలపై 8.27 లక్షల దరఖాస్తులు వచ్చాయని తెలిపారు. ఈ రెవెన్యూ సదస్సులలో వచ్చిన దరఖాస్తులను పరిశీలిస్తే ధరణి పోర్టల్ మూలంగా తెలంగాణ ప్రజానీకం ముఖ్యంగా రైతాంగం ఎదుర్కొన్న సమస్యలు కళ్లకుకట్టినట్లు కనబడుతున్నాయన్నారు. గత ప్రభుత్వం తీసుకువచ్చిన స్వార్థ పూరితమైన ఆర్వోఆర్ చట్టం 2020 వల్ల ఇబ్బందులు పడిన తెలంగాణ ప్రజానీకానికి భూభారతి చట్టం ద్వారా విముక్తి కల్పిస్తామని ప్రకటించారు. కింది నుంచి పై స్థాయి వరకు మొత్తం రెవెన్యూ యంత్రాంగం ప్రత్యేక ఎజెండాగా తీసుకొని సమస్యల పరిష్కారానికి అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. రైతుల సంతోషమే ధ్యేయంగా పనిచేస్తున్న ఇందిరమ్మ ప్రభుత్వంలో వారికి ఎటువంటి అసౌకర్యం లేకుండా చూడాలని, అంకితభావంతో సానుకూల దృక్పథంతో ఈ సదస్సుల్లో వచ్చిన దరఖాస్తులను పరిష్కరించాలని మంత్రి పొంగులేటి అధికారులకు సూచించారు.

# నన్ను ఆదర్శంగా తీసుకుని పని చేయండి

**యువతకు జగన్ దిశానిర్దేశం**

ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రతినిధి వైసీపీ అధినేత వైఎస్ జగన్ ఇవాళ తన రాజకీయ ప్రయాణంపై ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. తాడేపల్లిలోని వైసీపీ కేంద్ర కార్యాలయంలో జరిగిన పార్టీ యువజన విభాగం భేటీలో తాను ఎలా రాజకీయ ప్రయాణం మొదలుపెట్టానో, ఆ తర్వాత తనను ప్రత్యర్దులు ఎలా టార్గెట్ చేశారో, చివరికి అధికారంలోకి ఎలా వచ్చారో వివరించారు. పార్టీలో యువజన నేతలు కూడా తనను ఆదర్శంగా తీసుకుని ముందుకొస్తే వారికి మంచి అవకాశాలు ఇచ్చేందుకు సిద్ధంగా ఉన్నట్లు జగన్ హామీ ఇచ్చారు. ప్రజలకు అందుబాటులో ఉండటం రాజకీయాల్లో ఎంతో ముఖ్యమని, ఇందుకోసం సోషల్ మీడియాను వాడుకోవాలని వైసీపీ యువజన విభాగానికి జగన్ సూచించారు. గతంలో ప్రజల్లో ఉంటూ తాను రాజకీయాల్లో ఎలా ఎదిగారో ఆయన నేతలకు వివరించారు. వైసీపీ ప్రారంభించినప్పుడు అందరూ కొత్తవాళ్లేనని, తాను, తల్లి విజయమ్మ మాత్రమే ఉన్నామని గుర్తుచేశారు. అప్పట్లో ఉప ఎన్నికల్లో దేశంలోనే అత్యధిక మెజార్టీతో తాను గెలిచాక పార్లమెంట్ లో ప్రతీ ఒక్కరూ తనవైపే చూసే పరిస్థితి వచ్చిందన్నారు. దీన్ని చూడలేక తనపై పగ పట్టారని జగన్ గుర్తుచేసుకున్నారు. 18 మంది ఎమ్మెల్యేలు తమ పార్టీలోకి వస్తే రాజీనామాలు చేయించి ఉపఎన్నికలకు వెళ్లి ఘన విజయం సాధించామని జగన్ గుర్తుచేశారు. అప్పట్లో టీడీపీ, కాంగ్రెస్ కలిసే పోటీ చేశాయన్నారు. 2014 ఎన్నికల్లో 67 సీట్లు గెల్చుకున్నామని, ఇందులో 23 మందిని టీడీపీ లాక్కుందన్నారు. అయినా ఎన్ని కష్టాలు వచ్చినా విశ్వసనీయతకే పెద్దపీట వేశామని, ఎక్కడా రాజీపడలేదని జగన్ తెలిపారు.

# బీజేపీ పార్టీ బీసీలను అవమానించింది

## బీసీ ఇంటలెక్చువల్స్ ఫోరం చైర్మన్ రిటైర్డ్ ఐఏఎస్ అధికారి టి. చిరంజీవులు



**తెలంగాణ బ్యూరో, ప్రతినిధి:**
బీజేపీ పార్టీ బీసీలను తక్కువచేసే, ఆశలు కలిగించి తరువాత అవమానించే వైఖరిని అనుసరిస్తోంది. 2023 అసెంబ్లీ ఎన్నికల సమయంలో బీజేపీ నేతలు "గెలిస్తే బీసీని ముఖ్యమంత్రిని చేస్తాం" అని ప్రకటించారు. కానీ ఇది ఒక చిత్తశుద్ధితో తీసుకున్న నిర్ణయం కాకుండా, ఓట్ల కోసం వేసిన రాజకీయ మాయాజాలమేనని బీసీలు గుర్తించారు. ఎందుకంటే, ముందే ఎవ్వరూ అడగకుండానే అలాంటి ప్రకటన చేయడం అనేది ఓటర్లను మభ్యపెట్టే చర్య మాత్రమే. అంతకుముందు బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడిగా బీసీ వర్గానికి చెందిన నాయకుడి స్థానాన్ని అగ్రకుల నేతకే అప్పగించడం ద్వారా పార్టీ అసలైన వైఖరిని చూపించింది. ఎన్నికల తర్వాత అసెంబ్లీలో ప్రతిపక్ష నేత హోదా కూడా బీసీకి ఇవ్వకుండా మళ్ళీ అగ్రకుల నాయకునికే ఇచ్చారు. ఇది బీజేపీకి బీసీలపై ఎంత ఘాటైన అలక్ష్య భావన ఉందో స్పష్టం చేస్తోంది. బీసీల కుల గణన విషయంలో కూడా బీజేపీకి స్పష్టత లేదు. 2018 లొ గణన చేస్తామని చెప్పి, 2022 లో సుప్రీంకోర్టులో మేము కుల గణన చేయము" అంటూ అఫిడవిట్ దాఖలు చేశారు. ఇప్పుడు మళ్ళీ గణన చేస్తామంటూ బీసీలను గందరగోళానికి గురిచేస్తున్నారు. బీసీల ఆకాంక్షలను గౌరవించకుండా, వాయిదాలు వేస్తూ రాజకీయ ప్రయోజనాలకే ప్రాధాన్యత ఇస్తున్నారు. రాష్ట్ర ప్రభుత్వం విద్య, ఉద్యోగాల్లో బీసీలకు రిజర్వేషన్లు 42%కి పెంచుతూ పంపిన రెండు బిల్లులను కేంద్ర బీజేపీ ప్రభుత్వం మూడు నెలలుగా ఆమోదించకుండా పెండింగ్‌లో పెట్టింది. ఇది బీసీల ఆకాంక్షలకు గండి కొట్టడమే ,అలాగే ఎవరు అడగకుండానే అగ్ర వర్ణాలకు 10%ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్ ఇచ్చి అగ్ర వర్ణాల పట్ల తమ విధేయతను చాటు కొన్నారని టి.చిరంజీవులు బీసీ ఇంటలెక్చువల్స్ ఫోరం అధ్యక్షులు మరియు ఈసీ సభ్యులు శ్రీ చామకూర రాజు, %ణతీ% అవ్వార్ వేణు, కేవీ గౌడు, చెన్న శ్రీకాంత్ ,ఒంటెద్దు నరేందర్,కొండల్ గౌడ్,ఓబీసీ విద్యార్థుల అధ్యక్షులు జి కిరణ్ కుమార్ ఒక సంయుక్త ప్రకటనలో విమర్శించారు. బీజేపీకి నిజంగా బీసీలపై నమ్మకముంటే బీసీ నాయకుడినే రాష్ట్ర అధ్యక్షుడిగా నియమించాలి. బీసీ ఉద్యమం ఉధృతంగా ఉన్నా, మళ్లీ అగ్రవర్ణాల వైపు మొగ్గు చూపడం మీ అసలైన దృష్టికోణాన్ని వెల్లడిస్తుంది. మీరు బీసీలను గౌరవించకపోతే మభ్యపెట్టే ప్రకటనలు చేయకండి. మేం సీఎం పదవి ఇస్తామంటూ హామీలు ఇవ్వకండి. బీసీలు ఇప్పుడు చైతన్యంతో ఉన్నారు. రాబోయే ఎన్నికల్లో బీసీలు మీ భవిష్యత్తు నిర్ణయిస్తారని వ్యాఖ్యానించారు.

# బీవీ పట్టాభిరామ్ కన్నుమూత

**తెలంగాణ బ్యూరో, ప్రతినిధి:** ప్రముఖ వ్యక్తిత్వ వికాస నిపుణుడు బీవీ పట్టాభిరామ్ (75) కన్నుమూశారు. హైదరాబాద్‌లో సోమవారం రాత్రి ఆయన గుండెపోటుతో తుదిశ్వాస విడిచారు. రచయితగా, ఇంద్రజాలికుడు, మానసిక వైద్యుడిగానూ ఆయన పేరు ప్రఖ్యాతలు పొందారు. ఖైరతాబాద్ నివాసంలో పట్టాభిరామ్ పార్థివదేహాన్ని ఉంచారు. బుధవారం ఉదయం నుంచి అభిమానుల సందర్శనార్థం ఉంచనున్నారు. మధ్యాహ్నం మూడు గంటలకు జూబ్లీహిల్స్‌లోని మహా ప్రస్థానంలో ఆయన అంత్యక్రియలు నిర్వహించనున్నారు. బీవీ పట్టాభిరామ్.. తూర్పుగోదావరి జిల్లాకు చెందిన 'రావ్ సాహెబ్' భావరాజు సత్యనారాయణ సంతానంలోని పదిహేను మందిలో ఒకరు. కౌమారదశలో కాలి వైకల్యంతో కలిగిన ఆత్మన్యూనతా భావాన్ని జయించి తనని తాను ఇంద్రజాలికుడిగా, రచయితగా తీర్చిద్దుకున్నారు. కాకినాడలో ఉన్నత విద్య చదువుతున్న రోజుల్లో ఎంబేర్ రావు అనే ఇంద్రజాలికుడి నుంచి ఆ విద్యను నేర్చుకున్నారు. ఆ తర్వాత హైదరాబాద్‌లోని ఆహార సంస్థలో ఉద్యోగం చేసే రోజుల్లోనూ సాధన చేసేవారు. 1970 దశకం నాటికి స్వతంత్రంగా రెండుమూడు గంటలపాటు ప్రేక్షకులను కదలనీయకుండా ఇంద్రజాలం ప్రదర్శించే స్థాయికి పట్టాభిరామ్ ఎదిగారు. ప్రజలను జాగృతం చేస్తూ 1984లో హైదరాబాద్‌లో కళ్లకు గంతలు కట్టుకుని రవీంద్రభారతి నుంచి చార్మినార్ వరకు స్కూటర్ నడిపి ఇంద్రజాల విద్యలో తెలుగునేలపై కొత్త అధ్యాయాన్ని సృష్టించారు. చేతబడి వంటి మూఢనమ్మకాలపై ప్రజలను జాగృతం చేసే కార్యక్రమాలను విస్తృతంగా నిర్వహించారు. హిప్నాటిజాన్ని ప్రచారంలోకి తీసుకొచ్చి పలు రుగ్మతలను పోగొట్టవచ్చని నిరూపించారు. అప్పటి సీఎం ఎన్టీఆర్ ప్రోత్సాహంతో ఇంద్రజాలాన్ని జోడించి ప్రభుత్వ పథకాలకు, మద్యపాన నిషేధం వంటి కార్యక్రమాలకు ప్రచారం



కల్పించారు. గోదావరి వరద బాధితుల కోసం ప్రదర్శనలు ఇచ్చి తన మానవత్వాన్ని చాటుకున్నారు. దూరదర్శన్‌లో కొన్ని సీరియళ్లతో పాటు పలు సినిమాల్లో నటించారు. జంధ్యాల దర్శకత్వంలో రూపొందిన 'రెండురెళ్లు ఆరు'లోనూ డాక్టర్ పట్టాభిరామ్‌గానే కనిపించారు. ఈ క్రమంలో సినీ ప్రముఖులు శోభన్ బాబు, అక్కినేని నాగేశ్వరరావు, జయసుధ, జయప్రద, రాజేంద్రప్రసాద్ తదితరులు ఆయనకు అభిమానులుగా మారిపోయారు. పలు పత్రికల్లో బీవీ పట్టాభిరామ్ వ్యక్తిత్వ వికాస వ్యాసాలు రాశారు. ఆయన తెలుగుతో పాటు ఇంగ్లీషు, కన్నడ, తమిళ భాషల్లో కూడా రచనలు చేశారు. ఆయన విద్యార్థుల కోసం ప్రత్యేక శిక్షణా తరగతులను నిర్వహించడంతో పాటు, తల్లిదండ్రుల అవగాహనా సదస్సులు కూడా నిర్వహించారు. బీవీ పట్టాభిరామ్ ఉస్మానియా విశ్వవిద్యాలయం నుండి పీహెచ్‌డీ పట్టా పొందిన తరువాత సైకాలజీ, ఫిలాసఫీ, పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్లలో స్నాతకోత్తర పట్టా అందుకున్నారు. ఇండియాలోనే కాకుండా.. అమెరికా, ఆస్ట్రేలియా, మలేషియా, థాయ్‌లాండ్, సింగపూర్, అరబ్ దేశాలలో అనేక వర్క్ షాపులు నిర్వహించారు.

**గ్రేటర్ హైదరాబాద్ మునిసిపల్ కార్పొరేషన్** GHMC
డిప్యూటీ డైరెక్టర్ వారి కార్యాలయం, వెటర్నరీ సెక్షన్, ఛార్మినార్ జోన్, GHMC
'ఇ' ప్రొక్యూర్‌మెంట్ ప్రకటన
నిట్ నెం.06, 07/VET/CRZ/GHMC/2025-26, తేదీ: 30-06-2025
క్రమ సంఖ్య 1 నుండి 2. పని పేరు: 1)ఆపరేషన్ థియేటర్ అప్‌గ్రేడ్ చేయడానికి అవసరమైన శస్త్రచికిత్స పరికరాల సరఫరా 2) కోతులను పట్టుకోవడం మరియు వదలడం. **అంచనా వ్యయం వరుసగా:** : రూ. 1,42,780/-, రూ. 5,39,500/-. లక్షలు. **బిడ్స్ స్వీకరణకు ప్రారంభ తేదీ మరియు సమయం** : 02-07-2025 మ॥ 12.30 గం॥ల నుండి **బిడ్స్ స్వీకరణకు చివరి తేదీ మరియు సమయం:** 08-07-2025 మ॥ 3.30 గం॥ల వరకు. తదుపరి వివరములను ఇ-ప్రొక్యూర్‌మెంట్ అనగా www.tender.telangana.gov.in వద్ద చూడవచ్చును. సెల్ నెం.9989930397. మెయిల్: ddcharminar.ghmc@gmail.com
సం/- డిప్యూటీ డైరెక్టర్, వెటర్నరీ సెక్షన్, ఛార్మినార్ జోన్, GHMC
DIPR.RO.No.4420-PP/CL/Advt/1/2025-26 , Dt: 01-07-2025

AU SMALL FINANCE BANK
నమోదిత కార్యాలయం: 19-ఎ ధూలేశ్వర్ ఆర్డెన్, జైపూర్, రాజస్థాన్, ఇండియా, 302001.
www.aubank.in
**బంగారంపై రుణం - "ఎక్కడ ఉందో అలాగే" అనే ప్రాతిపదికన వేలం ప్రకటన**
AU స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్ ("బ్యాంక్") నుండి పొందిన బంగారు సౌకర్యాలపై రుణానికి సంబంధించి వారి బకాయి మొత్తాలను చెల్లించమని క్రింద పేర్కొన్న రుణగ్రహీతలకు నోటీసులు జారీ చేయబడ్డాయి. రుణగ్రహీత/లు వారి బకాయిలను తిరిగి చెల్లించడంలో విఫలమైనందున, మేము జూలై 08, 2025న ఉదయం 11:00 నుండి మధ్యాహ్నం 3:00 (సమయం) మధ్య క్రింద పేర్కొన్న శాఖలలో పేర్కొన్న విధానం ప్రకారం తాకట్టు పెట్టిన బంగారు వస్తువులు/వస్తువుల వేలం నిర్వహించాల్సి ఉంది. మరణించిన రుణగ్రహీతల విషయంలో, అన్ని షరతులు చట్టపరమైన వారసులకు వర్తిస్తాయి. పైన పేర్కొన్న వేలం విఫలమైతే, ముందస్తు సమాచారం లేకుండా మరొక వేలం నిర్వహించే హక్కు బ్యాంకుకు ఉందని దయచేసి గమనించండి.
ఈ-వేలం శాఖ వివరాలు (వెబ్‌లింక్ ఉపయోగించి ఇ-వేలం నిర్వహించబడుతుంది - https://gold.samil.in)
**ఆర్మూర్ -2466002179125| భూపాల్‌పల్లి -2466002201735| బోధన్ -2466002154233 2466002637414| ఘన్‌పూర్ - 2466002206536 2466002218934| హనుమకొండ - వరంగల్ - 2466002180103 2466002197341 2466002197411 2466002665211| హుస్నాబాద్ - 2466002181521 2466002198649| హుజూరాబాద్ - 2466002141767 2466002162377| జగిత్యాల- 2466002181221 2466002203972 2466002217925| జనగాం - 2466002140599 2466002771771| జోగిపేట - 2466002140989 2466002549400 2466002666429| కామారెడ్డి - 2466002201335 2466002667867| కరీంనగర్ - 2466002156189| కోదాడ - 2466002168916 2466002183057 2466002202844| మహబూబ్‌నగర్ - 2466002164794 2466002170372 2466002194516 2466002195454 2466002195734 2466002555508| మంథని -2466002158055| మెదక్ -2466002179475| మిర్యాలగూడ - 2466002187990 2466002198189 2466002372582| మోతుకూర్ - 2466002196393| నాగర్‌కర్నూల్ - 2466002208733| నారాయణ్‌పేట్ - 2466002139862 2466002185334 2466002759904 2466002772599| నారాయణ్‌ఖేడ్ - 2466002185604| నర్సంపేట్ -2466002182999 2466002408226| నిజామాబాద్ - 2466002186342| పార్కల్ - 2466002200797| రామాయంపేట్ - 2466002205188| సత్తుపల్లి - 2466002185874 2466002197471| సిద్దిపేట్ - 2466002167668| సూర్యాపేట్ - 2466002139192| తల్లడ - 2466002163995| తొర్రూర్ - 2466002168536 2466002206676| వేములవాడ - 2466002172518|**
గమనిక: వేలం బిడ్ ఫారమ్‌లో పేర్కొన్న కొన్ని నిబంధనలు మరియు షరతులకు లోబడి ఉంటుంది, ఇది వేలం ప్రారంభానికి ముందు అందుబాటులో ఉంచబడుతుంది.
సం/- మేనేజర్
AU స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్

## అమెరికాతో ఫ్రీ ట్రేడ్ ఒప్పందం త్రిశంకు స్వర్గమేనా ?

భారతదేశం మరియు అమెరికా దేశాల మధ్య ఆర్థిక సంబంధాలు ఇటీవల కాలంలో గణనీయంగా పెరిగాయి. వ్యూహాత్మక భాగస్వామ్యం మరియు వాణిజ్య విస్తరణపై ఈ రెండు దేశాలు దృష్టి పెట్టి, ఉచిత వాణిజ్య ఒప్పందం ద్వారా తమ మధ్య వాణిజ్య పరిమితులను తొలగించి, మరింత బలమైన ఆర్థిక సంబంధాలను సృష్టించాలనే లక్ష్యం ఉన్నది.

అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ అధికారంలోకి వచ్చిన తరువాత, అమెరికా 'అమెరికా ముందుకు' అనే వ్యూహంతో విదేశీ దేశాల పన్నులను తగ్గించాలని, ఇతర దేశాల పన్నులను సమాన స్థాయిలో ఉండేలా చూడాలని భావించాడు. అందుకే, ఇతర దేశాలపై పరస్పర పన్నులను విధించి, భారతదేశంతో ఉచిత వాణిజ్య ఒప్పందం చేసుకోవాలని ఒత్తిడి పెంచాడు. జూలై 9, 2025 వరకు ఈ పరస్పర పన్నులపై ఉన్న గడువు ముగిసే సమయానికి ఒప్పందం కుదుర్చుకోవాలని ప్రయత్నాలు కొనసాగుతున్నాయి.

అయితే, ఈ చర్చల్లో కొన్ని ముఖ్యమైన విషయాలపై తీవ్ర విభేదాలు ఏర్పడాయి. ముఖ్యంగా, అమెరికా భారత మార్కెట్లో జెనెటికల్ మార్పులు కలిగిన పంటల దిగుమతికి అనుమతులు ఇవ్వాలని కోరుతోంది. భారతదేశం ఈ పంటల వల్ల రైతులకు ముప్పు ఉందని భావించి వాటిని ఆమోదించడానికి సిద్ధంగా లేదు. అలాగే, వైద్య పరికరాల నియంత్రణలను సడలించమని అమెరికా వాదిస్తున్నా, భారత్ ప్రజారోగ్య భద్రతకు కట్టుబడి కచ్చితమైన నియంత్రణలని కొనసాగించాలని కోరుతోంది.

మరొక ముఖ్యమైన అంశం డేటా భద్రతకు సంబంధించినది. భారత్ డేటాను దేశీయంగా నిల్వ చేయాల్సిన నియమాలు వహిస్తోంది. కానీ అమెరికా కంపెనీలు తమ డేటాను తమ దేశాలలోనే ఉంచాలనుకుంటున్నాయి. ఈ కారణంగా డేటా స్థానికీకరణపై విభేదాలు పెరిగాయి.

భారతదేశం ఉక్కు, ఆటోమొబైల్స్, ఔషధ రంగాల్లో అమెరికా విధించిన పన్నులను తొలగించాలని కోరుతుంది. ఈ విషయంపై ఇద్దరు దేశాలు తమ తమ దృష్టికోణాలను వదిలి పెట్టకపోవడం వల్ల చర్చలు నిలిచిపోతున్నాయి.

2017 నుండి ఈ ఉచిత వాణిజ్య ఒప్పందంపై చర్చలు కొనసాగుతున్నప్పటికీ, ఇప్పటివరకు ఒప్పందం సాకారం కాలేదు. 2020లో అమెరికా వాణిజ్య ప్రతినిధి భారత్ పర్యటన రద్దు కావడంతో చర్చలు మళ్లీ నిలిచిపోయాయి. ప్రస్తుతం ఉన్న గడువు వరకు ఒప్పందం కుదుర్చుకోవాలని యత్నాలు జరుగుతున్నప్పటికీ, ప్రధాన సమస్యలు ఇంకా పరిష్కరించబడలేదు.

ఒప్పందం లేకపోవడం వల్ల భారత ఆర్థిక వ్యవస్థపై పెద్ద ప్రభావం ఉండదు. ఎందుకంటే, అమెరికా పన్నులు భారతదేశం నుండి ఎక్కువగా ఎగుమతులైన వస్తువులపై విధించబడలేదు. అంతేకాక, భారత ఉత్పత్తులు చైనాకు చెందిన మార్కెట్ వాటాను కొంత మేర స్వాధీనం చేసుకోవడంలో విజయం సాధిస్తున్నాయి.

భారతదేశంలో వ్యవసాయం ఎంతో ప్రాముఖ్యత ఉన్న అంశం. వ్యవసాయం రంగంపై ఇలాంటి ఒప్పందాలు ప్రభావం చూపిస్తే అది దేశ భద్రతకు పెద్ద ముప్పుగా మారుతుంది. అమెరికా రైతులు తమ పంటలకు భారీ సబ్సిడీలు అందుకుంటున్నాయి. భారత రైతులు వీటి తో పోటీ పడలేరు.

అయితే, భారత ప్రభుత్వం కొన్ని సున్నితమైన పంటల దిగుమతులకు మితమైన అనుమతులు ఇవ్వడానికి సిద్ధంగా ఉంది. ఉదాహరణకు, పిస్తా, బాదం, సీజనల్ ఆపిళ్లు వంటి పంటలు దేశీయ ఉత్పత్తిపై తక్కువ ప్రభావం చూపుతాయని భావిస్తున్నారు. ఈ విధంగా మార్కెట్ సురక్షితంగా ఉంటుంది.డేటా సార్వభౌమత్వం భారతదేశానికి అత్యంత ముఖ్యమైన అంశం. దేశీయ భద్రత, వ్యక్తిగత గోప్యతను కాపాడేందుకు డేటా స్థానికీకరణ అవసరం. ఈ విషయంలో భారత్ కఠినంగా నిలబడి ఉంది.

భారతదేశం మరియు అమెరికా మధ్య ఉచిత వాణిజ్య ఒప్పందం (ఫ్రీ ట్రేడ్ అగ్రిమెంట్) రెండు దేశాలకూ అనేక రకాల లాభాలు తీసుకురావడానికి సహాయపడుతుంది. దీని ద్వారా వాణిజ్య పరిమితులు తగ్గి, సరుకులు మరియు సేవల ఎగుమతి దిగుమతి మరింత సులభం అవుతుంది. భారత ఉత్పత్తులకు అమెరికా మార్కెట్ లో విశాలమైన అవకాశాలు కలుగుతాయి. వస్త్రాలు, ఎలక్ట్రానిక్స్, ఆటో భాగాలు, సౌర పరికరాలు వంటి రంగాలలో భారత కంపెనీలు తమ ఉత్పత్తులను పెద్ద ఎత్తున అమెరికా మార్కెట్ లోకి పంపగలుగుతాయి. ఇది దేశంలో ఉపాధి అవకాశాలను పెంచి, "మేక్ ఇన్ ఇండియా" కార్యక్రమానికి ప్రోత్సాహం ఇస్తుంది.

అమెరికా తో వాణిజ్య సంబంధాల విస్తరణ వల్ల భారత పరిశ్రమలకు అధునాతన సాంకేతికతను నేర్చుకునే, ఉత్పత్తుల నాణ్యతను మెరుగుపరచుకునే అవకాశాలు వస్తాయి. తద్వారా భారత వ్యాపారులు అంతర్జాతీయ మార్కెట్ లో పోటీ పడటానికి మరింత సామర్థ్యం పొందుతారు.అదనంగా, ఉచిత వాణిజ్య ఒప్పందం వల్ల భారత్ కు విదేశీ పెట్టుబడులు కూడా ఎక్కువగా వస్తాయి. పెట్టుబడులు పెరిగితే కొత్త పరిశ్రమలు, కొత్త రంగాలు ఏర్పడతాయి. దీని వల్ల దేశ ఆర్థిక వ్యవస్థ బలోపేతమవుతుంది.

ఇక అమెరికా విషయానికి వస్తే,అమెరికా సంస్థలు, ఉత్పత్తులు భారత మార్కెట్లోకి మరింత సులభంగా ప్రవేశించే అవకాశం కలుగుతుంది. భారత్ పెద్ద మరియు వేగంగా పెరుగుతున్న ఆర్థిక మార్కెట్ కావడంతో, అమెరికా కంపెనీలకు ఇది గొప్ప వ్యాపార అవకాశాలు కలిగిస్తుంది.

అమెరికా నుండి తీసుకునే విద్యుత్ పరికరాలు, వైద్య సాంకేతికత, వ్యవసాయ పరికరాలు వంటి వస్తువులకు భారత మార్కెట్ లో డిమాండ్ ఎక్కువగా ఉంటుంది. ఉచిత వాణిజ్య ఒప్పందం వల్ల వీటి దిగుమతులు తగ్గుతాయి, తద్వారా అమెరికా ఉత్పత్తులకు ప్రయోజనం వస్తుంది.అమెరికా కూడా తన సాంకేతికత, విద్య, సేవల రంగంలో భారతదేశంతో మైత్రి పెంచుకుంటుంది. దీనివల్ల రెండు దేశాల మధ్య సాంకేతిక, విద్యా, వ్యాపార రంగాల్లో సహకారం పెరుగుతుంది.

మొత్తంగా చూస్తే, ఇన్ని రకాల ప్రయోజనాలున్నా భారతదేశం-అమెరికా ఉచిత వాణిజ్య ఒప్పందం క్లిష్టమైనది. రెండు దేశాలు తమ ఆర్థిక ప్రయోజనాలు, దేశీయ సంక్షేమం మధ్య సమతుల్యం సాధించేందుకు ప్రయత్నిస్తున్నారు. ఒప్పందం కుదురుతుందా లేదా అనేది ముందే చెప్పడం కష్టం.ఒప్పందం కుదిరితే, భారతదేశం వస్త్ర, ఎలక్ట్రానిక్స్, ఆటోపార్ట్స్, సౌర పరికరాల రంగాల్లో ఎగుమతులు పెరిగి, దేశ ఆర్థిక అభివృద్ధికి తోడ్పడుతుంది. అయితే, వ్యవసాయం, చిన్న పరిశ్రమలపై ఒత్తిడి తక్కువగా ఉండేలా చూసుకోవడం ప్రభుత్వ బాధ్యత.భవిష్యత్తులో ఈ ఒప్పందం దేశాల ఆర్థిక సంబంధాలను మరింత బలోపేతం చేస్తుందని ఆశిస్తున్నారు. కానీ దేశీయ సంక్షేమం, భద్రత, స్వతంత్రతకు ఎప్పటికీ సానుకూలంగా ఉండాలి.

# తెలుగు రాష్ట్రాల్లో కమలానికి కొత్త రథసారథులు



**తేజస్వి**
**హైదరాబాద్**

■ తెలుగు రాష్ట్రాల్లో బీజేపీకి కొత్త శకం ప్రారంభం ■ బీజేపీకి తెలంగాణ, ఏపీలో నూతన ఛాప్టర్
■ కమలాన్ని నడిపించనున్న కొత్త నాయకులు ■ బీజేపీ రాష్ట్ర అధ్యక్షులుగా రామచంద్రరావు, మాధవ్
■ చైనా సవాళ్లను ఎదుర్కొనేందుకు పటిష్ట వలయం

తెలుగు రాష్ట్రాల్లో భారతీయ జనతా పార్టీకి కొత్త శకం ప్రారంభమైంది. దేశ రాజకీయాల్లో బీజేపీ అగ్రస్థానంలో కొనసాగుతున్న ఈ తరుణంలో, ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణ రాష్ట్రాల్లో పార్టీని మరింత బలపరిచేందుకు, ప్రజల నమ్మకాన్ని గెలుచుకునేందుకు, కేంద్ర నాయకత్వం కొత్త నాయకులను నియమించింది. ఇటీవల జరిగిన నియామకాల ద్వారా, తెలుగు రాష్ట్రాల్లో బీజేపీకి నూతన దిక్సూచి లభించింది.

తెలంగాణ రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడిగా ప్రముఖ నాయకుడు, న్యాయవాది అయిన నగమ్ రామచంద్రరావు గారు నియమితులయ్యారు. ఆయన బీజేపీలో ఉన్న అనుభవం, ఉద్యమాల పట్ల నిబద్ధత, ప్రజల సమస్యలపై చూపిన పోరాట ధోరణిబీ ఇవన్నీ కలిసొచ్చి ఆయనకు ఈ అవకాశం దక్కింది. తెలంగాణలో ప్రజా ఉద్యమాల్లో చురుగ్గా పాల్గొన్న రామచంద్రరావు గారు, రాష్ట్రానికి సమగ్ర అభివృద్ధి సాధించేందుకు బీజేపీనే సరైన మార్గమని విశ్వసించి, పార్టీ బలోపేతానికి తన జీవితాన్ని అంకితం చేశారు. ఆయన నేతృత్వంలో పార్టీకి గ్రామ స్థాయి నుండి పట్టణ స్థాయి వరకు పునాదులు మరింత దృఢంగా పడే అవకాశాలు ఉన్నాయి.

అలాగే, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బీజేపీకి అధ్యక్షుడిగా ఉత్తరాంధ్రకు చెందిన యువ, విద్యావంతుడైన పోకాల వంశీ నాగేంద్ర మాధవ్ గారిని నియమించారు. ఆయన రాజకీయ సేవలు, పార్టీ నిర్మాణంలో కలిసివచ్చిన అనుభవం, ప్రజలతో మమేకమయ్యే తత్వం ఇవన్నీ పార్టీ గమనించిన కారణంగా ఈ పదవి ఆయనకు లభించింది. విశాఖపట్నం, ఉత్తరాంధ్ర ప్రాంతాల అభివృద్ధిపై ఆయన దృష్టి పెట్టారు. రాష్ట్రంలో బీజేపీ బలోపేతానికి తనదైన శైలిలో కృషి చేస్తున్నారు.

ఈ రెండు కీలక నియామకాలతో, తెలుగు రాష్ట్రాల్లో బీజేపీకి కొత్త ఊపిరి వచ్చింది. కేంద్రంలో నరేంద్ర మోదీ నాయకత్వంలో దేశం వేగంగా అభివృద్ధి చెందుతున్న తరుణంలో, రాష్ట్రాల్లోనూ ఆ అభివృద్ధి పునాదులు బలపడే విధంగా ఈ నేతలు కార్యకర్తలతో మమేకమై, ప్రజల సమస్యలపై పోరాడాలని పట్టుదలతో ఉన్నారు.

తెలంగాణలో బీజేపీ ఇప్పటికే ప్రజల నమ్మకాన్ని కొంతవరకు గెలుచుకుంది. తాజాగా కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడినప్పటికీ, బీజేపీ తన బలాన్ని పెంచే అవకాశాన్ని ఉపయోగించుకోవాలి. రామచంద్రరావు గారు గతంలో నుంచే ప్రజా ఉద్యమాల్లో క్రియాశీలకంగా పాల్గొనడం ద్వారా తన ప్రతిభను నిరూపించారు.

ఆంధ్రప్రదేశ్‌లో మాధవ్ గారు యువతలో మంచి ఆదరణ పొందారు. ఆయన విద్యావంతుడు కావడంతో పాటు, పార్లమెంటరీ వ్యవస్థపై లోతైన అవగాహన కలిగిన నాయకుడు. విశాఖపట్నం గ్రాడ్యుయేట్స్ నియోజకవర్గం నుండి ఎమ్మెల్సీగా పని చేసి ప్రజల సమస్యలపై పోరాటం చేశారు.

ఇలాంటి అనుభవజ్ఞులైన, నిబద్ధత కలిగిన నేతలను పార్టీ రాష్ట్ర అధ్యక్షులుగా నియమించడం ద్వారా, బీజేపీ తమ రాజకీయ వ్యూహాన్ని మరింత ముందుకు తీసుకెళ్లనుంది. కార్యకర్తలకు మార్గదర్శకత్వం, ప్రజల్లో నమ్మకాన్ని పెంపొందించేందుకు ఈ నాయకులు విశేషంగా కృషి చేయబోతున్నారు.

రామచంద్రరావు రాజకీయ ప్రస్థానం:

తెలంగాణ రాజకీయాల్లో నగమ్ రామచంద్రరావుకి ప్రత్యేక స్థానం ఉంది. ఆయన పేరు వినగానే ప్రజల మదిలో ఉద్యమం, ప్రజల పక్షం లో నిలబడే ధైర్యం, రాజకీయ నిబద్ధత గుర్తుకొస్తాయి. ఇటీవల జరిగిన రాజకీయ పరిణామాల్లో, ఆయనను తెలంగాణ బీజేపీ అధ్యక్షుడిగా నియమించడం అనేది పార్టీకి కీలక ఘట్టం.

నగమ్ రామచంద్రరావు మహబూబ్ నగర్ జిల్లాకు చెందిన వారు. ఆయన బాల్యం గ్రామీణ వాతావరణంలో సాగింది. చిన్ననాటి నుంచే సామాజిక అంశాలపై ఆసక్తి పెంచుకున్న ఆయన, విద్యలో మంచి ప్రతిభ చూపారు. న్యాయశాస్త్రంలో పట్టభద్రుడైన రామచంద్రరావు గారు, న్యాయవాదిగా తన వృత్తి ప్రారంభించారు. న్యాయశాఖపై లోతైన అవగాహన, ప్రజల సమస్యలను చట్టపరంగా ఎలా పరిష్కరించాలో ఆయనకు స్పష్టంగా తెలుసు.

రామచంద్రరావు తన రాజకీయ ప్రయాణాన్ని తెలుగు దేశం పార్టీ ద్వారా ప్రారంభించారు. మహబూబ్ నగర్ నియోజకవర్గం నుండి చాలాసార్లు ఎమ్మెల్యేగా విజయం సాధించారు. ప్రజల సమస్యలను చక్కదిద్దే క్రమంలో, ఆయన నిరంతరం ప్రజల మద్దతు పొందారు. ఆయన ముఖ్యంగా నీటి సమస్యలపై, రైతుల హక్కులపై పోరాటాలు చేశారు.

తెలంగాణ ఉద్యమం ఉధృతంగా ఉన్న సమయంలో, ప్రత్యేక రాష్ట్రం కోసం రాజీనామా చేసిన ఎమ్మెల్యేల్లో రామచంద్రరావు గారు ముందున్నారు. తెలంగాణకు ప్రత్యేక హోదా అవసరమని నమ్మిన ఆయన, ఉద్యమంలో కీలక పాత్ర పోషించారు. తన పదవిని త్యాగం చేసి రాష్ట్ర ప్రజల కోసం నిలబడిన ఘనత ఆయనది.

తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు తర్వాత, రామచంద్రరావు గారు బీజేపీలో చేరారు. పార్టీని బలపరచడంలో ఆయన కీలక పాత్ర పోషించారు. ప్రజల్లో బీజేపీకి ఉన్న ఆదరణ పెరగడానికి ఆయన నిరంతరం కృషి చేశారు. క్షేత్రస్థాయిలో కార్యకర్తలతో మమేకం అయి, పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్లారు.

నిజాయితీ, నిర్భయత, ప్రజల సమస్యలపై గళమెత్తే ధైర్యం ఆయనకు ప్రత్యేక గుర్తింపును తెచ్చింది. రాజకీయ ప్రయాణంలో ఎన్నో ఒడిదుడుకులు ఎదుర్కొన్నప్పటికీ, ఆయన ప్రజల కోసం పట్టుదలగా పనిచేశారు. ముఖ్యంగా తెలంగాణ రాజకీయాల్లో బీజేపీ బలపడాలంటే, నిబద్ధత ఉన్న నాయకత్వం అవసరమని పార్టీ భావించింది.

ఈ నేపథ్యంలో ఇటీవల పార్టీ అధిష్ఠానం ఆయనను తెలంగాణ బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడిగా నియమించింది. ఆయన నియామకం ద్వారా పార్టీ కార్యకర్తల్లో కొత్త ఉత్సాహం కనిపిస్తోంది. రాష్ట్రాన్ని అభివృద్ధి దిశగా నడిపించేందుకు బీజేపీ సిద్ధంగా ఉందని, అందులో భాగంగా ప్రజల నమ్మకాన్ని గెలుచుకోవడానికి రామచంద్రరావు గారు నాయకత్వం వహించనున్నారు.

తెలంగాణలో బీజేపీ మరింత బలపడాలంటే గ్రామస్థాయి నుండి రాష్ట్ర స్థాయికి వరకూ కృషి అవసరం. రామచంద్రరావు గారు ఇదే లక్ష్యంగా ముందుకు సాగుతున్నారు. ఆయన అనుభవం, ప్రజల పట్ల నిబద్ధత, బీజేపీ సిద్ధాంతాల పట్ల గల నమ్మకంబీ ఇవన్నీ కలిసి పార్టీ విజయాన్ని దిశానిర్దేశం చేస్తాయి.

మాధవ్ రాజకీయ ప్రస్థానం:

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రాజకీయాల్లో కొత్త ఆశల జ్యోతి వెలిగించిన నాయకుడిగా పోకాల వంశీ నాగేంద్ర మాధవ్ ముందుకు వస్తున్నారు. తాజాగా జరిగిన నియామకంలో ఆయనను బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడిగా నియమించటం ద్వారా, రాష్ట్ర రాజకీయాల్లో పార్టీకి నూతన దిశను అందించాలనే సంకల్పాన్ని పార్టీ నాయకత్వం ప్రకటించింది.

పోకాల వంశీ నాగేంద్ర మాధవ్ ఉత్తరాంధ్రకు చెందిన ప్రముఖ కుటుంబానికి చెందిన వారు. ఆయన తండ్రి పోకాల చలపతి రావు గారు, బీజేపీ భావజాలానికి అంకితమై, రెండు సార్లు ఎమ్మెల్సీగా పనిచేసిన వ్యక్తి. కుటుంబ స్థాయిలోనే రాజకీయ చైతన్యం మాధవ్ గారిలో చిన్ననాటి నుంచే పెరిగింది. ఆయన చదువు, జీవితం, రాజకీయ లక్ష్యాలుబీ ఇవన్నీ ప్రజల కోసం పనిచేసే దిశలో అభివృద్ధి చెందాయి.

మాధవ్ విశాఖపట్నం ప్రాంతంలో విద్యను అభ్యసించారు. ఆయనకు న్యాయ, రాజ్యాంగ వ్యవస్థలపై లోతైన అవగాహన ఉంది. సుదీర్ఘకాలం పార్టీ కార్యకర్తగా, నాయకుడిగా పనిచేసిన మాధవ్ గారు, పార్టీ నిర్మాణంలో క్రియాశీలకంగా పాల్గొన్నారు.విశాఖపట్నం గ్రాడ్యుయేట్స్ నియోజకవర్గం నుండి ఎమ్మెల్సీగా ఎన్నికై, శాసన మండలిలో తనదైన ముద్ర వేశారు. ప్రజల సమస్యలపై నిత్యం పోరాడే నాయకుడిగా ఆయనకు మంచి గుర్తింపు వచ్చింది. ముఖ్యంగా ఉత్తరాంధ్ర ప్రాంతానికి ప్రత్యేకంగా సేవలందిస్తూ, రాష్ట్ర వ్యాప్తంగా పార్టీకి బలాన్ని కలిపారు.

మాధవ్ భారతీయ జనతా పార్టీకి దశాబ్దాలుగా అంకితభావంతో పనిచేస్తున్నారు. పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్లే బాధ్యతను ఆయన ఎంతో నిబద్ధతతో నిర్వర్తించారు. ప్రత్యేకించి యువతలో బీజేపీ పట్ల ఆసక్తిని పెంపొందించేందుకు ఆయన ప్రత్యేక కార్యక్రమాలు చేపట్టారు.

రాష్ట్ర వ్యాప్తంగా బీజేపీ బలపడేలా కృషి చేసిన మాధవ్ , పార్టీ విజయాల కోసం నిరంతరం శ్రమించారు. పార్టీ కార్యవర్గ సభ్యుడిగా, సాధారణ కార్యదర్శిగా ఆయన అనేక బాధ్యతలు నిర్వర్తించారు. రాష్ట్ర ప్రజల సమస్యలపై కేంద్ర ప్రభుత్వాన్ని అవగాహనలోకి తేవడంలో ఆయన ముఖ్య పాత్ర పోషించారు.

ఇలాంటి అనుభవంతో, పార్టీ పట్ల ఉన్న నిబద్ధతతో, ప్రజల పట్ల ఉన్న మమకారంతో మాధవ్ ని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడిగా నియమించడం పార్టీ వ్యూహాత్మకంగా తీసుకున్న కీలక నిర్ణయం. ఆయన నాయకత్వంలో పార్టీ రాష్ట్రంలో మరింత బలపడేందుకు మార్గం సుగమమవుతుందనే విశ్వాసాన్ని కార్యకర్తలు కలిగి ఉన్నారు.

ఆంధ్రప్రదేశ్‌లో బీజేపీ తన రాజకీయ స్థాయిని పెంచుకోవాలని, కేంద్రం లో ఉన్న బలాన్ని రాష్ట్రంలో ప్రతిబింబించాలనే లక్ష్యంతో మాధవ్ పని చేయబోతున్నారు. రాష్ట్ర రాజకీయాల్లో ప్రత్యామ్నాయ శక్తిగా బీజేపీ ఎదగాలంటే, ప్రజలతో మమేకమై, వారిలో నమ్మకాన్ని పెంచుకోవాలి. మాధవ్ గారి నాయకత్వం ద్వారా ఇది సాధ్యమవుతుందనే నమ్మకం బీజేపీ కార్యకర్తల్లో నెలకొంది.

మాధవ్ రాష్ట్రంలో బీజేపీని గ్రామ స్థాయిలో బలోపేతం చేయడమే కాక, యువతలో ఆసక్తి పెంపొందించేందుకు, రైతు సమస్యలపై సమగ్రమైన పోరాటం సాగించేందుకు కార్యాచరణ రూపొందిస్తున్నారు. కేంద్ర పథకాలను ప్రజలలోకి తీసుకెళ్లడం ద్వారా, రాష్ట్రానికి కేంద్ర అభివృద్ధి ప్రాధాన్యతను మరింత పెంచేందుకు కృషి చేయనున్నట్లు తెలిపారు.

తెలుగు రాష్ట్రాల్లో భారతీయ జనతా పార్టీకి వచ్చిన ఈ కొత్త నాయకత్వ మార్పు ఒక ప్రధాన మలుపుగా నిలవబోతోంది. తెలంగాణలో నగమ్ రామచంద్రరావు , ఆంధ్రప్రదేశ్‌లో పోకాల వంశీ నాగేంద్ర మాధవ్ చేపట్టిన నేతృత్వ బాధ్యతలు పార్టీని మరింత బలపరచడంలో కీలక పాత్ర పోషించనున్నాయి. వారు తమ అనుభవం, ప్రజల పట్ల ఉన్న నిబద్ధతతో పాటుగా, బీజేపీ సిద్ధాంతాలను రాష్ట్రాల్లో విజయవంతంగా ప్రచారం చేయడంలో విశేష కృషి చేసారు,ఇక ముందు కూడా అదే కొనసాగిస్తారు. ఈ నేతల నాయకత్వంలో తెలుగు రాష్ట్రాల్లో బీజేపీ దృఢమైన, సమగ్రమైన రాజకీయ దిశను ఏర్పరచుకొని, ప్రజల ఆశయాలను సంపూర్ణం చేయగలుగుతుంది. నూతన దశలో తెలుగు భూమి నుండి బీజేపీకి మరింత శక్తి, పురోగతి దిశగా పయనం సాగిపోతోంది. ఈ కొత్త నాయకత్వం తెలుగు రాష్ట్రాల్లో బిజెపి బలాన్ని పెంచుతుందనడంలో సందేహం లేదు!

# స్థానిక ఎన్నికల నిర్వహణ మరింత ఆలస్యం?



**బూర్గుపల్లి కృష్ణ యాదవ్**
**9866170384**

■ అన్ని పార్టీలకుచిత్త శుద్ధి లేకపోవడం ప్రధాన కారణం ■ బీసీలకు 42శాతం రిజర్వేషన్ లపై నేటికీ తేలని వైనం ■ అఖిలపక్ష సమావేశం ఏర్పాటు ఎందుకు చేయలేదో చెప్పని సిఎం
■ బీసీ జపం చేసే ప్రధాని నరేంద్ర మోడీ సైతం వెనకడుగెందుకో
■ పార్లమెంటులో బిల్లు పెట్టి సత్వర ఆమోదమే సమస్యకు పరిష్కారం

ఆరు గ్యారంటీ లను కూడ సంపూర్ణంగా నేటికీ అమలుచేయని విషయం రాష్ట్ర ప్రజలు ఇంకా మరిచి పోలేదు,ఇలా చెప్పుకుంటూ పొతే ఒడవని ముచ్చట్లు చాలా ఉన్నాయి, స్థానిక సంస్థల ఎన్నికలతోపాటు,విద్యా,ఉద్యోగాలలో కూడా వెనుకబడిన కులాల ప్రజలకు 42శాతం రిజర్వేషన్లు కల్పిస్తామనిఅసెంబ్లీలో బిల్లు ప్రవేశపెట్టి, ఆమోదం తెలిపి మమ అనిపించిన ముఖ్యమంత్రి, బడ్జెట్ సమావేశాలకు ముందు ఆయన చెప్పినట్లుగా అఖిలపక్ష సమావేశం ఏర్పాటు ఎందుకు చేయలేదో ప్రజలకు బహిరంగంగా చెప్పాల్సిన అవసరం ఉంది, సెప్టెంబర్ 30 పలు మార్లు ఢిల్లీ వెళ్లి దేశ ప్రధానిగారిని కలుస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు ఒక్కసారి కూడా స్థానిక సంస్థల ఎన్నికలలో బీసీ రిజర్వేషన్ల పెంపువిషయమై చర్చించేవారని ప్రజలుచర్చించుకుంటున్నారు, ఇప్పటికైనా మించిపోయింది లేదు ముఖ్యమంత్రి గారికి నిజంగా బీసీలకు రిజర్వేషన్లు కల్పించాలన్న ఆలోచన ఉంటే అఖిలపక్ష నాయకులతో కలిసి ఢిల్లీ వెళ్లి కేంద్రం పై వత్తిడి తేగలిగితే కోర్టు విధించిన గడువులోపు 42 శాతం రిజర్వేషన్లను సాధించడం అసాధ్యమే కాదు. తమకు రాజకీయంగా అవసరం వచ్చిన ప్రతిసారి బీసీ జపం చేసే వివిధ రాజకీయ పార్టీల నాయకులకు బీసీల రిజర్వేషన్ ల పెంపు కోసం తమ గళాన్ని వినిపించాల్సిన అత్యవసర సమయమిది.దేశంలో రెండు శాతానికి మించి నిరుపేదలు లేని అగ్రకులాల ప్రజలకు అడగక ముందే 10శాతం ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్ బిల్లు ను పార్లమెంట్ లో ప్రవేశపెట్టి నాలుగు రోజుల్లో అమలు చేసిన బీసీనని గొప్పలు చెప్పుకునే దేశ ప్రధానికి చట్ట సభలలో ఆమోదింపజేసి 50శాతం సీలింగ్విధానానికి చరమగీతం పాడివిద్యా, ఉద్యోగ,ఉపాధి,ఆర్థిక,,రాజకీయ పారిశ్రామిక రంగాలలో జనాభా దామాషానిష్ప తిన రిజర్వేషన్లను కల్పించడం అసాధ్యం కాదు కానీ బీసీలను దేశ ప్రధమశ్రేణిపౌరులుగాగుర్తించడానికి బహుశా మనసు ఒప్పడం లేదేమో, తెలంగాణ రాష్ట్రంలో త్వరలో చేపట్ట బోయే స్థానిక సంస్థల ఎన్నికలలో బీసీ రిజర్వేషన్లు పెంచుకోవడానికి రాష్ట్రప్రభుత్వానికి ప్రత్యేక హక్కులు కల్పించి సహకరించాల్సిన బాధ్యత దేశ ప్రధానిగా న రేంద్ర మోడీ గారి పైన గురుతర బాధ్యత ఉంది. మాయమాటలకు, ఉచిత పథకాలకు, బీసీలు కాచుకొని కూర్చోకుండా తమ హక్కుల కోసం జరుగుతున్న ఉద్యమంలో భాగస్వాములై జనాభా దామాషా ష్పత్తిన రాజ్యాంగఫలాలను పొందడానికి ముందుకు రావలసిన అత్యవసర ఆవశ్యకత ఉంది. రాబోవు స్థానిక సంస్థలు ఎన్నికలలో ఇచ్చిన హామీ మేరకు బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించకుంటే తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి రాజకీయ పతనం తప్పదు.

# ప్రాణభయం పుట్టిస్తున్న విమాన ప్రమాదాలు!



**బుగ్గన మధుసూదనరెడ్డి**
**9000369660**

■ ఆశలసౌధంలో,అపార మేథోశక్తి సామర్థ్యాలతో చెట్టాపట్టాల్ ■ వే విహరిస్తున్న మానవమేథస్సుకు కఠిన పరీక్షలు ■ పెరుగుతున్న పెనువిషాద విమాన దుర్ఘటనలు!
■ ఒక్కుడు హుందాతనంకు ప్రతీకగా నిలచిన విమానాలు
■ కానీ నేడు ప్రాణ,యమగండంగా మారుతున్న వైనాలు

వస్తుందో ఏ మాత్రం చెప్పలేని సంధిగ్దావస్థలో పడ్డ నేటి మానవ జీవన మనుగడ!ఒక విధంగా ఇలాంటి చేదు సంఘటనలు జరిగినప్పుడు పెరుగుట విరుగుట కొరకేనేమో అని మనకు ఒక్కొక్కసారి అనిపిస్తూ ఉండటం అత్యంత సహజమైన ప్రక్రియ!ఎందుకంటే సైన్స్ అండ్ టెక్నాలజీ,శాస్త్ర,సాంకేతిక రంగాలు ఇదివరకు ఎన్నడూలేని రీతిలో అత్యంత శరవేగంగా రాకెట్ వేగంతో,రాజధాని,శతాబ్ది ఎక్స్ప్రెస్ లా దూసుకుపోతున్నప్పటికి మనిషి ప్రాణం మాత్రం ఓ నీటి బుడగలా తయారు అయ్యి ఎప్పుడు ఆవిరి అయ్యి శూన్యంగా మారుతుందో ఒక్క మానవ సృష్టికి పన్నాగాలు,కుట్రలు,కుతంత్రాలు,ఈర్ష,ద్వేషాలు ఈ సమాజంలో ఓ అడ్డు,అదుపు లేకుండా పెచ్చుమీరిపోతున్నాయి అనే మాట సత్యదూరం కాదు. ఏదిఏమైన నాటి విమానయానం మానవాళికి ఎంతో ఉల్లాసానికి,హుందాతనానికి,రాజఠీవికి,దర్పానికి, హంగు,ఆర్భాటాలకు ప్రతిరూపంగా ఉండేది, నిలిచేది కూడా.అదేం కాలం కర్మమో గాని డామిడ్ కథ అడ్డం తిరిగింది తరహాలో నేటి విమానయానం ప్రజల గుండెల్లో రైళు పరిగెత్తిస్తున్నది.మొన్నటి మొన్న గుజరాత్ రాష్ట్రం పరిధిలోని అహ్మదాబాద్ నగరంలో జరిగిన ఘోర విమాన ప్రమాదమో కాదు ఈ మధ్య తరచుగా పలు విమానాలలో సాంకేతిక లోపాలు పదే పదే తలెత్తుతూ విమానాలను అత్యవసరంగా ఎమర్జెన్సీ ల్యాండింగ్ చేసే ప్రయత్నంలో అనేక ప్రమాదాలు తలెత్తుతుండటంతో విమానయానం అనేది ప్రస్తుతం మనుషుల ప్రాణాలతో చెలగాటమాడే ఓ తంతు కార్యక్రమంలా తయారు అయ్యింది అనే మాట సత్యదూరం కాదు.ఏమైనా ఇక నుంచి పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి గారు సెలవిచ్చినట్లు కలియుగం అంతానికి ఇలాంటి అత్యంత విషాధకరమైన,కడు దుఃఖభరితమైన విమానయాన ప్రమాదాలు ఒక విమాన ప్రయాణానికి తప్పని భాగ్యంగా నడుం బిగించాల్సిందే కానీ ప్రస్తుత పరిస్థితుల్లో విమానయానం అనేది యావత్తు మానవాళికి ఎంతో సాహసం,దుస్సాహసం,ధైర్యే సాహసలక్ష్మీ తరహాలో అధిక శ్రమ,విపరీత ఒత్తిడితో కూడిన ప్రక్రియగా అవతరించింది అనే మాట అక్షర సత్యం!

**పాఠకులు, విశ్లేషకులు, రచయితలు తమ రచనలు క్రింది చిరునామాకు గానీ సూర్య దినపత్రిక ఎడిటోరియల్ మెయిల్ ఐడికి గాని పంపవలసినదిగా మనవి మెయిల్ :**
**suryaeditpage@gmail.com**

SPR publications, Surya Soudha, Plot.No: 185, M.C.H. NO.258/1/185, siddi vinayaka nagar, Ayyappa Society Opp: Hi-Tech City, Hyderabad - 500 072.

# బిజినెస్

## న్యూజిలాండ్ విశ్వవిద్యాలయాల విద్యా ఖ్యాతి




విద్య న్యూజిలాండ్ మనపా కి టె అయో చీఫ్ ఎగ్జిక్యూటివ్ అమండా మాలు క్వాక్వారెల్లి సైమండ్స్ వరల్డ్ యూనివర్సిటీ ర్యాంకింగ్స్ 2026 యొక్క తాజా ఫలితాలను ప్రశంసించారు, దీని వలన న్యూజిలాండ్ ఇంగ్లీష్ మాట్లాడే ప్రపంచంలో మొదటి స్థానంలో మరియు దాని ఉన్నత విద్య యొక్క మొత్తం నాణ్యతకు ప్రపంచవ్యాప్తంగా ఐదవ స్థానంలో ఉంది.
ఏటా ప్రచురించబడే %ఝూ% ర్యాంకింగ్స్ ప్రపంచవ్యాప్తంగా 1,500 కంటే ఎక్కువ విశ్వవిద్యాలయాలను ఖ్యాతి, బోధన, పరిశోధన మరియు అంతర్జాతీయీకరణ వంటి రంగాలలో అంచనా వేస్తాయి. 2026 ఫలితాలలో న్యూజిలాండ్ విశ్వవిద్యాలయాలు విద్యా ఖ్యాతి, అధ్యాపకులకు ప్రశంసలు మరియు అంతర్జాతీయ విద్యార్థి సూచికలలో మెరుగుపడతాయి. కీలకమైన ఇంగ్లీష్ మాట్లాడే అధ్యయన గమ్యస్థానాలలో ఉపాధి ఫలితాల పరంగా న్యూజిలాండ్ కూడా ప్రపంచవ్యాప్తంగా అత్యధిక స్థానంలో ఉంది.
"మా విశ్వవిద్యాలయాలు అంతర్జాతీయ విద్యార్థులలో ఆకర్షణలో పెరుగుతూనే ఉండటంతో ఇది అద్భుతమైన ఫలితం. ఇది న్యూజిలాండ్ యొక్క అధిక-నాణ్యత మరియు స్వాగతించే అంతర్జాతీయ విద్యా గమ్యస్థానంగా స్థానాన్ని బలోపేతం చేస్తుంది. న్యూజిలాండ్ విశ్వవిద్యాలయాలన్నీ స్థిరత్వ పరిశోధన మరియు కార్యక్రమాలకు ఎంతో గౌరవించబడుతున్నాయి. న్యూజిలాండ్ విశ్వవిద్యాలయాల కోసం ఈ అద్భుతమైన ఫలితాన్ని మనం జరుపుకోవాలి, ఇది మా బోధన, పరిశోధన సిబ్బంది మరియు విద్యార్థుల అధిక సామర్థ్యాన్ని హైలైట్ చేస్తుంది. " శ్రీమతి మాలు చెప్పారు.

## కెనరా బ్యాంక్ 120వ వ్యవస్థాపక దినోత్సవం




బెంగళూరు భారతదేశంలోని అతిపెద్ద ప్రభుత్వ రంగ బ్యాంకులలో ఒకటైన కెనరా బ్యాంక్, కస్టమర్-కేంద్రీకృత ఆవిష్కరణ మరియు సమ్మిళిత బ్యాంకింగ్‌పై కొత్త దృష్టితో నేడు తన 120వ వ్యవస్థాపక దినోత్సవాన్ని జరుపుకుంటోంది. 1906లో స్థాపించబడిన ఈ బ్యాంక్, బలమైన వారసత్వం మరియు నమ్మకంతో భారతదేశ బ్యాంకింగ్ రంగానికి మార్గదర్శకులలో ఒకటిగా ఎదిగింది. , కెనరా బ్యాంక్ ఇటీవల అన్ని పొదుపు ఖాతాలలో కనీస బ్యాలెన్స్ అవసరాన్ని తొలగిస్తున్నట్లు ప్రకటించింది. ఈ ముఖ్యమైన చర్య ప్రతి కస్టమర్, వారి ఆర్థిక నేపథ్యంతో సంబంధం లేకుండా, కనీస బ్యాలెన్స్‌ను నిర్వహించాల్సిన భారం లేకుండా పొదుపు ఖాతాను యాక్సెస్ చేయగలరని మరియు నిర్వహించగలరని నిర్ధారిస్తుంది. దాని గణనీయమైన ఆర్థిక సామర్థ్యాన్ని ప్రదర్శిస్తూ, కెనరా బ్యాంక్ యొక్క ప్రపంచ వ్యాపారం 25 లక్షల కోట్లకు పైగా ఉంది.
ఈ సందర్భంగా, కెనరా బ్యాంక్ ఎండి సిఈఓ సత్యనారాయణ రాజు మాట్లాడుతూ , "నా హృదయం అపారమైన కృతజ్ఞతతో నిండిపోయింది. ఈ అద్భుతమైన మైలురాయి 12 కోట్లకు పైగా కస్టమర్ల శాశ్వత విశ్వాసానికి, మా వాటాదారుల దృఢమైన నిబద్ధతకు మరియు దేశవ్యాప్తంగా ఉన్న మా శ్రేయోభిలాషుల అచంచల మద్దతుకు నిదర్శనం. జూలై 1, 1906న మా వినయపూర్వకమైన ప్రారంభం నుండి నేటి వరకు - దేశవ్యాప్తంగా 9,800 కి పైగా శాఖలతో బలంగా ఉంది - మా ప్రయాణం నమ్మకం, కలిసికట్టుగా ఉండటం మరియు పరివర్తన అనే ప్రధాన విలువల ద్వారా నిర్వచించబడింది. మేము ఉద్దేశ్యం, ఆవిష్కరణ మరియు దేశ నిర్మాణం వైపు లోతైన బాధ్యతతో ముందుకు సాగుతున్నప్పుడు ఈ విలువలు మాకు స్ఫూర్తినిస్తూనే ఉన్నాయి." అన్నారు.

### మూడు కొత్త ఉత్పత్తులను ప్రారంభించిన క్యాస్ట్రోల్ ఇండియా




ముంబై, : ఆటోమోటివ్ మరియు ఇండస్ట్రియల్ లూబ్రికెంట్లలో అగ్రగామి అయిన క్యాస్ట్రోల్ ఇండియా లిమిటెడ్, తన ఆటో కేర్ ఉత్పత్తి పోర్ట్‌ఫోలియోను మూడు కొత్త లాంచ్‌లు, థ్రాటిల్ బాడీ క్లీనర్, ఫ్యూయల్ ఇంజెక్టర్ మరియు కార్బ్యురేటర్ క్లీనర్ మరియు బ్రేక్ క్లీనర్‌తో విస్తరించింది. దేశవ్యాప్తంగా ఉన్న ప్రొఫెషనల్ వర్క్‌షాప్‌లలో అధిక-నాణ్యత సేవ మరియు మరమ్మత్తును ప్రారంభించడంలో క్యాస్ట్రోల్ యొక్క నిబద్ధతను బలోపేతం చేస్తాయి.
"వర్క్‌షాప్‌లు మరియు టెక్నీషియన్లు అధిక-నాణ్యత వాహన సంరక్షణను అందించడంలో హృదయపూర్వకంగా ఉన్నారు" అని క్యాస్ట్రోల్ ఇండియా లిమిటెడ్‌లో మార్కెటింగ్ వైస్ ప్రెసిడెంట్ రోహిత్ తల్వార్ అన్నారు. "మా ఆటో కేర్ శ్రేణికి ఈ కొత్త చేర్పులతో, నేటి సవాలుతో కూడిన డ్రైవింగ్ మరియు రోడ్డు పరిస్థితులలో పనిచేసే వాహనాల అవసరాలను తీర్చడానికి రూపొందించిన ప్రొఫెషనల్-గ్రేడ్ పరిష్కారాలను మేము అందిస్తున్నాము. చురుకైన ఆటోమోటివ్ యజమానులు మరియు సేవా నిపుణులకు అవసరమైన వాటికి అనుగుణంగా మేము మా సమర్పణలను అభివృద్ధి చేస్తూనే ఉన్నాము: వారు విశ్వసించగల అధిక-నాణ్యత, ఉపయోగించడానికి సులభమైన నిర్వహణ పరిష్కారాలు." అని వివరించారు.

## భారత్‌లో అమెజాన్ ఫుల్‌ఫిల్‌మెంట్ సెంటర్స్



అమెజాన్ ఈరోజు తన పబ్లిక్ టూర్ ప్రోగ్రామ్, అమెజాన్ టూర్స్‌ను భారతదేశానికి విస్తరింపజేస్తున్నట్లు ప్రకటించింది. ఈ చొరవ ఆసక్తిగల సందర్శకులను అమెజాన్ యొక్క అత్యాధునిక ఫుల్‌ఫిల్‌మెంట్ కేంద్రాలలోకి అడుగుపెట్టమని ఆహ్వానిస్తుంది, అధునాతన సాంకేతికతలో ఒక ప్రత్యేకమైన సంగ్రహావలోకనం మరియు కస్టమర్ డెలివరీలకు శక్తినిచ్చే ప్రజలను కలిసే అవకాశాన్ని అందిస్తుంది. టోక్యోలో జరిగిన డెలివరింగ్ ది ఫ్యూచర్ ఈవెంట్ సందర్భంగా ఈ ప్రకటన చేయబడింది, ఇది కస్టమర్లు, విక్రేతలు, ఉద్యోగులు, సహచరులు మరియు కమ్యూనిటీలకు ప్రయోజనం చేకూర్చే అమెజాన్ ఆవిష్కరణలను ప్రదర్శిస్తుంది. "మేము భారతదేశంలోనే అత్యంత వేగవంతమైన, సురక్షితమైన మరియు అత్యంత విశ్వసనీయమైన కార్యకలాపాల నెట్‌వర్క్‌ను నిర్మించాము మరియు ఇప్పుడు ప్రజలు దీనిని ప్రత్యక్షంగా చూసే అవకాశాన్ని అందించడానికి మేము సంతోషిస్తున్నాము" అని ఆపరేషన్స్ ఇండియా మరియు ఆస్ట్రేలియా విపి అభినవ్ సింగ్ అన్నారు. "ఈ పర్యటనలు సందర్శకులకు సాంకేతికతను మరియు ప్రతిరోజూ మా కస్టమర్లకు అందించడానికి కలిసి పనిచేసే వ్యక్తులను తెరవెనుక వీక్షణను అందిస్తాయి." అన్నారు.

## రష్మిక మందన్న స్నాప్‌చాట్‌లో అరంగేట్రం!



మీరు మీ కళ్ళను దాచుకోలేని తార, రష్మిక మందన్న ప్రామాణికతతో కథలు, స్నాప్‌లు మరియు స్పాట్‌లైట్ ప్రపంచంలోకి ప్రవేశిస్తోంది.
"నేను ఎల్లప్పుడూ కొంచెం పచ్చిగా, కొంచెం వాస్తవంగా ఉండగలిగే స్థలాన్ని కోరుకున్నాను - మరియు ఇప్పుడు, నేను స్నాప్‌చాట్‌లో ఉన్నాను. తెరవెనుక క్షణాలు, చిన్న ఆనందాలు, తెలివితక్కువ విషయాలు మరియు మధ్యలో ఉన్న ప్రతిదాన్ని (నా సోషల్ మీడియా బృందం చేసే ముందు కూడా) పంచుకునే సమయం ఇది. మీరు దీన్ని చూస్తుంటే, చాలా ధన్యవాదాలు, మీరు ఇప్పటివరకు ప్రతిదానిలో అక్షరాలా భాగమయ్యారు మరియు మిమ్మల్ని ఇంకా ఎక్కువ సమయం తీసుకెళ్లడానికి నేను వేచి ఉండలేను. నేను త్వరలో మిమ్మల్ని కలుస్తాను, నా ప్రేమికులు, "అని రష్మిక మందన్న అన్నారు.

## విజయవాడలో మిచెలిన్ టైర్లు - సర్వీసెస్ స్టోర్



విజయవాడ మిచెలిన్, ప్రపంచవ్యాప్తంగా పేరొందిన టైర్ టెక్నాలజీ దిగ్గజం, విజయవాడలో సంఘ్వీ కార్ షాప్పేతో భాగస్వామ్యంలో తన మొదటి మిచెలిన్ టైర్స్ సర్వీసెస్ స్టోర్‌ను ప్రారంభించింది. ఇది కొచ్చి మరియు బెంగళూరు నగరాలలో ఇటీవల ప్రారంభించిన స్టోర్లను అనుసరించే ముందడుగుగా నిలిచింది. ఈ ప్రారంభంతో, దక్షిణ భారతదేశంలో మిచెలిన్ రిటైల్ ఉనికి మరింత బలోపేతం అయింది. ప్రస్తుతం మిచెలిన్‌కు బెంగళూరు, కొచ్చి మరియు విజయవాడలలో 15కు పైగా టచ్ పాయింట్లు ఉన్నాయి.మైలురాయి ఈవెంట్‌ను పురస్కరించుకుని మిచెలిన్ ఇండియా నేషనల్ సేల్స్ మేనేజర్ ప్రశాంత్ శర్మ మరియు సంఘ్వీ కార్ షాప్పే బృందం సంయుక్తంగా ఈ స్టోర్‌ను ప్రారంభించారు.

## సావధానంగా వ్యవహరించిన మదుపర్లు

### సూచీలు స్వల్ప లాభాల్లో ముగింపు



ముంబయి: దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు స్వల్ప లాభాల్లో ముగిశాయి. టారిఫ్‌ల కోసం ట్రంప్ విధించిన 90 రోజుల గడువు జులై 9తో ముగుస్తున్న నేపథ్యంలో మదుపర్లు అప్రమత్తత పాటించారు. దీంతో ఆసియా మార్కెట్లు సహా మన మార్కెట్లు కూడా ఓ మోస్తరు శ్రేణిలో కదలాడాయి. చివరికి ప్రధాన సూచీలైన సెన్సెక్స్, నిఫ్టీ స్వల్ప లాభాలకే పరిమితమయ్యాయి.
సెన్సెక్స్ ఉదయం 83,685.66 పాయింట్ల వద్ద (క్రితం ముగింపు 83,606.46) స్వల్ప లాభాల్లో ప్రారంభమైంది. ఇంట్రాడేలో 83,572.51- 83,874.29 పాయింట్ల మధ్య చలించింది. చివరికి 90.83 పాయింట్ల లాభంతో 83,697.29 వద్ద స్థిరపడింది. నిఫ్టీ 24.75 పాయింట్ల లాభంతో 25,541.80 వద్ద ముగిసింది. డాలరుతో రూపాయి మారకం విలువ 85.51గా ఉంది. సెన్సెక్స్ 30 సూచీలో బీఈఎల్, రిలయన్స్, ఏషియన్ పెయింట్స్, అల్ట్రాటెక్ సిమెంట్, కోటక్ మహీంద్రా బ్యాంక్ షేర్లు ప్రధానంగా లాభపడ్డాయి. యాక్సిస్ బ్యాంక్, ట్రెంట్, ఎటర్నల్, టెక్ మహీంద్రా, ఐసీఐసీఐ బ్యాంక్ నష్టాల్లో ముగిశాయి. అంతర్జాతీయ మార్కెట్‌లో బ్రెంట్ క్రూడ్ బ్యారెల్ ధర 66.71 డాలర్ల వద్ద కొనసాగుతుండగా.. బంగారం ఔన్సు 3,359 డాలర్ల వద్ద ట్రేడవుతోంది.

## లైటస్ స్టూడియోస్ ఎక్స్ఆర్ ఇండియా సీఈఓ గా సాయి రామకృష్ణ



హైదరాబాద్ : ఆవిష్కరణ-ఆధారిత వ్యాపార నమూనాకు ప్రసిద్ధి చెందిన లైటస్ టెక్నాలజీస్, తమ మీడియా,వినోద విభాగం, లైటస్ స్టూడియోస్ ఎక్స్ఆర్ ఇండియా ను అధికారికంగా ప్రారంభించినట్లు నేడు వెల్లడించింది. దీనితో పాటుగా సంగీత ఉత్పత్తి, పంపిణీ , కళాకారుల అనుసంధానితపై దృష్టి సారించిన శక్తివంతమైన నూతన విభాగం లైటస్ మ్యూజిక్‌ను కూడా ప్రారంభించింది. లైటస్ స్టూడియోస్ ఎక్స్ఆర్ ఇండియాకు చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ గా ఎం సాయి రామకృష్ణ (ఎస్ఆర్ కె) నాయకత్వం వహించనున్నారు.
"ఇది కేవలం స్టూడియో లేదా మ్యూజిక్ లేబుల్‌ను ప్రారంభించడం గురించి కాదు, డిజిటల్ యుగానికి వినోదాన్ని తిరిగి ఊహించుకోవడం గురించి" అని లైటస్ స్టూడియోస్ ఎక్స్ఆర్ ఇండియా సీఈఓ సాయిరామకృష్ణ ముదిగొండ అన్నారు. "లైటస్ మ్యూజిక్‌తో, సృజనాత్మకత, సాంకేతికత మరియు సాంస్కృతిక ఔచిత్యాన్ని మిళితం చేసే తదుపరి తరం ఆడియో పర్యావరణ వ్యవస్థకు మేము పునాది వేస్తున్నాము" అని అన్నారు.
"మేము మీడియా, వినోద రంగంలోకి వేగంగా విస్తరిస్తున్న వేళ, వివిధ రంగాలలో సాయి యొక్క నైపుణ్యం, నిరూపితమైన నాయకత్వం ఈ పరివర్తనకు నాయకత్వం వహించడానికి అతన్ని ఆదర్శవంతమైన ఎంపికగా చేస్తాయి" అని లైటస్ టెక్నాలజీస్ సీఈఓ ధర్మేష్ పాండ్యా అన్నారు.

## ఎస్బిఐ జనరల్ ఇన్సూరెన్స్ హాస్పిటల్ డైలీ క్యాష్ బెనిఫిట్ ప్లాన్

ముంబైబీ భారతదేశంలోని ప్రముఖ జనరల్ ఇన్సూరెన్స్ ప్రొవైడర్లలో ఒకటైన ఎస్బిఐ జనరల్ ఇన్సూరెన్స్, బిఎల్ ఎస్-ఈ-సర్వీసెస్ అనుబంధ సంస్థ అయిన స్టార్ఫిన్ ఇండియాతో భాగస్వామ్యం కుదుర్చుకుని తక్కువ ఆదాయ కుటుంబాల కోసం ఒక వినూత్నమైన హాస్పిటల్ డైలీ క్యాష్ బెనిఫిట్ ప్లాన్ను ప్రవేశపెట్టింది.
చికిత్స, మందులు మరియు కోలుకోవడంతో సంబంధం ఉన్న అధిక ఖర్చుల కారణంగా ఆసుపత్రిలో చేరే ఖర్చులు పొదుపుపై గణనీయంగా ప్రభావం చూపుతాయి. ఈ ఆర్థిక ఒత్తిడి తరచుగా ఆదాయ నష్టం మరియు ప్రయాణం, మందులు మరియు అటెండర్ కేర్ వంటి వారి జేబులో నుండి ఖర్చులతో ముడిపడి ఉంటుంది. ఈ ప్లాన్ కింద పాలసీదారులు అనారోగ్యం లేదా ప్రమాదాల కారణంగా ఆసుపత్రిలో ఉన్నప్పుడు స్థిరమైన రోజువారీ నగదు ప్రయోజనాన్ని పొందుతారు,
ఎస్బిఐ %×% జనరల్ ఇన్సూరెన్స్‌లో ఎమర్జింగ్ బిజినెస్ లైన్స్ బిజినెస్ హెడ్ ప్రియా కుమార్ మాట్లాడుతూ, "ఆసుపత్రిలో చేరినప్పుడు సకాలంలో ఆర్థిక సహాయం పొందడం దుర్బల కుటుంబాలకు గణనీయమైన మార్పును కలిగిస్తుంది. నిజమైన క్లెయిమ్లను సకాలంలో పరిష్కరించడం, మోసాన్ని నిరోధించడం మరియు సమర్థవంతమైన ఫిర్యాదుల పరిష్కార విధానాలను ఏర్పాటు చేయడం మరియు అవసరమైన సమయంలో అర్థవంతమైన ప్రభావాన్ని సృష్టించే వెనుకబడిన వర్గాల ఆర్థిక స్థితిస్థాపకతను బలోపేతం చేయడం అనే ఐఆర్ డిఏఐ లక్ష్యం కారణంగా స్టార్ఫిన్ ఇండియాతో మా సహకారం సకాలంలో ఉంది.
అన్నారు.

## టాప్ 3 ప్రాధాన్యతలలో 95% భారతీయ కంపెనీలు

న్యూఢిల్లీ :ఆర్థిక మరియు భౌగోళిక రాజకీయ అల్లకల్లోలం మధ్య, బోస్టన్ కన్సల్టింగ్ గ్రూప్ నుండి వచ్చిన కొత్త నివేదిక ఆవిష్కరణ స్థితిస్థాపకత అనేది అధిక పనితీరు గల సంస్థల యొక్క నిర్వచించే లక్షణం అని వెల్లడిస్తుంది. మోస్ట్ ఇన్నోవేటివ్ కంపెనీలు 2025: ఇన్ డిస్రప్టివ్ టైమ్స్, ది రెసిలెంట్ విన్ అనే శీర్షికతో కూడిన ఈ నివేదిక, రెండు దశాబ్దాల బోస్టన్ కన్సల్టింగ్ గ్రూప్ ఆవిష్కరణ పరిశోధన నుండి అంతర్దృష్టులను అన్వేషిస్తుంది.
"ప్రతికూల పరిస్థితులలో కూడా ఆవిష్కరణలు చేయగల సామర్థ్యం అసాధారణమైన కంపెనీలను మిగిలిన వాటి నుండి వేరు చేస్తుంది" అని బోస్టన్ కన్సల్టింగ్ గ్రూప్ మేనేజింగ్ డైరెక్టర్ మరియు సీనియర్ భాగస్వామి మరియు నివేదిక యొక్క సహ రచయిత జస్టిన్ మ్యాన్లీ అన్నారు. "ఆర్ అండ్ డి ఖర్చు మాత్రమే సరిపోదు. అనిశ్చితిని అవకాశంగా మార్చడానికి సరైన చొరవలు మరియు సామర్థ్యాలలో పెట్టుబడి పెట్టడం చాలా ముఖ్యం." అన్నారు.
చైనా %డ% భారతదేశం ఆవిష్కరణ ప్రాధాన్యతలో ముందంజలో ఉన్నాయి, దాని ప్రతివాదులలో 95% మంది 2024లో ఆవిష్కరణలను మొదటి మూడు ప్రాధాన్యతగా నివేదించారు - భారతదేశం తప్ప మరే ఇతర ప్రాంతం కంటే ఇది ఎక్కువ, ఇది కూడా 95% వద్ద వచ్చింది. 2005లో, %దీజ+% యొక్క టాప్ 50 ర్యాంకింగ్‌లో ఏ చైనీస్ కంపెనీ కూడా కనిపించలేదు.

## సెబీకి వేక్‌ఫిట్ ఇన్నోవేషన్స్ డీఆర్‌హెచ్‌పీ సమర్పణ

రెడ్‌సీర్ నివేదిక ప్రకారం 2024 ఆర్థిక సంవత్సరంలో ఆదాయంపరంగా భారత్‌లో అతి పెద్ద డీ2సీ హోమ్, ఫర్నిషింగ్స్ కంపెనీ అయిన వేక్‌ఫిట్ ఇన్నోవేషన్స్ లిమిటెడ్ తమ ఇనీషియల్ పబ్లిక్ ఆఫరింగ్ (ఐపీవో)కి సంబంధించి మార్కెట్ల నియంత్రణ సంస్థ సెబీకి ముసాయిదా ప్రాస్పెక్టస్ (డీఆర్‌హెచ్‌పీ)ను సమర్పించింది. దీని ప్రకారం రూ. 468.2 కోట్ల విలువ చేసే షేర్లను తాజాగా జారీ చేయనుండగా, సెల్లింగ్ షేర్‌హోల్డర్లు 5.84 కోట్ల షేర్లను ఆఫర్ ఫర్ సేల్ (ఓఎఫ్ఎస్) విధానంలో విక్రయించనున్నారు.
ఓఎఫ్ఎస్‌లో భాగంగా ప్రమోటర్లయిన అంకిత్ గర్గ్, చైతన్య రామలింగెగౌడ, ఇతర సెల్లింగ్ షేర్‌హోల్డర్లయిన నితికా గోయెల్, పీక్ 15పార్ట్‌నర్స్ ఇన్వెస్ట్‌మెంట్స్ 6 రెడ్‌వుడ్ ట్రస్ట్, వెర్లిన్వెస్ట్ ఎస్ ఏ పాయ్ గ్లోబల్ ఇండియా ఫండ్ 1 ఎల్ ఎల్‌పి , ఇన్వెస్ట్‌కార్ప్ గ్రోత్ ఈక్విటీ ఫండ్, ఇన్వెస్ట్‌కార్ప్ గ్రోత్ ఆపర్చూనిటీ ఫండ్, పారామార్క్ కేబీ ఫండ్ %×% షేర్లను విక్రయించనున్నాయి.
యాక్సిస్ క్యాపిటల్, ఐఐఎఫ్ఎల్ క్యాపిటల్ సర్వీసెస్, నొమురా ఫైనాన్షియల్ అడ్వైజరీ అండ్ సెక్యూరిటీస్ (ఇండియా) ఈ ఇష్యూకి బుక్ రన్నింగ్ లీడ్ మేనేజర్లుగా వ్యవహరిస్తున్నాయి.

## ఐసీఐసీఐ ప్రుడెన్షియల్ లైఫ్ మార్కెట్ ఆధారిత పథకం

ముంబై: దీర్ఘకాలంలో సంపదను పెంపొందించుకోవడంలో కస్టమర్లకు తోడ్పాటు అందించే లక్ష్యంతో ఐసీఐసీఐ ప్రుడెన్షియల్ లైఫ్ ఇన్సూరెన్స్ సంస్థ కొత్తగా ఐసీఐసీఐ ప్రు స్మార్ట్ ఇన్సూరెన్స్ ప్లాన్ ప్లస్ పేరిట మార్కెట్ ఆధారిత పథకాన్ని ప్రవేశపెట్టింది.
నెలకు కేవలం రూ. 1,000 ప్రీమియంతో ఈ ప్రోడక్టును కొనుగోలు చేయొచ్చు. యువ కస్టమర్లు ఒక క్రమపద్ధతిలో ఇన్వెస్ట్ చేసేందుకు, దీర్ఘకాలిక ఆర్థిక లక్ష్యాలను సాధించుకునేందుకు ఇది తోడ్పడుతుంది. లైఫ్ కవరేజీ కూడా ఉండటం వల్ల, ఏదైనా అనుకోనిది జరిగితే కుటుంబానికి ఆర్థిక భద్రత కల్పిస్తుంది.
ఐసీఐసీఐ ప్రు స్మార్ట్ ఇన్సూరెన్స్ ప్లస్ అనేది కస్టమర్లు ఎంచుకునేందుకు 25 ఫండ్స్ శ్రేణిని, నాలుగు పోర్ట్‌ఫోలియో వ్యూహాలను అందిస్తుంది. అలాగే, ఎటువంటి వ్యయాలు, పన్నులపరమైన భారం ప్రభావాలు లేకుండా ఒక ఫండ్ నుంచి మరో ఫండ్‌కి మారడం ద్వారా కస్టమర్లు తమ అసెట్ అలోకేషన్‌ను మెరుగుపర్చుకోవచ్చు.
లైఫ్ కవరేజీ రూపంలో కస్టమర్లకు ఈ పథకం ఆర్థిక భద్రతను కూడా అందిస్తుంది.మారుతున్న కస్టమర్ల అవసరాలను తీర్చే పథకాలను రూపొందించడంపై మేము మరింతగా దృష్టి పెడుతున్నామనడానికి ఈ పథకం ఆవిష్కరణే నిదర్శనంగా నిలుస్తుంది. కస్టమర్లు తమ వెసులుబాటును బట్టి స్పష్టతతో, నిశ్చింతగా తమ భవిష్యత్తు కోసం తమ పంథాను బట్టి ప్లాన్ చేసుకునేందుకు ఇదొక తక్కువ వ్యయాలతో కూడుకున్న సాధనంగా ఉపయోగపడగలదు" అని ఐసీఐసీఐ ప్రుడెన్షియల్ లైఫ్ ఇన్సూరెన్స్ చీఫ్ ప్రోడక్ట్ అండ్ డిస్ట్రిబ్యూషన్ ఆఫీసర్ . అమిత్ పల్టా తెలిపారు. ఐసిఐసిఐ ప్రుడెన్షియల్ లైఫ్ ఇన్సూరెన్స్ కంపెనీ లిమిటెడ్‌ను బ్యాంక్ లిమిటెడ్ మరియు ప్రుడెన్షియల్ కార్పొరేషన్ హోల్డింగ్స్ లిమిటెడ్ ప్రమోట్ చేస్తున్నాయి. ఈ కంపెనీ 2001 ఆర్థిక సంవత్సరంలో తన కార్యకలాపాలను ప్రారంభించింది మరియు రిటైల్ వెయిటెడ్ రిసీవ్డ్ ప్రీమియం ఆధారంగా భారతదేశంలోని అగ్రశ్రేణి ప్రైవేట్ రంగ జీవిత బీమా కంపెనీలలో స్థిరంగా ఒకటిగా ఉంది. ఈ కంపెనీ ప్రొటెక్షన్ మరియు సేవింగ్స్ విభాగంలో కస్టమర్ల వివిధ జీవిత దశ అవసరాలకు సరిపోయే ఉత్పత్తులను అందిస్తుంది, ఇది వారి కుటుంబాలకు ఆర్థిక భద్రతా వలయాన్ని అందించడానికి మరియు వారి దీర్ఘకాలిక ఆర్థిక లక్ష్యాలను సాధించడానికి వీలు కల్పిస్తుంది. మార్చి 31, 2025 నాటికి, కంపెనీకి రూ. 3.09 లక్షల కోట్ల ఓయుఎం మరియు మొత్తం 39.43 లక్షల కోట్ల ఇన్-ఫోర్స్ సమ్ అష్యూర్డ్ ఉంది, 9 కోట్లకు పైగా జీవితాలు కవర్

## సెబీకి డీఆర్‌హెచ్‌పీ సమర్పించిన క్యూర్‌ఫుడ్స్




ఇంటర్నెట్ ఆధారిత మల్టీ-బ్రాండ్ ఫుడ్ సేవల కంపెనీ క్యూర్‌ఫుడ్స్ ఇండియా లిమిటెడ్ తమ ఇనీషియల్ పబ్లిక్ ఆఫరింగ్‌కి సంబంధించి మార్కెట్ల నియంత్రణ సంస్థ సెబీకి ముసాయిదా ప్రాస్పెక్టస్‌ను (డీఆర్‌హెచ్‌పీ) సమర్పించింది. 2025 మార్చి 31 నాటికి గణాంకాల ప్రకారం 2024 ఆర్థిక సంవత్సరంలో ఆదాయంపరంగా రెండో అతి పెద్ద డిజిటల్ ఫస్ట్ ఫుడ్ సేవల సంస్థగా క్యూర్‌ఫుడ్స్ నిల్చింది.
పబ్లిక్ ఆఫర్ కింద కంపెనీ రూ. 800 కోట్ల వరకు విలువ చేసే షేర్లను తాజాగా జారీ చేయనుండగా, 4,85,37,599 వరకు ఈక్విటీ షేర్లను సెల్లింగ్ షేర్‌హోల్డర్లు, ఆఫర్ ఫర్ సేల్ (ఓఎఫ్ఎస్) విధానంలో విక్రయించనున్నారు.
ఒక్కో షేరు ముఖ విలువ రూ. 1గా ఉంటుంది.
సెల్లింగ్ షేర్‌హోల్డర్లయిన ఐరన్ పిల్లర్ పీసీసీ 1,90,88,670 వరకు షేర్లను, క్రిమ్సన్ వింటర్ లిమిటెడ్ 97,59,660 వరకు, యాక్సెల్ ఇండియా 5(మారిషస్) 45,75,330 వరకు, చిరాటే వెంచర్స్ ఇండియా ఫండ్ 4 36,66,020 వరకు, గ్లోబల్ ఈకామర్స్ కన్సాలిడేషన్ ఫండ్ 35,24,213 వరకు, చిరాటే వెంచర్స్ మాస్టర్ ఫండ్ 4 27,90,619 వరకు, ఆల్టీరియా క్యాపిటల్ ఫండ్ 2%-% స్కీమ్ 1 సంస్థ 14,31,150 వరకు, క్యూర్‌ఫిట్ హెల్త్‌కేర్ ప్రైవేట్ లిమిటెడ్ 12,81,510 వరకు, శ్రీపాద్ శ్రీకృష్ణ నాదకర్ణి 11,54,490 వరకు హొరైజన్ టెక్నో 9,30,900 వరకు, జెఫిర్ పీకాక్ ఇండియా గ్రోత్ ఫండ్ 3,35,037 వరకు షేర్లను విక్రయించనున్నాయి.

## జూన్ లో 51,769 మహీంద్రా ట్రాక్టర్ల విక్రయం




ముంబై : మహీంద్రా గ్రూప్‌లో భాగమైన మహీంద్రా %డ% మహీంద్రా లిమిటెడ్ వ్యవసాయ పరికరాల వ్యాపారం జూన్ 2025కి ట్రాక్టర్ అమ్మకాల సంఖ్యలను ప్రకటించింది. జూన్ 2025లో దేశీయ అమ్మకాలు 51,769 యూనిట్లుగా ఉన్నాయి, జూన్ 2024లో 45,888 యూనిట్లుగా ఉన్నాయి, ఇది సంవత్సరానికి 13% వృద్ధిని ప్రతిబింబిస్తుంది.
పనితీరుపై వ్యాఖ్యానిస్తూ, మహీంద్రా %డ% మహీంద్రా లిమిటెడ్, ఫార్మ్ ఎక్విప్‌మెంట్ బిజినెస్ ప్రెసిడెంట్ - వీజయ్ నక్రా మాట్లాడుతూ, "మేము జూన్ 2025లో దేశీయ మార్కెట్లో 51,769 ట్రాక్టర్లను విక్రయించాము, ఇది గత సంవత్సరం కంటే 13% వృద్ధి. జూన్ 2025లో పరిశ్రమ వృద్ధిని నమోదు చేసింది, ప్రధానంగా రబీ పంట కోత నుండి నగదు ప్రవాహం మరియు చాలా ప్రాంతాలలో రుతుపవనాలు విస్తృతంగా రావడం ద్వారా ఇది జరిగింది. అన్నారు.

## పేటిఎం రియల్-టైమ్ బ్యాలెన్స్ డిస్ప్లే




భారతదేశంలోని ప్రముఖ చెల్లింపులు మరియు ఆర్థిక సేవల పంపిణీ సంస్థ మరియు మొబైల్ చెల్లింపులు, క్యూఆర్ కోడ్‌లు మరియు సౌండ్‌బాక్స్ పేటిఎంయాప్‌లో యుపిఐ కోసం లింక్ చేయబడిన బహుళ బ్యాంక్ ఖాతాలను కలిగి ఉన్న వినియోగదారులు మాన్యువల్ జోడింపు లేదా యాప్‌లను మార్చాల్సిన అవసరం లేకుండా ఒకే చోట వారి మొత్తం బ్యాంక్ ఖాతా బ్యాలెన్స్‌ను వీక్షించడానికి వీలు కల్పిస్తుంది.
పేటిఎంప్రతినిధి మాట్లాడుతూ, "నిరంతర ఆవిష్కరణల ద్వారా ఆర్థిక నిర్వహణను సరళీకృతం చేయడంలో మేము నమ్ముతున్నాము. టోటల్ బ్యాలెన్స్ వ్యూతో, పేటిఎం యాప్‌లో యుపిఐ కోసం బహుళ బ్యాంక్ ఖాతాలను లింక్ చేసిన వినియోగదారులు మొత్తం మరియు వ్యక్తిగత బ్యాంక్ బ్యాలెన్స్‌లను సులభంగా తనిఖీ చేయవచ్చు. ఇది ఖర్చులను ట్రాక్ చేయడం, ఖర్చులను ప్లాన్ చేయడం, పొదుపులను నిర్వహించడం మరియు సమాచారంతో కూడిన ఆర్థిక నిర్ణయాలు తీసుకోవడం సులభతరం చేస్తుంది." అన్నారు.

## ఏఐ కోసం జతకలసిన హెచ్ సిఎల్ టెక్ -ఓపెన్ ఏఐ




ప్రముఖ గ్లోబల్ టెక్నాలజీ కంపెనీ హెచ్ సిఎల్ టెక్ ప్రముఖ ఏఐ పరిశోధన మరియు విస్తరణ సంస్థ ఓపెన్ ఏఐ తో బహుళ-సంవత్సరాల వ్యూహాత్మక సహకారాన్ని ప్రకటించింది, ఇదిఓపెన్ ఏఐ కి మొదటి వ్యూహాత్మక సేవల భాగస్వాములలో ఒకటిగా పెద్ద-స్థాయి ఎంటర్‌ప్రైజ్ ఏఐ పరివర్తనను నడిపించడానికి ఉద్దేశించబడింది.
ఓపెన్ ఏఐ గ్లోబల్ చీఫ్ టెక్నాలజీ ఆఫీసర్ మరియు ఎకోసిస్టమ్స్ హెడ్ విజయ్ గుంటూరు మాట్లాడుతూ, "జనరేటివ్ ఏఐ ఫౌండేషన్ మోడల్‌లలో గ్లోబల్ లీడర్ ఓపెన్ ఏఐ తో కలిసి పనిచేయడం మాకు గౌరవంగా ఉంది. ఈ సహకారం గ్లోబల్ 2000 ఎంటర్‌ప్రైజెస్‌లను పరివర్తనాత్మక ఏఐపరిష్కారాలతో సాధికారపరచడానికి మా నిబద్ధతను నొక్కి చెబుతుంది. ఇది ఓపెన్ ఏఐ బలమైన ఇంజనీరింగ్ వారసత్వాన్ని పునరుద్ఘాటిస్తుంది మరియు ఓపెన్ ఏఐ ఆవిష్కరణ స్ఫూర్తితో సమలేఖనం చేస్తుంది. కలిసి, మేము ప్రపంచ స్థాయిలో మా సమర్పణలు మరియు కార్యకలాపాలలో ఏఐ-ఆధారిత పరివర్తన యొక్క కొత్త యుగాన్ని నడుపుతున్నాము."

## ఒప్పో ఇండియా 'లైవ్ ది ఆవారా లైఫ్' ప్రచారం




, ఇప్పో ఇండియా జూలై 3న 'లైవ్ ది ఆవారా లైఫ్' ప్రచారం కింద తన సరికొత్త బ్రాండ్ చిత్రంతో దాని రెనో 14 సిరీస్ ప్రారంభానికి వైబ్ - మరియు కౌంట్‌డౌన్ - సెట్ చేసింది. రణబీర్ కపూర్ తన "ఆవారా గ్యాంగ్" - సిద్ధాంత్ చతుర్వేది, ఇషాన్ ఖట్టర్ మరియు పూజా హెగ్డే - అనే పేరును తొలగించి అభిమానులను ఆటపట్టించిన తర్వాత - ఒప్పో ఇండియా ఇప్పుడు పూర్తి కథను ఆవిష్కరించింది మరియు ఇది ఆకస్మికత, స్నేహం మరియు తిరిగి కనుగొనడం యొక్క ఆనందకరమైన ప్రయాణం. క్షణంలో జీవించడం అనే రెనో తత్వశాస్త్రంలో పాతుకుపోయిన ఈ ప్రచారం, రెనో14 సిరీస్‌ను అంతిమ ప్రయాణ సహచరుడిగా ఉంచుతుంది - నశ్వరమైన అనుభవాలను సంగ్రహించడం మరియు వాటిని మరపురాని జ్ఞాపకాలుగా మార్చడం. ఈ వినోదభరితమైన సాహసయాత్రలో, సిద్ధాంత్, ఇషాన్ మరియు పూజ తమ దినచర్య జీవితాలను విడిచిపెట్టి, మరచిపోయిన కలలను మరియు కొత్త ప్రారంభాలను వెంబడిస్తూ రోడ్డుపైకి వస్తారు.

## బర్గర్ సింగ్ ₹24 లక్షల ఫ్రాంచైజీ అవకాశాలు ప్రారంభం



బర్గర్ సింగ్, భారతదేశపు ప్రముఖ దేశీయ బర్గర్ చైన్, కొత్త కో-ఇన్వెస్ట్‌మెంట్ ఫ్రాంచైజీ మోడల్‌ను ప్రకటించింది. కేవలం ₹24 లక్షల పెట్టుబడితో వ్యాపారవేత్తలు పూర్తి స్థాయి డైన్-ఇన్ ఔట్‌లెట్‌ను ప్రారంభించవచ్చు. బ్రాండ్ అందించే ₹20 లక్షల సహ-పెట్టుబడి ద్వారా పెట్టుబడిదారుల భారం తగ్గుతుంది. ప్రస్తుతం 80 నగరాల్లో 180ం ఔట్‌లెట్లు కలిగిన బర్గర్ సింగ్, తదుపరి దృష్టిని ఆంధ్రప్రదేశ్, తెలంగాణ నగరాలపై పెట్టింది. ఈ మోడల్ ద్వారా రాబోయే 3 నెలల్లో 50 ఔట్‌లెట్లను ప్రారంభించాలనే లక్ష్యంతో ఉంది.ఈ మోడల్ నేరుగా నిర్వహణలో పాల్గొనదలచినవారిని లక్ష్యంగా చేసుకుని రూపొందించబడింది. 250%-%350 చ.అ. విస్తీర్ణంలో 16%-%20 సీట్లు కలిగిన ఔట్‌లెట్లకు అనుకూలంగా ఉంటుంది. స్థల ఎంపిక, శిక్షణ, సిబ్బంది నియామకం వంటి మద్దతుతో పాటు 20%-%24 నెలల్లో పెట్టుబడి తిరిగి వచ్చే అవకాశం ఉంది. ఖరీదైన బిజినెస్ కోర్సులకు ప్రత్యామ్నాయంగా, చేతి పని నేర్చుకుంటూ స్కేలబుల్ వ్యాపారం నిర్మించాలనుకునే నిర్వాహకులకు ఇది శ్రేష్ఠ వేదికగా నిలుస్తుంది.

# దండకారణ్యంలో మరో ఎన్‌కౌంటర్
## ఇద్దరు మావోయిస్టులు మృతి

కంధమాల్‌: ఒడిశా దండకారణ్యంలో మరోసారి ఎన్‌కౌంటర్ కలకలం రేపింది. భద్రతా బలగాలు, మావోయిస్టులకు జరిగిన ఎదురుకాల్పుల్లో ఒక మావోయిస్టు పార్టీ ఏరియా కమిటీ సభ్యుడితో సహా పార్టీ సభ్యుడు మృతి చెందినట్టుగా తెలిసింది. ఈ ఘటన కంధమల్ జిల్లా లో సోమవారం రోజున జరిగిందని తెలిసింది. ఒడిశా రాష్ట్రం కంధమల్ జిల్లా పోలీస్ స్టేషన్ పరిధిలోని సుఖాలద గ్రామ సమీపంలోని అటవీ ప్రాంతంలో సెర్చింగ్ ఆపరేషన్ నిర్వహిస్తున్న భద్రతా దళాలకు మావోయిస్టులు తారాసపడ్డారు. తప్పించుకునే ప్రయత్నంలో మావోయిస్టులు భద్రతా బలగాలపై కాల్పులు జరిపారు. వెంటనే అప్రమత్తమైన భద్రతా దళాలు ఎదురుకాల్పును ప్రారంభించారు. ఘటనా స్థలం నుంచి భారీగా పోలీసులు మందుగుండు సామాగ్రి, రైఫిళ్లు, పిస్టోల్‌ను స్వాధీనం చేసుకున్నారు. మృతి చెందిన ఇద్దరు మావోయిస్టులు చందన్, మంకుగా గుర్తించారు. ఈ ప్రాంతంలో సోదాలు కొనసాగుతున్నాయని పోలీసు వర్గాలు ధృవీకరిస్తున్నాయి. భద్రతా సిబ్బంది దట్టమైన అడవిని జల్లెడపడుతున్నారు. మృతిచెందిన మావోయిస్టులు గతంలో హింసాత్మక కార్యకలాపాలలో పాల్గొన్నారని చెబుతున్నారు. మావోయిస్టుల నిర్మూలన ఈ ప్రాంతంలో తీవ్రవాద ప్రభావాన్ని అరికట్టే దిశగా ఒక ముఖ్యమైన అడుగుగా భావిస్తున్నారు. ఆపరేషన్‌ను ఖచ్చితత్వంతో, ధైర్యంగా నిర్వహించినందుకు ఒడిశా డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ యోగేష్ బహదూర్ ఖురానియా ఎస్పీ హరీష్ బిసి, డివిఎఫ్ బృందాన్ని అభినందించారు.



# ట్రంప్ మాటలు ఉత్తివే..

■ భారత్-పాక్ మధ్య యుద్ధాన్ని ఆపడంలో అమెరికా పాత్రలేదు ■ ఆ దేశ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మాటలు సరికాదు ■ ఫోన్ సంభాషణ వేళ నేను అక్కడే ఉన్నా
■ ఐరాసలో భారత విదేశాంగ మంత్రి జైశంకర్



ఢిల్లీ: వాణిజ్య ఒప్పందాన్ని చూపి.. భారత్-పాక్ మధ్య యుద్ధాన్ని ఆపానని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ చేసుకుంటున్న ప్రచారాన్ని భారత విదేశాంగ మంత్రి జైశంకర్ కొట్టి పడేశారు. ఐరాసలో జరిగిన ఓ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ.. ట్రంప్ చెప్తున్న మాటలన్నీ ఉత్తివే అని అమెరికా ఉపాధ్యక్షుడు వాన్స్, ప్రధాని మోదీతో చర్చలు జరిపేటప్పుడు తాను మోదీ పక్కనే ఉన్నానని తెలిపారు. కాల్‌లో వాన్స్ పాక్..భారత్‌పై పెద్ద ఎత్తున దాడి చేసే అవకాశం ఉందని చెప్పారని.. కానీ మోదీ ఆయన మాటలను పట్టించుకోలేదని పేర్కొన్నారు. పాక్..భారత్‌పై దాడి చేస్తే.. దానికి దీటుగా ఎదురు దాడులు చేస్తామని వాన్స్‌తో మోదీ చెప్పారని అన్నారు. అనంతరం పాక్ చేసిన దాడులను భారత సైన్యం ఎంతో అవలీలగా తిప్పికొట్టిందని తెలిపారు. అమెరికా-భారత్ మధ్య జరుగుతున్న వాణిజ్య చర్చలపై పాక్‌తో నెలకొన్న ఉద్రిక్తతల ప్రభావం ఏమాత్రం లేదని స్పష్టం చేశారు.

భారత్ ఎప్పటికీ అణ్వస్త్ర బెదిరింపులకు లొంగదని జైశంకర్ పేర్కొన్నారు. పాక్ అణ్వాయుధ బ్లాక్‌మెయిల్స్‌కు లొంగకుండా భారత సైన్యం ఆపరేషన్ సిందూర్ తో ఉగ్రవాదులకు తగిన బుద్ధి చెప్పిందని అన్నారు. పాక్ కారణంగా దేశం ఇటీవల వం-సగా ఉగ్రదాడులను ఎదుర్కోవాల్సి వచ్చిందని విమర్శించారు. పహల్గాం ఉగ్రదాడిని ఆర్థిక యుద్ధ చర్యగా అభివర్ణించారు. జమ్మూకశ్మీర్ అభివృద్ధి చెందడాన్ని చూడలేకే అక్కడ పర్యాటకాన్ని దెబ్బతీయాలనే కుట్రతో ఉగ్రవాదులు పహల్గాం దాడికి పాల్పడ్డారని అన్నారు. అటువంటి ఉగ్రవాదులను పాక్ పోషిస్తూ.. వారికి ఆర్థిక సహాయం అందిస్తోందని మండిపడ్డారు. ఐక్యరాజ్య సమితి ఆంక్షల జాబితాలోని కరడుగట్టిన ఉగ్రవాదులంతా పాకిస్థాన్‌లోనే ఉన్నారని.. పట్టపగలే ఆ దేశంలోని పెద్దపెద్ద నగరాల నుంచే కార్యకలాపాలు నిర్వహిస్తున్నారని జైశంకర్ అన్నారు. ఉగ్రవాదులు ఎక్కడ ఉంటారో.. ఏ చర్యలకు ఒడిగడుతున్నారో తెలుసని పేర్కొన్నారు. పాక్ ఆర్మీ సరిహద్దు ఉగ్రవాదంలో పీకల్లోతు కూరుకుపోయిందని తెలిపారు. ఉగ్రవాదులు, వారికి సహకరించే ప్రభుత్వాలకు భారత్ తగిన శిక్ష విధిస్తుందని అన్నారు. భారత్- పాక్ మధ్య ఉద్రిక్తతల విషయంలో ప్రపంచ దేశాలు ఆందోళన వ్యక్తంచేసినప్పటికీ దాయాది దేశం భారత్‌కు వ్యతిరేకంగా చర్యలు తీసుకుంటుంటే చూస్తూ ఊరుకోమని హెచ్చరించారు. దేశ ప్రజలను రక్షించుకోవడానికి మోదీ ప్రభుత్వం ఎంత దూరమైనా వెళ్లేందుకు సిద్ధంగా ఉందన్నారు

# రైల్వన్' సూపర్ యాప్ లాంఛ్

**ఇకపై అన్ని రైల్వే సర్వీసులు ఒకే చోట - ఆండ్రాయిడ్, ఐవోఎస్ యూజర్లు అందరికీ అందుబాటులోకి**



న్యూఢిల్లీ : రైలు ప్రయాణికులకు గుడ్ న్యూస్. రైల్వేకు సంబంధించిన అన్ని సేవలూ ఒకేచోట అందించే 'రైల్ వన్ సూపర్ యాప్' ఇప్పుడు అందుబాటులోకి వచ్చింది. తొలుత 'స్వరైల్' పేరిట ఈ యాప్‌ను రైల్వేశాఖ పరీక్షించింది. అయితే తాజాగా దీనిని 'రైల్‌వన్' పేరిట పౌరులందరికీ అందుబాటులోకి తీసుకొచ్చింది. దీని సాయంతో రిజర్వ్‌డ్/అన్‌రిజర్వ్‌డ్ టికెట్లు, ప్లాట్‌ఫామ్ టికెట్లు, రైళ్ల ఎంక్వైరీ, పీఎన్‌ఆర్, ప్రయాణ ప్రణాళిక, రైల్ మదద్, ఫుడ్ ఆన్ ట్రైన్ మొదలైన సేవలు పొందవచ్చు. ఆండ్రాయిడ్, ఐఓఎస్ యూజర్లు అందరూ ఈ సూపర్ యాప్ను డౌన్‌లోడ్ చేసుకోవచ్చు.

**అన్ని సేవలు ఒకే చోటకు**

ఇన్నాళ్లు రైల్వేలకు సంబంధించిన సేవలు వేర్వేరు ప్లాట్ఫారమ్లో అందుబాటులో ఉండేవి. దీని వల్ల రైలు ప్రయాణికులు చాలా యాప్స్ లేదా ఆన్లైన్ ప్లాట్ఫామ్స్ చూడాల్సి వచ్చేంది. ఈ అసౌకర్యాన్ని తొలగించేందుకే, అన్ని సేవలు ఒకే దగ్గర లభించేలా రైల్వే ఈ సూపర్ యాప్ను తీసుకొచ్చింది. ఇకపై మరిన్ని సేవలను ఇందులో జోడించే అవకాశం ఉంది. ఈ రైల్వన్ యాప్‌ను సెంటర్ ఫర్ రైల్వే ఇన్ఫర్మేషన్ సిస్టమ్ అభివృద్ధి చేసింది. కనుక సీఆర్ఐఎస్ వార్షికోత్సవం సందర్భంగా రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్ ఈ యాప్ను లాంచ్ చేశారు.సింగిల్ సైన్-ఇన్

ఈ సూపర్ యాప్లో సింగిల్ సైన్-ఇన్ ఆప్షన్ ఉంటుంది. కనుక యూజర్లు ఎక్కువ పాస్వర్డ్లు గుర్తుంచుకోవాల్సిన అవసరం తప్పుతుంది. రైల్వన్ యాప్ డౌన్లోడ్ చేసుకున్న తర్వాత 'రైల్ కనెక్ట్' లేదా ' యుటిసన్ మొబైల్ ' యాప్లకు సంబంధించిన ప్రస్తుత యూజర్ ఐడీతో మీరు నేరుగా లాగిన్ కావచ్చు. ఇంతకు ముందు వీటి కోసం వేర్వేరు యూజర్ ఐడీలు, పాస్వర్డ్లు ఎంటర్ చేయాల్సి ఉండేది. కానీ సూపర్ యాప్తో ఈ అనవసర పనిభారం తప్పుతుంది. ఈ రైల్వన్ యాప్లో ఆర్-వాలెట్ (రైల్వే ఈ-వాలెట్) సౌకర్యం కల్పించారు. అంతేకాదు మీరు ఎంపిన్ బయోమెట్రిక్ లాగిన్ కావడానికి కూడా అవకాశం ఇందులో ఉంటుంది. కొత్త యూజర్లు ఈ యాప్లో ఈజీగా రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చు. కేవలం మీ మొబైల్ నంబర్, ఓటీపీ ఎంటర్ చేయడం ద్వారా ఈ యాప్లో లాగిన్ కావచ్చు. కోరుకున్న సేవలను పొందవచ్చు.



# ఉత్తరాదిలో వానలే వానలు

■ వర్ష బీభత్సంతో కూలిన ఇళ్లు, రోడ్లు బంద్!
■ ఉత్తరాఖండ్, హిమాచల్‌ప్రదేశ్ లలో కుంభవృష్టి

న్యూఢిల్లీ నైరుతి రుతుపవనాలు చురుగ్గా ఉండడంతో ఉత్తరాదిన పలు రాష్ట్రాల్లో కుంభవృష్టి కురుస్తోంది. ముఖ్యంగా పర్వత ప్రాంత రాష్ట్రాలైన ఉత్తరాఖండ్, హిమాచల్‌ప్రదేశ్‌లో వర్షాలు బీభత్సం సృష్టిస్తున్నాయి. కొండచరియలు విరిగిపడి అనేక రహదారులు మూత పడ్డాయి. ఇళ్లు కూలాయి. నదుల్లో ప్రవాహ ఉద్ధృతి పెరగడంతో అధికారులు అప్రమత్తమయ్యారు.

**హిమాచల్ను వణికిస్తున్న వానలు**

రుతుపవనాల కారణంగా కురుస్తున్న వర్షాలు హిమాచల్ ప్రదేశ్‌ను వణికిస్తున్నాయి. జోరు వానలకు అనేక ప్రాంతాల్లో కొండచరియలు విరిగిపడి పలు చోట్ల రహదారులను మూసివేశారు. శిమ్లాలోని భట్టాకుఫర్ ప్రాంతంలో ఐదంతస్తుల భవనం కుప్పకూలింది. మతుకాలనీలో ఒక భవనం కింద ఏర్పడిన గుంతలోకి కూరుకుపోయింది. అందులో ఉంటున్నవారిని ముందుగానే ఖాళీ చేయించడంతో ప్రమాదం తప్పింది. పక్కనే ఉన్న మరో రెండు భవనాల కూడా ప్రమాదం అంచున ఉన్నాయి. హిమాచల్‌ప్రదేశ్‌లో సోమవారం నాలుగు జిల్లాలకు వాతావరణ విభాగం రెడ్ అలెర్ట్ ప్రకటించడంతో ఆయా జిల్లాల అధికారులు అప్రమత్తమయ్యారు. కంగ్రా, మండి, సిర్ మౌర్ జిల్లాల్లో విద్యాసంస్థలకు సెలవులు ప్రకటించారు. రెడ్ అలెర్ట్ ప్రకటించినప్పటికీ సోలన్ జిల్లాలో విద్యాసంస్థలను తెరిచారు. సోలన్ జిల్లాలో చండీగఢ్, శిమ్లా జాతీయ రహదారిపై కొండచరియలు విరిగిపడి రాకపోకలు నిలిచిపోయాయి. వాక్నాఘాట్ నుంచి సుబాతు వెళ్లే మార్గాన్ని కూడా కొండచరియల కారణంగా మూసివేశారు. జేసీబీల సాయంతో రహదారులను పునరుద్ధరించడానికి యత్నిస్తున్నారు. బిలాస్‌పూర్ జిల్లాలో అనేక చోట్ల కొండచరియలు విరిగిపడి పడడంతో చాలా రోడ్లు మూసివేశారు. చంబా, కంగ్రా, కుల్లు, మండి, శిమ్లా, సోలన్, సిర్మోర్ జిల్లాల్లో కొన్ని చోట్ల రాబోవు 24 గంటల్లో ఆకస్మిక వరదలు తలెత్తే ప్రమాదం ఉందని వాతావరణ విభాగం తెలిపింది. జులై 6 వరకూ హిమాచల్ ప్రదేశ్‌లో వర్షాలు కురుస్తాయని తెలిపింది.

**కుప్పకూలిన ఐదంతస్తుల భవనం**

శిమ్లాలో ఓ ఐదంతస్తుల భవనం కుప్పకూలింది. ముందుజాగ్రత్త చర్యగా అందులోని నివాసితులను అధికారులు ముందే అక్కడినుంచి ఖాళీ చేయించడంతో ప్రాణనష్టం తప్పింది. సమీపంలోని మరిన్ని భవనాలకూ ముప్పు పొంచి ఉన్న నేపథ్యంలో అధికారులు అప్రమత్తమయ్యారు.

**ఉత్తరాఖండ్‌లోనూ వర్షాలు బీభత్సం**

రుతుపవనాల ప్రభావంతో ఉత్తరాఖండ్‌లోనూ వర్షాలు బీభత్సం సృష్టిస్తున్నాయి. పలు నదుల్లో నీటి మట్టం అంతకంతకూ పెరుగుతోంది. అలకానంద నదిలో ప్రవాహం పెరుగుతోంది. పౌడీ గడ్వాల్ జిల్లాలో అలకానంద నదిలో నీట మట్టం పెరిగి ప్రఖ్యాతదరి దేవి ఆలయం పాక్షికంగా నీట మునిగింది. అలకానంద నదిలో నీటమట్టం ఒక్కసారిగా పెరగడంతో రుద్రప్రయాగ్‌లో నదిలో ఉన్న మహాశివుని విగ్రహం నీట మునిగింది.

చమోలి జిల్లా దషోలి డెవలప్‌మెంట్ బ్లాక్‌లో పర్వతాలపై నుంచి కిందకు జారుతున్న మట్టి, బురద, రాళ్ల కారణంగా విర్హీ మోటార్ రోడ్డుపై రాకపోకలు నిలిచిపోయాయి. ఆదివారం కుండపోత వర్షాలకు కొండచరియలు విరిగిపడడంతో చార్‌ధామ్ యాత్రపై విధించిన 24 గంటల నిషేధాన్నిఉత్తరాఖండ్ ప్రభుత్వం ఎత్తివేసింది. వాతావరణ పరిస్థితులను బట్టి చార్‌ధామ్ యాత్రీకుల వాహనాలకు అనుమతి ఇవ్వాలని కలెక్టర్లను ఆదేశించింది. అయినా కేదార్నాథ్లో భక్తుల సంఖ్య తగ్గింది. కొండచరియలు విరిగిపడిన బార్కోట్ - యమునోత్రి మార్గాన్ని అధికారులు పునరుద్ధరించారు. సోమవారం చంబ పట్టణంలో జోరు వర్షం కురిసింది.

**కూలిన పాత ఇళ్లు**

ఉత్తర్‌ప్రదేశ్‌లో కూడా రుతుపవనాల ప్రభావంతో అనేక ప్రాంతాల్లో జోరుగా వర్షాలు పడుతున్నాయి. హాపూర్, అలీగడ్, మొరాదాబాద్‌లలో లోతట్టు ప్రాంతాల్లోకి నీరు చేరింది. వాహనాల రాకపోకలకు అంతరాయం కలుగుతోంది. ముజఫర్ నగర్ జిల్లాలో కురిసిన వానలకు అనేక చోట్ల. పాత ఇళ్లు కూలాయి. సదర్ తహశీల్ చాప్రా గ్రామంలో ఇల్లుకూలి 80 ఏళ్ల వృద్ధురాలు మృతిచెందింది.

బిజ్‌నోర్ బ్యారేజీ వద్ద గంగా నదిలో నీటి మట్టం ప్రమాద స్థాయికి చేరిందని అధికారులు హెచ్చరించారు. ఎడతెరిపిలేని వర్షాలతో గంగా, సోలని నదిలో నీటి మట్టం పెరిగింది. ప్రయాగ్‌రాజ్‌లో కూడా గంగా నదిలో నీటి మట్టం పెరిగినట్లు స్థానికులు తెలిపారు. పంజాబ్, హరియాణా, చండీగఢ్‌లోనూ వర్షాలు కురిశాయి.

హరియాణాలోని యమున నగర్, హిసార్, అంబాలా, రోహ్‌తక్ తదితర ప్రాంతాల్లో కురిసిన వర్షానికి లోతట్టు ప్రాంతాలు జలమయమయ్యాయి. పంజాబ్‌లోని లూధియానా, పాటియాలా,మొహాలీ, పఠాన్‌కోట్, గురుదాస్‌పుర్‌లోనూ వర్షం పడింది.

# భారత్-పాక్ ఖైదీల మార్పిడి సమాచారం- ఇండియాలోని పాక్ ఖైదీలు ఎంత మంది ఉన్నారంటే?



భారత్, పాకిస్థాన్ ఖైదీల మార్పిడి సమాచారాన్ని పరస్పరం ఇచ్చిపుచ్చుకున్నాయి. ఇరుదేశాల జైళ్లలోని పౌరులు, మత్స్యకారుల జాబితాను పరస్పరం మార్పిడి చేసుకున్నట్లు విదేశాంగ కార్యాలయం ఓ ప్రకటనను విడుదల చేసింది. పాక్ జైళ్లలో ఉన్న 246 మంది భారతీయుల జాబితాను ఇస్లామాబాద్ అందజేసినట్లు పేర్కొంది. ఇందులో 53 మంది పౌరులు ఉండగా, 193 మంది మత్స్యకారులు ఉన్నట్లు తెలిపింది.

**ఇండియాలోని పాక్ ఖైదీలు :**

భారత్ జైళ్లలో ఉన్న 43 మంది పాకిస్థానీయుల జాబితాను వారికి ఇచ్చినట్లు విదేశాంగ కార్యాలయం వెల్లడించింది. ఇందులో 382 మంది పౌరులు ఉండగా, 81 మంది మత్స్యకారులు ఉన్నట్లు పేర్కొంది. అటు శిక్షకాలం పూర్తైన 159 మంది తమ పౌరులు, మత్స్యకారులను విడుదల చేయాలని భారత్ ఇస్లామాబాద్‌ను కోరింది. మరోవైపు పాక్ కూడా తమ పౌరులను విడుదల చేసి తమ దేశానికి పంపాలని కోరినట్లు విదేశాంగ శాఖ వివరించింది. 2008 నాటి ఒప్పందంలో భాగంగా ఇరుదేశాలు ఏటా ఖైదీల సమాచారం మార్పిడి చేసుకుంటున్నాయి. ఏటా జనవరి 1, జులై 1న ఖైదీల జాబితాలు మార్చుకుంటున్నాయి.

# శివకాశి బాణసంచా ఫ్యాక్టరీలో పేలుడు..
## ఐదుగురు మృతి .. పలువురికి తీవ్ర గాయాలు



శివకాశి: తెలంగాణలో జరిగిన ఘోర ప్రమాదం నుంచి ఇంకా తేరుకోక ముందే తమిళనాడులో కూడా మరో పేలుడు సంభవించింది. శివకాశి బాణసంచా తయారీ కేంద్రంలో భారీ పేలుడు సంభవించింది. ఈ ప్రమాదంలో ఐదుగురు చనిపోగా.. పలువురు తీవ్రంగా గాయపడ్డారు. క్షతగాత్రులను ఆస్పత్రికి తరలించారు. ఇక ప్రమాద స్థలంలో భారీగా పొగ కమ్ముకుంది. ఇక సమాచారం అందుకున్న అగ్నిమాపక సిబ్బంది.. సంఘటనాస్థలికి చేరుకుని మంటలను ఆర్పుతున్నారు.

సోమవారం తెలంగాణలోని సంగారెడ్డి జిల్లా పటాన్ చెరు మండలం పాషామైలారం పారిశ్రామిక వాడలో ఘోర రసాయన ప్రమాదం జరిగింది. సిగాచి ఇండస్ట్రీస్‌కి చెందిన రసాయన కర్మాగారంలో పేలుడు సంభవించింది. ఈ ప్రమాదంలో ఇప్పటి వరకు 37 మంది చనిపోయారు. మరికొందరు చికిత్స పొందుతున్నారు. మృతదేహాలు గుర్తుపట్టలేని విధంగా అయిపోయాయి. ఈ విషాద ఘటనపై కేంద్ర ప్రభుత్వం స్పందించింది. ప్రాణాలు కోల్పోయిన వారి కుటుంబాలకు రూ.2 లక్షల చొప్పున, గాయపడిన వారికి రూ.50 వేల చొప్పున నష్టపరిహారం ప్రకటించింది.

# యూట్యూబ్ వేదికగా ఇది తొలి ఎగిరే రోబో!



కొత్తపుంతలు తొక్కుతోన్న టెక్నాలజీని అందిపుచ్చుకుంటూ శాస్త్రవేత్తలు వినూత్న ఆవిష్కరణలు చేస్తున్నారు. ఇదే తరహాలో ఇటలీకి చెందిన పరిశోధకులు ప్రపంచంలోనే తొలిసారి ఎగిరే రోబోను అభివృద్ధి చేశారు . »%Ron-Cub MK%3µ పేరిట ఇటాలియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ మనిషి ఆకృతి లో ఉన్న ఈ రోబోను రూపొందించింది. దానికి సంబంధించిన వివరాలన్నింటినీ యూట్యూబ్ వేదికగా పంచుకుంది.

మూడు అడుగుల ఎత్తు, 22 కేజీల బరువు ఉన్న ఈ హ్యూమనాయిడ్.. జెట్ థ్రస్టర్ల సాయంతో నేలపై నుంచి 20 అంగుళాల మేర ఎగరగలదు. దానికి బేబీఫేస్ అమర్చడంతో ఒక చిన్నారిలా కనిపిస్తోంది. ఆ ఫేస్‌కట్, సైజ్‌పై నెటిజన్లు భిన్నాభిప్రాయాలు వ్యక్తంచేస్తున్నారు. ఆ ముఖాకృతి వింతగా కనిపిస్తోందని నెటిజన్లు ట్రోల్ చేయడం ప్రారంభించారు. దాని వెనక ఉన్న టెక్నాలజీని వదిలేసి, రూపం గురించి మాట్లాడుతున్నారు.

ఇటాలియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ పరిశోధకుల ప్రకారం.. ఇది తొలి ఎగిరే రోబో. దీనిని ప్రదర్శన కోసం తయారు చేయలేదని, ప్రకృతి విపత్తులు, అత్యవసర పరిస్థితుల్లో వినియోగించుకునేలా తీర్చిదిద్దామని వెల్లడించారు. దానికున్న ఎగిరే లక్షణం కారణంగా.. మనుషులు వెళ్లడానికి వీలులేని అత్యంత క్లిష్టమైన ప్రదేశాల్లోకి అది చేరుకుంటుందని చెప్పారు. శిథిలాల కింద చిక్కుకుపోయిన వారిని గుర్తించేందుకు, అలాగే వాటిని తొలగించడంలోనూ ఉపకరిస్తుందన్నారు. ఇప్పటివరకు జరిపిన పరీక్షల్లో సానుకూల ఫలితాలు ఇచ్చిందన్నారు.

# థాయ్‌లాండ్ లో ఫోన్ కాల్ లీక్
## యువ ప్రధాని పేటోంగ్టార్న్ షినవత్రా సస్పెన్షన్



థాయ్‌: థాయ్‌లాండ్ యువ ప్రధాని పేటోంగ్టార్న్ షినవత్రా(37) సస్పెన్షన్‌కు గురయ్యారు. కాంబోడియా మాజీ నేతతో దౌత్యపరమైన సంభాషణం చేయడంపై ఇరాకటంలో పడ్డారు. థాయ్‌లాండ్‌కు సంబంధించిన పాలనా అంశాలు.. పరాయి దేశ నేతతో పంచుకోవడంపై సంకీర్ణ ప్రభుత్వంలోని నేతలు తీవ్రంగా వ్యతిరేకించారు. ప్రధాన మద్దతుదారు వెంటనే మద్దతు కూడా ఉపసంహరించుకుంది. తాజాగా ఆమె ప్రవర్తనపై దర్యాప్తు చేసిన తర్వాత షినవత్రాను జూలై 1 నుంచి సస్పెండ్ చేస్తున్నట్లు ఆ దేశ రాజ్యాంగ న్యాయస్థానం ప్రకటించింది. 7-2 మెజారిటీతో ఆమోదం లభించింది. షినవత్రా%ొ% మంత్రివర్గ నైతికతను ఉల్లంఘించారని ఆరోపిస్తూ కేసు దాఖలైంది. విచారణ తర్వాత ఈ ప్రకటన వచ్చింది.కంబోడియాకు చెందిన మాజీ నేత హున్ సేన్‌కు షినవత్రా ఫోన్ చేశారు. "అంకుల్" అంటూ ఫోన్‌లో పలకరించి.. అనంతరం థాయ్‌లాండ్ రాజకీయ పరిస్థితులను వివరించారు. అటు తర్వాత థాయ్‌లాండ్ ఆర్మీ చీఫ్ పానా క్లావ్‌ప్లోడ్‌టూక్ తనకు వ్యతిరేకంగా ఉన్నాడంటూ వ్యాఖ్యానించారు. అయితే ఈ సంభాషణకు సంబంధించిన ఆడియో లీక్ అయింది. ఈ వ్యవహారం దేశ వ్యాప్తంగా తీవ్ర దుమారం రేపుతోంది. సంకీర్ణ ప్రభుత్వంలో ఉన్న ప్రధాన పక్షం ధ్వజమెత్తింది. దేశ సమాచారాన్ని ఇతరులతో ఎలా పంచుకుంటారంటూ నిరసనలు వ్యక్తమయ్యాయి. అంతేకాకుండా ప్రజల నుంచి కూడా పెద్ద ఎత్తున విమర్శలు వచ్చాయి. పదవి నుంచి దిగిపోవాలంటూ డిమాండ్ పెరిగింది. దీంతో అప్రమత్తమైన ఆమె.. పొరుగు దేశానికి చెందిన మాజీ నేతతో మాట్లాడిన సంభాషణ పట్ల ఆమె క్షమాపణ చెప్పింది. అయినా కూడా నిరసనలు తగ్గలేదు. మొత్తానికి ఒక్క ఫోన్ కాల్ ఆమె ఉద్యోగం నుంచి దించేసింది.

# రష్యా-ఉక్రెయిన్ మధ్య మారిన యుద్ధ వ్యూహం



రష్యా-ఉక్రెయిన్ మధ్య గడిచిన మూడేళ్లుగా కొనసాగుతున్న యుద్ధం ఇటీవల తన రూపాన్ని మార్చుకుంటున్నట్లు తెలుస్తోంది. అధునాతన, తీవ్ర నష్టాన్ని కలిగించే డ్రోన్లను రంగంలోకి దించుతున్న ఇరు దేశాలు.. యుద్ధక్షేత్రాన్ని ఈ సరికొత్త ఆయుధాలకు ప్రయోగ కేంద్రంగా మార్చుకుంటున్నాయి. ఈ క్రమంలో ఉక్రెయిన్‌పై ఒక్క జూన్‌లోనే రికార్డు స్థాయిలో 5438 డ్రోన్లను రష్యా ప్రయోగించింది. దీంతో మానవరహిత వైమానిక వాహనాల తయారీపై దృష్టిపెట్టిన కీవ్ వీటి ఉత్పత్తిని పెంచేందుకు ప్రయత్నాలు చేస్తోంది. దీర్ఘకాలంగా యుద్ధం కొనసాగుతున్న నేపథ్యంలో వ్యూహాలు మారుస్తున్న ఇరుదేశాలు.. డ్రోన్ సాంకేతికతను మెరుగుపరచు కోవడంతోపాటు యుద్ధభూమిలో వాటి వినియోగంపై దృష్టి పెట్టాయి. ఈ క్రమంలో రష్యా విస్తృతంగా డ్రోన్లను ఉపయోగిస్తూ ఉక్రెయిన్ నగరాలపై భీకర దాడులకు పాల్పడుతోంది. ఇలా ఒక్క జూన్‌లోనే రికార్డు స్థాయిలో 5438 డ్రోన్లను ప్రయోగించింది. వీటిని జెలెన్‌స్కీ సైన్యం దీటుగా తిప్పికొడుతోంది. ఇందులో భాగంగా మాస్కోకు తూర్పున వెయ్యి కిలోమీటర్ల దూరంలో ఉన్న ఇజెవ్స్క్‌లోని ఓ పారిశ్రామిక కర్మాగారంపై డ్రోన్ దాడి చేసింది. దీర్ఘశ్రేణి ఘటనలో అనేక మంది గాయపడినట్లు సమాచారం.




## ఆంధ్ర ప్రదేశ్ అధ్యక్ష పీఠంపై మాధవ్

బీసీనేతకే పగ్గాలు బీసీ వర్గానికి బీజేపీ తెలుగు రాష్ట్రాల్లో ప్రాధాన్యత ఇస్తోంది. ఐందస్తుగానే తమ వ్యూహాలను అమలుచేయటం లో భాగంగా బీసీనేతకు పార్టీ పగ్గాలు ఇవ్వాలని నిర్ణయించినట్లు తెలుస్తోంది. బీజేపీఅధ్యక్ష రేసులో సీనియర్ల ఉన్నప్పటికీ.. మోదీ – షా ద్వయం ఏపీలోవ్యూహాత్మకంగా వ్యవహరిస్తు... మిత్రపక్షాలతో కలిసి ప్రభుత్వంలో ఉండటం.. భవిష్యత్ రాజకీయాలకు అనుగుణంగా అధ్యక్షుడి పైన నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. ఏపీలోసామాజిక సమీకరణాలే ఓట్ బ్యాంక్ ను నిర్దేశిస్తున్న క్రమంలో భవిష్యత్రాజకీయాలకు అనుగుణంగా బీజేపీ నిర్ణయం తీసుకున్నట్లు కనిపిస్తోంది. మిషన్ 2029 లక్ష్యంగా కొత్త అధ్యక్షుడి ఎంపిక పైన కసరత్తు చేసింది. కాగా, చివరి నిమిషంలో అనూహ్య మార్పులు జరిగితే మినహా పార్టీ ఏపీ చీఫ్ గా మాజీ ఎమ్మెల్సీమాధవ్ పేరు ఖరారు చేసినట్టు కనిపిస్తోంది .బీజేపీజాతీయ నాయకత్వం మాత్రం మాధవ్ను ఎంపిక చేయడానికి అనేక కారణాలు ఉన్నాయని అంటున్నారు. మాధవ్.. ఉత్తరాంధ్ర ప్రాంతానికి చెందిన నాయకుడు. పైగా వెనుకబడిన సామాజిక వర్గానికి చెందిన నేత. చాలాకాలం నుంచి పార్టీలో ఉంటున్నారు. ప్రత్యక్ష ఎన్నికల్లో విజయం సాధించడం ద్వారా ఆయన శాసన మండలిలో అడుగు పెట్టారు. మాధవ్కే పార్టీ పగ్గాలనుఅప్పగించడానికి అన్ని అంశాలు కలిసి వస్తున్నాయనే అభిప్రాయం వ్యక్తమౌతోంది.

**కలసి వచ్చిన వీర విధేయత :** తొలి నుంచి పార్టీకి విధేయతతో పాటుగా మిత్రపక్షాలతోసమన్వయం చేసుకునే నేతకు పగ్గాలు అప్పగించాలని అందులో ఉత్తరాంధ్ర ప్రాంతానికి చెందిన నేతకు బాధ్యతలు అప్పగించటం ద్వారా రానున్న రోజుల్లో కలిసి వస్తుందని అంచనా లో భాగంగా మాజీ ఎమ్మెల్సీ మాధవ్ కు బాధ్యతలు అప్పగించారు.

**నాడుతండ్రి.. నేడు తనయుడు బీ** పీవీఎన్మాధవ్.. పూర్తి పేరు పోకల వంశీ నాగేంద్ర మాధవ్. 1973 ఆగస్టు 10న విశాఖపట్నం జిల్లా మద్దిలపాలెంలో జన్మించారు. ఆంధ్రప్రదేశ్కు చెందిన బీజేపీసీనియర్ నాయకుడు, మాజీ ఎమ్మెల్సీ చలపతిరావు కుమారుడే ఈ పీవీఎన్ మాధవ్.తండ్రి చలపతిరావు రెండు సార్లు ఎమ్మెల్సీగా కూడా పని చేశారు. తండ్రి వారసత్వం అందిపుచ్చుకున్న మాధవ్ బీజేపీలో అంచెలంచెలుగా రాష్ట్ర స్థాయి నాయకుడిగా ఎదిగారు. ఆర్ఎస్ఎస్లోను,బీజేవైఎంలోను మాధవ్ క్రియాశీలకంగా పని చేశారు. 2017 లో ఆంధ్రప్రదేశ్ శాసనమండలిఎన్నికల్లో పట్టభద్రుల నియోజకవర్గం నుండి ఎమ్మెల్సీగా ఎన్నికయ్యారు. మండలిలో ఆ పార్టీ ఫ్లోర్లీడర్గానూ ఆయన వ్యవహరించారు. ఆయనపదవీకాలం 2019 మార్చి 30 నుండి 2025 మార్చి 29 వరకు కొనసాగింది. అయితే. .ఈ మధ్యలో.. 2023లో జరిగిన శాసనమండలిఎన్నికల్లో ఉత్తరాంధ్ర పట్టభద్రుల నియోజకవర్గం నుండి బీజేపీ అభ్యర్థిగా మళ్లీ పోటీ చేసి ఓటమి పాలయ్యారు. రాజకీయ జీవితానికి తోడు సామాజిక కార్యక్రమాల్లోనూ మాధవ్ చురుకుగా పాల్గొంటారు. 2024లో విశాఖపట్నంలో జరిగిన"ఆర్గానిక్ మేళా"ను నిర్వహించడంలో ఆయనకీలక పాత్ర పోషించారు. ఎమ్మెల్సీమాధవ్ను ఎంపిక చేయడంవెనుక చాలా పెద్ద లెక్కలే వేసినట్టు తెలుస్తోంది. అందులో మొదటి అంశం మాధవ్ మొదటి నుంచి బీజేపీలో ఉన్న వ్యక్తి. రెండో అంశం ఆయన తండ్రి పీవీ చలపతి, మూడో అంశం విశాఖ జిల్లాకు చెందిన వ్యక్తి కావడం. నాలుగో అంశం ఆయన ఎమ్మెల్సీ పదవి పోయే అవకాశం ఉండడం.

**ఆర్ఎస్ఎస్ బ్యాక్గ్రౌండ్ అదనపు బలం..** స్వతహాగామాధవ్ రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ (ఆర్ఎస్ఎస్) నుంచి వచ్చిన నాయకుడు. ఆర్ఎస్ఎస్ భావజాలం ఆయనలో స్పష్టం కనిపిస్తుంటుంది. వివాదరహితుడని, అందర్నీ కలుపుకొని వెళ్లే మనస్తత్వం ఉండటం.. వంటి సానుకూల అంశాలను పరిగణనలోకి తీసుకుని బీజేపీ జాతీయ అధిష్ఠానం మాధవ్ పేరునే ఖరారు చేసినట్టు చెబుతున్నారు.

**పార్టీఉపాధ్యక్షుడిగా ఇప్పటికే సేవలందిస్తున్న మాధవ్**

పీవీఎన్మాధవ్ ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్ బీజేపీ ఉపాధ్యక్షునిగా బాధ్యతలు నిర్వర్తిస్తున్నారు. ఆయనకు పార్టీలో మంచి అనుభవం ఉండటంతోపాటు, వివాదాలకు దూరంగా ఉంటూ బీజేపీ పునాదులను బలోపేతం చేయడంలో విశేష పాత్ర పోషించారు. తద్వారా, రాష్ట్ర రాజకీయాల్లో బీజేపీ స్థానం పెంచేందుకు ఆయన్ను రాష్ట్ర అధ్యక్ష పదవికి ఎంపిక చేయడం ద్వారా పార్టీ అభివృద్ధికి మార్గం సుగమమవుతుందని నాయకత్వం భావిస్తోంది.

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బీజేపీ అధ్యక్ష పీఠం అందుకున్న పీవీఎన్ మాధవ్ తండ్రి పీవీ చలపతిరావు కూడా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్కు బీజేపీ అధ్యక్ష పదవిని అధిరోహించారు. ఇలా బీజేపీలో తండ్రీ కొడుకులు రాష్ట్ర అధ్యక్షులు కావడం, అదీ ఉత్తరాంధ్ర వాసులే అవడం మునుపెన్నడూ జరగలేదు. 1980 నుంచి 1986 వరకు చలపతిరావు ఆరేళ్ల పాటు సుదీర్ఘంగా బీజేపీ రాష్ట్ర అధ్యక్షునిగా కొనసాగారు. బీసీ కులానికి చెందిన చలపతిరావు ఆ పార్టీలో సీనియర్ నేతగా జాతీయ స్థాయిలోనూ గుర్తింపు తెచ్చుకున్నారు. జాతీయ స్థాయి నేతలతోనూ సత్సంబంధాలను కొనసాగించారు. చలపతిరావుకు ఆర్ఎస్ఎస్ నేపథ్యం ఉంది. 1945లో ఆయన ఆర్ఎస్ఎస్లో బాల స్వయం సేవక్ (జూనియర్ వాలంటీరు)గా చేరారు. అందులో ఆయన కీలక పాత్ర పోషించారు. 1948లో ఆర్ఎస్ఎస్ను బ్యాన్ చే సే వరకు ఆయన బలమైన సంబంధాలను కలిగి ఉన్నారు.

**ఎమ్మెల్సీగా :** తన తండ్రి మాదిరిగానే మాధవ కూడా ఎమ్మెల్సీగా ఎన్నికయ్యారు. ఈయన ఉత్తరాంధ్ర పట్టభద్రుల నియోజకవర్గం నుంచి గెలుపొంది శాసనమండలిలో బీజేపీ ఫ్లోర్లీడర్గా వ్యవహరించారు. ఇలా తండ్రీ కొడుకులిద్దరూ ఆర్ఎస్ఎస్ నేపథ్యం నుంచి రాజకీయాల్లోకి వచ్చారు. ఎమ్మెల్సీలయ్యారు. బీజేపీ రాష్ట్ర అధ్యక్షులూ అయ్యారు. ఇలాంటి అవకాశాలు అరుదుగా కొందరికే వస్తాయని, అది చలపతి రావు, ఆయన తనయుడు మాధవ్లకు దక్కిందంటూ వారి సామీప్యతలను గుర్తు చేసుకుని పలువురు చర్చించుకుంటున్నారు. పీవీ చలపతిరావు తన కుమారుడితో విశాఖలోనే స్థిరపడ్డారు. చలపతిరావు వృద్ధాప్యంతో 2023 జనవరి 1న విశాఖపట్నంలో మరణించారు.

**ఎందరో పోటీ పడినా..** బీజేపీ ప్రస్తుత రాష్ట్ర అధ్యక్షురాలు రాజమండ్రి ఎంపీ పురందేశ్వరిని మార్చాలని అధిష్టానం నిర్ణయానికి వచ్చాక ఏపీ బీజేపీ పగ్గాలు ఎవరికి ఇస్తారన్న దానిపై రకరకాల ప్రచారం జరిగింది. ఈ పదవి కోసం పీవీఎన్ మాధవ్తో పాటు విష్ణువర్ధన్రెడ్డి, భానుప్రకాష్రెడ్డి, డాక్టర్ పీవీ పార్థసారథి, సుజనా చౌదరి, ఆదినారాయణరెడ్డి పేర్లు ప్రముఖంగా వినిపించాయి. 2024కి ముందు రాష్ట్రంలో బీజేపీ పరిస్థితి వేరు. ఇప్పుడు పరిస్థితి వేరు. ప్రస్తుతం టీడీపీ, బీజేపీ, జనసేన కూటమి ప్రభుత్వం ఏపీలో అధికారంలో ఉండడంతో బీజేపీ అధ్యక్ష పదవికి ప్రాధాన్యతతో పాటు పోటీ కూడా పెరిగింది. దీంతో ఈ పదవి కోసం ఆశావహులు బాగానే ఎగబడ్డారు. చివరకు మాధవ్నే అధ్యక్ష పీఠం వరించింది.

**పార్టీలో పట్టును కొనసాగించుకుంటూ..** ఇక పీవీఎన్ మాధవ్ బీజేపీలో తన పట్టును కొనసాగిస్తున్నారు. కొన్నేళ్లు బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా పని చేశారు. ఆ తర్వాత రాష్ట్ర కార్యవర్గంలో జరిగిన మార్పులతో ఆయనకు రాష్ట్ర ఉపాధ్యక్ష పదవినిచ్చారు. ప్రస్తుతం ఆయన ఆ పదవిలోనే ఉన్నారు. ఇప్పుడు బీజేపీ అధిష్టానం కీలకమైన అధ్యక్ష పగ్గాలు అప్పగించడానికి మార్గం సుగమం చేసింది. ఈ పదవికి నామినేషన్ దాఖలు చేయాలని మాధవ్కు సూచించింది. దీంతో ఆయన విజయవాడలో సోమవారం ఐదు సెట్ల నామినేషన్లు దాఖలు చేశారు. ఈ పదవికి మరెవ్వరూ నామినేషన్లు దాఖలు చేయక పోవటంతో మాధవ్ను ఏకగ్రీవంగా పదవి వరించింది అనటంలో సందేహం లేదు

**– ఎంఎస్ ప్రసాద్, ఉత్తరాంధ్రా ప్రత్యేక బ్యూరో, విశాఖపట్నం**



## తెలంగాణ కమల దళపతి ఎన్. రాంచందర్రావు

అందరి అంచనాలను తారుమారు చేస్తూ పార్టీ అధిష్టానం సూచన మేరకు ఎట్టకేలకు తెలంగాణ రాష్ట్ర శాఖ బిజెపి అధ్యక్షునిగా మాజీ ఎమ్మెల్సీ ఎన్. రామచందర్ రావు నియమితులయ్యారు. బీజేపీ రాష్ట్ర శాఖ నూతన అధ్యక్షుడి ఎన్నిక విషయంలో ఉత్కంఠకు తెరపడింది. పార్టీ సీనియర్ నేత, మాజీ ఎమ్మెల్సీ నారపరాజు రాంచందర్రావు రాష్ట్ర పార్టీ నూతన సారథిగా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. పార్టీ సంస్థాగత ఎన్నికల ప్రక్రియలో భాగంగా అధ్యక్ష పదవికి సోమవారం ఆయన ఒక్కరే నామినేషన్ దాఖలు చేశారు. దీంతో ఆయన ఎన్నిక ఏకగ్రీవమైంది. పార్టీ నూతన అధ్యక్షుడిగా రాంచందర్రావు పేరును సంస్థాగత ఎన్నికల రిటర్నింగ్ అధికారిణి శోభా కరంద్లాజే మంగళవారం అధికారికంగా ప్రకటించారు. హైదరాబాద్ శివారు లో గల వేద కన్వెన్షన్ సెంటర్లో పార్టీ అధ్యక్ష, జాతీయ కౌన్సిల్ సభ్యుల ఎన్నికలకు సంబంధించి అధికారిక ప్రకటన ఉంటుందని రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ప్రేమేందర్రెడ్డి తెలిపారు. కాగా, అధ్యక్ష పదవి కోసం రాంచందర్రావు నామినేషన్ దాఖలు చేసిన సమయంలో ఆయన వెంట పార్టీ ప్రస్తుత అధ్యక్షుడు, కేంద్ర మంత్రి కిషన్రెడ్డి, మరో కేంద్ర మంత్రి బండి సంజయ్తోపాటు ఎంపీలు డీకే అరుణ, కొండా విశ్వేశ్వర్రెడ్డి, జాతీయ ప్రధాన కార్యదర్శి సునీల్ బన్సల్, రాష్ట్ర ఇన్చార్జి అభయ్ పాటిల్, సీనియర్ నాయకులు గరికపాటి మోహన్రావు, పొంగులేటి సుధాకర్రెడ్డి, ఎమ్మెల్యేలు ఉన్నారు. తెలంగాణతోపాటు పలు రాష్ట్రాలకు కొత్త అధ్యక్షుల ఎన్నిక పూర్తవుతున్న నేపథ్యంలో బీజేపీ ఇక జాతీయ అధ్యక్షుడి ఎన్నిక ప్రక్రియ చేపట్టనుంది.

**ఏబీవీపీ విద్యార్థి నాయకునిగా...** బిజెపి రాష్ట్ర అధ్యక్షుడిగా నియమితులైన ఎన్.రాంచందర్రావు న్యాయవాదిగా, మాజీ ఎమ్మెల్సీగా మాత్రమే చాలామందికి తెలుసు. కానీ, విద్యార్థి రాజకీయాల్లో ఆయన రాడికల్స్కు ఎదురొడ్డి పోరాడారు. ఉస్మానియా యూనివర్సిటీలో ఏబీవీపీ మనుగడలో లేని సమయంలో రాంచందర్రావు అందులో చేరి ఆ సంఘాన్ని బలోపేతం చేయడంలో కీలక పాత్ర పోషించారు. 1977 నుంచి 1980 వరకు రైల్వే డిగ్రీ కాలేజీలో బీఏ చదువుతూ మూడేళ్ల పాటు ఏబీవీపీ అధ్యక్షుడిగా కొనసాగారు. రాంచందర్రావు ఉస్మానియా యూనివర్సిటీ లైబ్రరీలో ఉన్న సమయంలో నక్సలైట్లు ఏకంగా అక్కడికి వచ్చి ఆయనపై దాడిచేసి తీవ్రంగా గాయపరిచారు. దీంతో దాదాపు రెండు నెలలపాటు ఆస్పత్రిలో మంచానికే పరిమితమైన రాంచందర్రావు ఆ తరువాత రాడికల్స్కు వ్యతిరేకంగా మరింత ఉధృతంగా పోరాటాలు చేశారు. విద్యార్థుల పక్షాన ఉద్యమాలు చేసి పోలీసుల చేతిలోనూ పలుమార్లు లాఠీ దెబ్బలు తిన్నారు. ఓవైపు ఉద్యమాలు చేస్తూనే ఎంఏ ఎల్ఎల్బీ (1982ు85) పూర్తి చేశారు. ఏబీవీపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడిగా (1977ు85), నగర ఉపాధ్యక్షుడిగా సేవలందించారు. 1986లో అడ్వకేట్గా ప్రాక్టీస్ ప్రారంభించిన రాంచందర్రావు.. ప్రస్తుతం సుప్రీంకోర్టులో, హైకోర్టులో, ట్రైబ్యునళ్లలో క్రిమినల్, సివిల్, రాజ్యాంగ సంబంధిత కేసులను వాదిస్తుంటారు. బీజేపీ నేతలకు న్యాయ సహాయం విషయంలో రాంచందర్రావు ఎప్పుడూ ముందుంటారు.

**కార్పొరేటర్గా తొలి పోటీ..** నాలుగు దశాబ్దాల రాజకీయ ప్రస్థానంలో రాంచందర్రావు అంచెలంచెలుగా ఎదిగారు. 1986లో బీజేపీలో చేరి హైదరాబాద్లోని రవీంద్రనగర్ డివిజన్ నుంచి కార్పొరేటర్గా తొలిసారిపోటీ చేశారు. బీజేవైఎం రాష్ట్ర కార్యదర్శిగా, నగర ఉపాధ్యక్షుడిగా పనిచేశారు. బీజేపీ రాష్ట్ర, జాతీయ లీగల్ సెల్లో క్రియాశీల పాత్ర పోషించారు. లీగల్ సంయుక్త కన్వీనర్గా, కన్వీనర్గా బాధ్యతలు నిర్వర్తించారు. బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధిగా (2007–09), రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా (2009–12), ముఖ్య అధికార ప్రతినిధిగా (2012–15) పనిచేశారు. 2015లో హైదరాబాద్ పట్టభద్రుల నియోజకవర్గం నుంచి ఎమ్మెల్సీగా ఎన్నికై 2021 వరకు బీజేపీ ఫ్లోర్ లీడర్గా వ్యవహరించారు. బీజేపీ హైదరాబాద్ అధ్యక్షుడిగాపనిచేశారు. మల్కాజిగిరి నుంచి బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేశారు.

**రాష్ట్రంలో అధికారమే లక్ష్యం! :** రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికలే తమ తొలి లక్ష్యమని బీజేపీ తెలంగాణ శాఖ నూతన అధ్యక్షుడు నారపరాజు రాంచందర్రావు చెప్పారు. రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికలే తమ తొలి లక్ష్యమని బీజేపీ తెలంగాణ శాఖ నూతన అధ్యక్షుడు నారపరాజు రాంచందర్రావు చెప్పారు. వచ్చే శాసనసభ ఎన్నికల్లో అధికార పీఠాన్ని కైవసం చేసుకోవడమే అంతిమ లక్ష్యమని తెలిపారు. తెలంగాణలో తమ ప్రధాన ప్రత్యర్థి కాంగ్రెసేనని తేల్చిచెప్పారు. బీఆర్ఎస్ తమకు ఏ దశలోనూ పోటీ కాదన్నారు. పార్టీలో సీనియర్ నాయకుల సలహాలు, సూచనలతో కలిసికట్టుగా ముందుకు వెళతామని తెలిపారు. పార్టీ కేంద్ర నాయకత్వం తనకు అప్పగించిన బాధ్యతలను సమర్థంగా నిర్వహించి, వారి నమ్మకాన్ని నిలబెట్టుకుంటానని ధీమా వ్యక్తం చేశారు. రాష్ట్ర ఆర్థిక దుస్థితికి బీఆర్ఎస్, కాంగ్రెస్ రెండూ కారణమేనని చెప్పారు. అవినీతిలో బీఆర్ఎస్కు పోటీగా కాంగ్రెస్ పాలన సాగుతోందన్నారు రాంచందర్రావు.

**స్థానిక సంస్థల ఎన్నికలపై దృష్టి :** మా తొలి ప్రాధాన్యం స్థానిక సంస్థల ఎన్నికలే. ఎప్పుడు ఎన్నికలు ప్రకటించినా మెజారిటీ స్థానాలు గెలిచి, సత్తా చాటుతాం. క్షేత్రస్థాయిలో కాంగ్రెస్ ప్రభుత్వంపై తీవ్ర వ్యతిరేకత ఉంది. అందుకే ఎన్నికలకు ఆ పార్టీ భయపడుతోంది. ఏదో ఒక సాకుతో వాయిదా వేసే ప్రయత్నం చేస్తోంది. గతంలో పోలిస్తే మేం చాలా బలపడ్డాం. ప్రజలు బీజేపీని ఆదరిస్తున్నారు. ఎంపీ, ఎమ్మెల్యే ఎన్నికలతో పాటు ఇటీవలి ఎమ్మెల్సీ ఎన్నికల ఫలితాలే ఇందుకు నిదర్శనం. ఇక తదుపరి వచ్చే ఎన్నికల్లో బీజేపీని అధికారంలోకి తీసుకురావడమే తమ ప్రధాన లక్ష్యం అన్నారు.

**బిజెపికి ప్రత్యర్థి కాంగ్రెస్సే :** మా ప్రధాన ప్రత్యర్థి కాంగ్రెస్సే. బీఆర్ఎస్ పార్టీ క్రమంగా కనుమరుగవుతోంది. ఆ పార్టీని జనం కూడా మరిచిపోయారు. బీఆర్ఎస్ ఏ దశలోనూ మాకు పోటీ కాదు. ఇక గ్రూపులతో కాంగ్రెస్ పార్టీ సతమతమవుతుంటే ఎందుకు ఎన్నుకున్నామా? అని రాష్ట్ర ప్రజలు బాధపడుతున్నారు. అధికారంలోకి వస్తే ఆరు గ్యారెంటీలు అమలు చేస్తామన్న కాంగ్రెస్.. రాష్ట్ర ప్రజలను మోసం చేసింది. ఏడాదిన్నర గడిచినా అతీగతీ లేదు. కాంగ్రెస్ జాతీయ నాయకత్వానికి తెలంగాణ ఏటీఎంలా మారింది. పదేళ్ల పాలనలో బీఆర్ఎస్ రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను ధ్వంసం చేయగా ఇప్పుడు కాంగ్రెస్ కూడా ఎడాపెడా అప్పులు చేస్తూ రాష్ట్ర ప్రజలపై పెనుభారం మోపుతోంది. అందుకే ప్రజలు బీజేపీని ప్రత్యామ్నాయంగా భావిస్తున్నారు. ఇంతకుముందు రాష్ట్రంలో బీజేపీకి 11లక్షల మంది సభ్యులు ఉండగా.. ఇప్పుడా సంఖ్య 36 లక్షలు దాటింది. అన్ని వర్గాల ప్రజలూ బీజేపీ పట్ల ఆకర్షితులవుతున్నారు.

**పాత కొత్త కలయికతో పనిచేస్తాం :** తెలంగాణ రాష్ట్రంలో భారతీయ జనతా పార్టీ అధికారంలోకి రావడం ఏ లక్ష్యంగా పాతా కొత్త కలయికతో పనిచేస్తామని నూతన రాష్ట్ర అధ్యక్షుడు ఎన్ రామచందర్ రావు స్పష్టం చేశారు.

**విద్య వెంకట్, తెలంగాణ బ్యూరో 9391618181**



సూర్య
హైదరాబాద్
బుధవారం
2 జులై 2025
8
suryachitramagazine@gmail.com
సూర్య సినిమా

# "తమ్ముడు" మరో సూపర్ హిట్ ఇవ్వబోతోంది- దిల్ రాజు



"సంక్రాంతికి వస్తున్నాం" బ్లాక్ బస్టర్ హిట్ తర్వాత ప్రముఖ నిర్మాణ సంస్థ శ్రీ వెంకటేశ్వర క్రియేషన్స్ నిర్మాణంలో వస్తున్న మరో సూపర్ హిట్ మూవీ "తమ్ముడు". నితిన్ హీరోగా దిల్ రాజు, శిరీష్ నిర్మిస్తున్న ఈ చిత్రానికి శ్రీరామ్ వేణు దర్శకత్వం వహిస్తున్నారు. లయ, వర్ష బొల్లమ్మ, సప్తమి గౌడ కీలక పాత్రలు పోషిస్తున్నారు. జూలై 4న "తమ్ముడు" సినిమా వరల్డ్ వైడ్‌గా గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్‌కు రెడీ అవుతోంది. "తమ్ముడు" సినిమా రిలీజ్ ట్రైలర్ ను హైదరాబాద్‌లో ఘనంగా లాంఛ్ చేశారు. ఈ కార్యక్రమంలో నిర్మాత దిల్ రాజు మాట్లాడుతూ – "తమ్ముడు" మూవీ ఔట్ పుట్ ఇంత బాగా రావడానికి టెక్నీషియన్స్ కష్టమే కారణం. డీవోపీ గుహన్, ఎడిటర్ ప్రవీణ్ పూడి, వీఎఫ్ఎక్స్ సూపర్ వైజర్, ఆర్ట్ చేసిన శేఖర్..ఇలా టెక్నీషియన్స్ శ్రీరామ్ వేణు విజన్ ను స్క్రీన్ మీదకు అద్భుతంగా తీసుకొచ్చారు. జై బగళాముఖీ పాటతో మా సినిమాకు ఒక వైబ్ వచ్చింది. ఆ పాట రాసిన జొన్నవిత్తుల గారికి థ్యాంక్స్. అజనీష్ లోకనాథ్ తన మ్యూజిక్ తో సినిమాను మరో స్థాయికి తీసుకెళ్లాడు. మాతో శ్రీరామ్ వేణు సుదీర్ఘ ప్రయాణం చేస్తున్నాడు. ఆయన ఏంటో మాకు పూర్తిగా తెలుసు. మా దగ్గర ఎంసీఏ, వకీల్ సాబ్ లాంటి సూపర్ హిట్స్ చేశాడు. ఆ మూవీస్ కు మా దగ్గర నుంచి ఏదైనా సపోర్ట్ తీసుకున్నాడేమో గానీ "తమ్ముడు" సినిమాకు మాత్రం తను సోలోగా కష్టపడ్డాడు. ఈ మూవీ సాధించబోయే సక్సెస్ క్రెడిట్ శ్రీరామ్ వేణుదే. కార్తీక్, సత్య..వీళ్లిద్దరు శ్రీరామ్ వేణుతో మొదటినుంచీ ట్రావెల్ చేస్తున్నారు. నితిన్ తో పాటు ఐదుగురు వుమెన్స్ లయ, సప్తమి గౌడ, వర్ష బొల్లమ్మ, స్వసిక, దిత్య..స్ట్రాంగ్ రోల్స్ చేశారు. వీళ్ల క్యారెక్టర్స్ ఎప్పటికీ గుర్తుంటాయి. నితిన్ తో పాటు వీళ్లు ఐదుగురినీ హీరోలుగా అనౌన్స్ చేయొచ్చు. అంత బాగా పర్ ఫార్మ్ చేశారు. నితిన్ గత కొన్ని చిత్రాలు సక్సెస్ కాలేదని బాధలో ఉన్నాడు. కానీ "తమ్ముడు" ఆయనకు కమ్ బ్యాక్ మూవీ అవుతుంది. సంక్రాంతికి వస్తున్నాం తర్వాత మా బ్యానర్ కు మరో హిట్ "తమ్ముడు" ఇవ్వబోతోంది. రామ్ చరణ్‌తో గేమ్ ఛేంజర్ చేశాం. చరణ్‌తో సూపర్ హిట్ చేయలేకపోయామనే లోటు ఉంది. త్వరలోనే రామ్ చరణ్ తో ఓ సూపర్ హిట్ మూవీ చేయబోతున్నాం. త్వరలో ఆ ప్రాజెక్ట్ అనౌన్స్ చేస్తాం. అన్నారు.

# తారక్, హృతిక్ అసలైన వార్



'వార్ -2' లో హృతిక్ రోషన్- యంగ్ టైగర్ ఎన్టీఆర్ మధ్య నాటు నాటు రేంజ్ ఓ భారీ సాంగ్ ప్లాన్ చేసిన సంగతి తెలిసిందే. ఇద్దరు మంచి డాన్సర్లు కావడంతో పాటలో ఇద్దరి మధ్య పోటీ తగ్గాఫ్ వార్ గా ఉంటుం ది. సినిమా ఎలా ఉన్నా? ఈ ఒక్క పాట పీక్స్ లో ఉంటుంది? అనడంలో ఎలాంటి సందేహం లేదు. ఆ పాట కోసం థియేటర్‌కు వె ళ్లే అభిమానులెంతో మంది. ఇద్దరి మధ్య ఆ ఇమేజ్ ను గుర్తించే మేకర్స్ ఇలా ప్లాన్ చేసారు. ఈ పాట కోసం ఇద్దరు అదే రేంజ్ లో శ్రమించారు. కొన్ని రోజుల పాటు యశ్ రాజ్ స్టూడియోలో రిహార్సల్స్ కూడా జరిగాయి. స్టెప్స్ ఎక్కడా నాన్ సింక్ కాకుండా ఈ రిహార్సల్స్ జరి గాయి. అంతా పర్ఫెక్షన్ తో నేడు కెమెరా ముందుకెళ్లారు. ఈ పాట కు సంబంధించిన షూట్ మంగళవారం మొదలైంది. ఇద్దరి మధ్య సాంగ్ కాబట్టి పూర్తి చేయడానికి వారం రోజులైనా సమయం పడుతుంది. అప్పట్లో నాటు నాటు పాటకు కూడా కొరియోగ్రాఫర్లు ఎక్కువగానే సమయం తీసుకున్నారు. మరి తారక్-హృతిక్ పాటకు ఎవరు కంపోజ్ చేస్తున్నారు? అన్నది తెలియాలి. ఈ విషయాన్ని మేకర్స్ గోప్యం గా ఉంచారు. ఈ చిత్రానికి ముగ్గురు సంగీత దర్శకులు పనిచేస్తున్నారు. ప్రీతమ్-సంచిత్ బల్హోత్రా-అకింత్ బల్హోత్రా త్రయం సంగీతం సమకూ ర్చుతున్నారు. బాలీవుడ్ లో ముగ్గురు ఫేమస్ మ్యూజిక్ డైరెక్టర్లు. ఇప్పటికే ఎన్నో మ్యూజికల్ హిట్స్ అందించారు. మరి వార్ -2లో ఈ స్పెషల్ సాంగ్‌కి ఎలాంటి సంగీతం అందించారో చూడాలి. ఇప్పటికే ఈ చిత్రం టాకీ పార్ట్ పూర్తయిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో తారక్ డ్రాగన్ షూటింగ్ మొదలు పెట్టాడు. మళ్లీ పాట చిత్రీకరణ నేపథ్యంలో కొన్ని రోజుల పాటు ముంబైలో ఉంటాడు. అనంతరం డబ్బింగ్ పనులు కూడా పూర్తి చేయాల్సి ఉంటుంది. తానే స్వయంగా డబ్బింగ్ చెప్పే అవకాశం ఉంది.

# "తమ్ముడు" లో పవర్ ఫుల్ వుమెన్ క్యారెక్టర్ చేశా



"సంక్రాంతికి వస్తున్నాం" బ్లాక్ బస్టర్ హిట్ తర్వాత ప్రముఖ నిర్మాణ సంస్థ శ్రీ వెంకటేశ్వర క్రియేషన్స్ నిర్మాణంలో వస్తున్న మరో సూపర్ హిట్ మూవీ "తమ్ముడు". నితిన్ హీరోగా దిల్‌రాజు, శిరీష్ నిర్మిస్తున్న ఈ చిత్రానికి శ్రీరామ్ వేణు దర్శకత్వం వహిస్తున్నారు. లయ, వర్ష బొల్లమ్మ, సప్తమిగౌడ కీలక పాత్రలు పోషిస్తున్నారు. "తమ్ముడు" సినిమా ఈ నెల 4న వరల్డ్ వైడ్‌గా గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్ కు రాబో తోంది. ఈ నేపథ్యంలో మూవీ హైలైట్స్‌తో పాటు రత్న క్యారెక్టర్ లో నటించిన తన ఎక్స్‌పీరియన్స్ తెలిపారు హీరోయిన్ సప్తమి గౌడ.

కాంతార సినిమా తర్వాత దర్శకుడు శ్రీరామ్ వేణు దగ్గర నుంచి "తమ్ముడు" మూవీ కోసం కాల్ వచ్చింది. హైదరాబాద్ వచ్చి లుక్ టెస్ట్ ఇచ్చాను. లుక్ టెస్ట్ లో ఓకే అయ్యాక, డైలాగ్ వెర్షన్ చెప్పారు. అప్పటికే రత్న క్యారెక్టర్ గురించి కంప్లీట్‌గా స్క్రిప్ట్ ఉంది. హార్స్ రైడింగ్ నేర్చుకోమని చెప్పారు. అరకులో షూటింగ్ చేశాం. నితిన్ గారి భుజానికి గాయం వల్ల షూటింగ్ కొంత ఆలస్యమైంది. "తమ్ముడు" మూవీకి వర్క్ చేయడం మంచి ఎక్స్‌పీరియన్స్ ఇచ్చింది.

అంబరగొడుగు అనే ఊరిలో ఉండే రత్న అనే అమ్మాయి క్యారెక్టర్ నాది. తను పవన్ కల్యాణ్ అభిమాని. నా క్యారెక్టర్ కు ఒక డిఫరెంట్ లవ్ స్టోరీ కూడా ఉంటుంది. కాంతారతో చూస్తే లుక్ వైజ్ నా క్యారెక్టర్ ఒకేలా ఉంది అనిపించవచ్చు కానీ క్యారెక్టర్ గా చూస్తే పూర్తిగా భిన్నమైనది. "తమ్ముడు" కాస్త సీరియస్ సబ్జెక్ట్..ఇందులో నా క్యారెక్టర్ ద్వారా ఫన్ క్రియేట్ అవుతుంది. లయ, నితిన్ కొన్ని పరిస్థితుల్లో అంబరగొడుగు అనే ఊరికి వస్తారు. వారి జర్నీలో రత్న ఎలా భాగమైంది అనేది ఆసక్తికరంగా ఉంటుంది. నితిన్, లయ గారు ఉన్న సిచ్యువేషన్ తెలియకుండా వారితో నా తరహాలో జోవియల్ గా ఉంటాను. అది ఆడియెన్స్ కు హ్యూమర్ ఇస్తుంది. రత్న రేడియో జాకీ కాదు. తను పాత్ర ఎలా ఉంటుందో మూవీలో చూడాలి. కొండలు, గుట్టల్లాంటి ప్రాంతంలో హార్స్ రైడింగ్ చేయాల్సివచ్చింది. రోజూ మూడు, నాలుగు గంటలు హార్స్ రైడింగ్ చేయడంతో ఇబ్బందిపడ్డాను. కానీ ఆ సన్నివేశాలన్నీ బాగా వచ్చాయనే సంతృప్తి ఉంది.

పవన్ కల్యాణ్ తమ్ముడు సినిమా గురించి నాకు ఐడియా ఉంది. వేణు గారు చెప్పారు. ఆ సినిమాతో పవన్ గారు ఎంత పెద్ద సక్సెస్ ఇచ్చారో మనందరికీ తెలుసు. నేను కంప్లీట్ మూవీ చూడలేదు. మా మూవీ రిలీజ్ లోపు పవన్ గారి తమ్ముడు మూవీ చూస్తాను.

"తమ్ముడు" సినిమా నటిగా నాకు తప్పకుండా మంచి పేరు తెస్తుందని ఆశిస్తున్నా. ఈ చిత్రంలో నాది లెంగ్తీ రోల్ కాదు, కానీ ఇంపాక్ట్ ఫుల్ క్యారెక్టర్. రత్న క్యారెక్టర్ రాసేప్పుడు మిగతా వాటి కంటే ఎంజాయ్ చేశానని డైరెక్టర్ వేణు గారు చెప్పేవారు. ఈ సినిమాకు ఫస్ట్ సెలెక్ట్ అయిన ఆర్టిస్ట్ నేనే.

"తమ్ముడు"లో నేను, లయ, దిత్య, వర్ష, స్వసిక..ఇలా మా అందరి క్యారెక్టర్స్‌కు ఇంపార్టెన్స్ ఉంటుంది. మా ఐదు వుమెన్ క్యారెక్టర్స్ డిఫరెంట్ గా, పవర్ ఫుల్ గా ఉంటాయి. గుత్తి క్యారెక్టర్ చూస్తే బస్ డ్రైవ్ చేస్తుంది. తను బస్ డ్రైవింగ్ ఈ మూవీ కోసం నేర్చుకుంది. లయ గారు స్ట్రిక్ట్ ఆఫీసర్ గా కనిపిస్తారు. నేను, వర్ష..ఇలా మా అందరికీ ఫైట్ సీక్వెన్స్ లు ఉంటాయి. సినిమాల్లో హీరోతో సాంగ్స్ పాడే హీరోయిన్ క్యారెక్టర్స్ చూస్తుంటాం. కానీ ఇందులో ఫైట్ చేసే హీరోయిన్స్ ను చూస్తారు. వుమెన్ క్యారెక్టర్స్ ను ఇంత బలంగా తెరకెక్కించినందుకు రేపు థియేటర్స్ లో "తమ్ముడు" సినిమా చూసే మహిళా ప్రేక్షకులు చాలా హ్యాపీగా ఫీలవుతారు.

# నమిత్ మల్హోత్రా రామాయణం గ్లింప్స్

5,000 సంవత్సరాల క్రితం సెట్ చేయబడి, ప్రపంచవ్యాప్తంగా 2.5 బిలియన్ల మంది ప్రజలు గౌరవించే నమిత్ మల్హోత్రా రామాయణం రెండు భాగాల లైవ్-యాక్షన్ సినిమాటిక్ యూనివర్స్ ఇది. ఇప్పటివరకు నిర్మించిన అతిపెద్ద టెంట్‌పోల్స్ స్థాయిలో ఊహకందని రీతిలో నిర్మించబడుతుంది. ఈ చిత్రం హాలీవుడ్ మరియు భారతదేశంలోని కొంతమంది ప్రముఖుల ప్రతిభను ఇంతకు ముందు ఎన్నడూ చూడని విధంగా నిర్మించబడుతుంది. నితేష్ తివారీ దర్శకత్వం వహించారు, నమిత్ మల్హోత్రా ప్రైమ్ ఫోకస్ స్టూడియోస్ మరియు 8 సార్లు ఆస్కార్ అవార్డు గెలుచుకున్న విఎఫ్ఎక్స్ స్టూడియో డిఎన్ఈజి, యష్ యొక్క మాన్స్టర్ మైండ్ క్రియేషన్స్‌తో కలిసి నిర్మించారుబీ రామాయణం ఐమాక్స్ కోసం చిత్రీకరించబడుతోంది మరియు ప్రపంచవ్యాప్తంగా విడుదల అవుతుంది: పార్ట్ 1 దీపావళి 2026లో మరియు పార్ట్ 2 దీపావళి 2027లో. ప్రపంచంలోని అత్యంత ప్రతిష్ఠాత్మకమైన సినిమాటిక్ ఈవెంట్ వెనుక ఉన్న సృష్టికర్తలు 'రామాయణం: ది ఇంట్రడక్షన్' అనే రామాయణ ఇతిహాస విశ్వాన్ని ప్రపంచవ్యాప్తంగా ఆవిష్కరించారు – ఇది పురాణాలలోని రెండు అత్యంత ప్రసిద్ధ శక్తులైన రాముడు వి.ఎస్. రావణుడి మధ్య కాలాతీత యుద్ధానికి వేదికగా నిలిచింది. తొమ్మిది భారతీయ నగరాల్లో అభిమానుల ప్రదర్శనలు మరియు న్యూయార్క్‌లోని టైమ్స్ స్క్వేర్‌లో అద్భుతమైన బిల్‌బోర్డ్ టేకోవర్‌తో ఈ ప్రారంభం ప్రపంచవ్యాప్తంగా విస్తరించింది. దార్శనిక చిత్రనిర్మాత మరియు నిర్మాత నమిత్ మల్హోత్రా నేతృత్వంలో, రామాయణం ఆస్కార్ విజేత సాంకేతిక నిపుణులు, హాలీవుడ్ అత్యుత్తమ సృష్టికర్తలు మరియు నటన మరియు కథ చెప్పడంలో భారతదేశపు అతిపెద్ద పేర్లతో కూడిన సైన్యాన్ని ఒకచోట చేర్చింది – నాగరికత యొక్క అత్యంత శక్తివంతమైన ఇతిహాసాలలో ఒకదాన్ని భారతీయ సంస్కృతిలో పాతుకుపోయి ప్రపంచం కోసం సృష్టించబడిన అత్యాధునిక సినిమాటిక్ విశ్వంగా తిరిగి సృష్టించబడింది.



# "బ్లాక్ నైట్" సాంగ్స్, ట్రైలర్ లాంచ్

శ్లోక ప్రొడక్షన్స్ బ్యానర్ పై వెంకటేశ్వర రావు నిర్మాతగా సతీష్ కుమార్ రచనా దర్శకత్వంలో త్వరలో ప్రేక్షకుల ముందుకు రానున్న చిత్రం బ్లాక్ నైట్. ఈ చిత్రానికి మధు కుమార్ సినిమాటో గ్రాఫర్‌గా పని చేయగా విజయ్ బొల్లా సంగీతాన్ని అందించారు. ఈ చిత్రంలో అక్షయ్, మదన్ తదితరులు కీలకపాత్ర పోషించారు. త్వరలో విడుదలకు సిద్ధమైన ఈ చిత్ర సాంగ్స్,



ట్రైలర్ ను చిత్ర పరిశ్రమ పెద్దలు లాంచ్ చేయడం జరిగింది. ఈ సందర్భంగా చిత్ర నిర్మాత వెం కటేశ్వర రావు మాట్లాడుతూ... "అందరికీ నమస్కారం. నేను సాధార ణంగా రైటింగ్ చేస్తూ ఉంటాను. అటువంటిది తొలిసారి అనుకో కుండా నిర్మాతగా మీ ముందుకు వచ్చాను. సినిమాకు సపోర్ట్ చేస్తూ వచ్చిన పెద్దలు అందరికీ ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుకుంటున్నాను. ఈ సినిమా కోసం పనిచేసిన దర్శకులు, నటులు ఆకాష్, మధన్ నా స్టూడెంట్స్. ఈ సినిమా అంతా రియల్ లొకేషన్ లో షూటింగ్ చేయడం జరిగింది. అలాగే యువత కోసం ఈ సినిమాలో మంచి పబ్ సాంగ్ పెట్టడం జరిగింది. ఈ సినిమాని అందరూ అభిమానించి మంచి విజయాన్ని అందజేస్తారని కోరుకుంటున్నాను" అంటూ ముగించారు.

# మెరుపుల సన్నీలియోన్



శృంగార తార సన్నీలియోన్ కొంత కాలంగా నటనా కెరీర్ పరంగా స్తబ్ధుగా ఉన్న సంగతి తెలిసిందే. సరోగసీలో మామ్ అయిన సన్నీలియోన్, తన కిడ్స్ పెంపకం బాధ్యతను నిర్వహిస్తూనే, పలువురు పిల్లలను దత్తత తీసుకుని వారి ఆలనా పాలనా చూస్తోంది. సన్నీ – ది బెస్ట్ మామ్! అన్న మంచి పేరు తెచ్చుకుంటోంది. యుక్తవయసులో తన జీవనశైలికి భిన్నమైన లైఫ్ స్టైల్ తన పిల్లలకు ఇవ్వాలని తపిస్తోంది ఈ బాధ్యతాయుతమైన మమ్. మరోవైపు సన్నీలియోన్ తన సోషల్ మీడియాల్లో నిరంతర ఫోటోషూట్లతోను అభిమానులకు టచ్‌లో ఉంది. తాజాగా సన్నీ షేర్ చేసిన ఓ ఫోటోషూట్ ఇంటర్నెట్ ని షేక్ చేస్తోంది. ఇది వెండి తళుకుల గౌన్. సిల్వర్ లైనింగ్ ట్రెంచ్ కోట్‌తో ఒక మైమరపు. మెరుపులు మిరుమిట్ల బ్లౌజ్ దానికి సరిపోయే స్కర్ట్ ధరించిన సన్నీలియోన్ ఎంతో అందంగా కనిపిస్తోంది. తన అందాలను ఎలివేట్ చేస్తున్న ఈ బ్లౌజ్ కి తగ్గట్టే, కాంబినేషన్ లాంగ్ సిల్వర్ కోట్ ని ఎంపిక చేసుకుని మతులు చెడగొడుతోంది. ప్రస్తుతం సన్నీ స్పెషల్ లుక్ కి సంబంధించిన ఫోటోలు ఇంటర్నెట్ లో వైరల్ గా మారుతున్నాయి. %-%సన్నీ కిల్లింగ్ ఎగైన్%-% అంటూ అభిమానులు ఈ ఫోటోలను వైరల్ గా షేర్ చేస్తున్నారు. కెరీర్ మ్యాటర్ కి వస్తే, సన్నీలియోన్ ప్రస్తుతం ఓ సౌత్ సినిమాలో నటిస్తోంది. తమిళం – తెలుగులో తెరకెక్కుతున్న ఈ చిత్రం పోస్ట్-ప్రొడక్షన్ దశకు చేరుకుంది. టైటిల్ లాంచ్ సహా విడుదల తేదీని చిత్రబృందం ప్రకటించాల్సి ఉంది. మరోవైపు సన్నీలియోన్ హాలీవుడ్‌లో అరంగేట్రం చేయనుందని సమాచారం. ఇంకా టైటిల్ నిర్ణయించని ఈ చిత్రంలో సన్నీ ఐక్యరాజ్యసమితి శాంతి పరిరక్షక సైనికురాలిగా కనిపిస్తుంది.

# శివాజీ పుట్టినరోజు వేడుకలు



దశాబ్దాల పాటు తన చలనచిత్ర ప్రయాణంతో ఎంతోమంది మనసులలో చోటు సాధించి తన నటనతో, స్ఫూర్తితో ఎంతో మందికి ఆదర్శంగా నిలుస్తూ ముందుకు ప్రయాణం చేసే నటుడు శివాజీ పుట్టిన రోజు వేడుకలను తెలుగులో చిత్ర పరిశ్రమ ఎంతో గర్వంగా వేడుక చేసుకుం టుంది. తన నటనతో, నటన శైలితో వివిధ రకాల పాత్రలు పోషిస్తూ తనదైన మార్క్ సృష్టించుకుని ఎన్నో చిత్రాల ద్వారా ప్రతి ఒక్కరికి ఎంతో దగ్గరగా ఫీల్ అయ్యే విధంగా పాత్రలను పోషిస్తూ ముందుకు సాగే వ్యక్తి శివాజీ. నటన పట్ల ఆయనకు ఉన్న ఆసక్తితో చిత్ర పరిశ్రమలోకి అడుగుపెట్టిన శివాజీ ఆ తరువాత మిస్సమ్మ, అదిరిందయ్యా చంద్రం, సందడే సందడి వంటి చిత్రాలను ప్రేక్షకులకు అందించి ఎంతో ఎంటర్టైన్మెంట్ ఇచ్చారు. అదేవిధంగా కొన్ని చిత్రాలలో తనదైన మార్కెట్ సృష్టిస్తూ మంచి క్యారెక్టర్లు కూడా చేశారు. ఇటీవలే కోర్టు చిత్రం ద్వారా మంగపతిగా ప్రేక్షకుల గుండెల్లో నిలిచిపోయారు. ఆ చిత్రంలో శివాజీ క్యారెక్టర్ చూసిన వారంతా ఆయన నటనను ఎంతగానో కొనియాడారు. నేడు నటుడు శివాజీ పుట్టినరోజు సందర్భంగా ఆయన సొంత బ్యానర్ శ్రీ శివాజీ ప్రొడక్షన్స్ నుండి ఆయనకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలుపుతూ సోషల్ మీడియా ద్వారా ఓ పోస్టర్ విడుదల చేయడం జరిగింది.

# 'ది హంట్ ది రాజీవ్ గాంధీ అస్సాసినేషన్ కేస్'పై అమిత్ సియాల్



మాజీ ప్రధాన మంత్రి రాజీవ్ గాంధీ హత్య ఆధారంగా 'ది హంట్: ది రాజీవ్ గాంధీ అస్సాసినేషన్ కేస్'ను జాతీయ అవార్డు గ్రహీత నాగేష్ కుకునూర్ తెరకెక్కించారు. అనిరుధ్య మిత్ర బెస్ట్ సెల్లింగ్ పుస్తకం 'నైన్టీ డేస్' నుంచి ఈ సిరీస్‌ను నగేష్ కుకునూర్ రూపొందించారు. ఆ కేసుని ఛేదించే క్రమంలో సిట్‌కి నాయకత్వం వహించిన వారు డి.ఆర్.కార్తికేయన్. ఆయన పాత్రను అమిత్ సియాల్ పోషిస్తున్నారు. ఈ మేరకు అమిత్ సియాల్ మాట్లాడుతూ..'ఒక నటుడికి ఇలాంటి ఓ గొప్ప పాత్రను పోషించే అవకాశం రావడం అదృష్టం.కార్తికేయన్ లాంటి గౌరవప్రదమైన, దృఢ నిశ్చయం ఉన్న వ్యక్తిని పాత్రను బాధ్యతతో పోషించాల్సి ఉంటుంది. ఇది కేవలం రాజకీయ థ్రిల్లర్ కాదు. కార్తికేయన్ పేలుడు జరిగిన ప్రదేశాన్ని సందర్శించే క్షణం ఉంటుంది. అక్కడ శరీరం అయితే కనిపించ లేదు. ఎండిన రక్తానికి సంబంధించిన పెద్ద గుర్తు మాత్రమే ఉంటుంది. ఒకరిని కోల్పోవడం.. అసలు వీడ్కోలు చెప్పే వీలు కూడా లేని ఘటన ఎంతగానో కదిలిస్తుంటుంది. ఈ సిరీస్‌లో ఎస్పీ అమిత్ వర్మగా సాహిల్ వైద్, డిఎస్పీ రగోత్తమన్‌గా భగవతి పెరుమాళ్, డిఐజి అమోద్ కాంత్‌గా డానిష్ ఇక్బాల్, డిఐజి రాధావినోద్ రాజుగా గిరీష్ శర్మ, మరియు ఎన్ఎస్జి కెప్టెన్ రవీంద్రన్‌గా విద్యుత్ గార్గ్. ఈ సిరీస్‌లో షఫీక్ ముస్తఫా, అంజనా బాలాజీ, బి. సాయి దినేష్, శ్రుతి జయన్, గౌరీ మీనన్ కూడా కీలక పాత్రల్లో నటించారు. 'ది హంట్: ది రాజీవ్ గాంధీ అస్సాసినేషన్ కేస్' సిరీస్ జూలై 4న సోనీ లివ్‌లో స్ట్రీమింగ్ కానుంది.

PRINTED & PUBLISHED BY NUKARAPU PADMAJA ON BEHALF OF SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. PRINTED AT SPR PRINTING PRESS, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081, TELANGANA, PUBLISHED AT SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR,NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. EDITOR : NUKARAPU PADMAJA. Fax No:040-30473232 RNI Registration No. APTEL/2007/22044